
www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 09 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి మార్గశిర బహుళ అష్టమి
23-29 డిసెంబర్ 2024
వెల : ₹20/-




## కొత్త నియోజక వర్గాలతో చిచ్చు?



## విశ్వ చదరంగ యువరాజు గుకేశ్..!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# దీపావళి నుండి సంక్రాంతి వరకు

# జాగృతి కానుక !

**త్వరపడండి..**

ధర్మరక్షణ కోసం, ఈ మట్టి పరిమళంతో వెలువడుతున్న పత్రిక జాగృతి...
1948లో ప్రారంభమై 77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ భావాల పత్రిక..జాగృతి..
గర్వించదగిన తెలుగు వారపత్రిక... ఎన్నో ప్రత్యేక సంచికలను వెలువరిస్తున్నది.
**ఇలాంటి పత్రికలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాము**

~~850/-~~ 750/-

**నవంబర్ 1 నుంచి జనవరి 15 వరకు**
**సం॥ర చందాలో రూ.100/- మరియు**
**5 సం॥రాల చందాలో రూ.500లు**
**ప్రత్యేక తగ్గింపును అందిస్తుంది.**

~~4000/-~~ 3500/-

## కావున వెంటనే మీరు చందాదారులుగా చేరండి... చేర్పించండి...

సంవత్సర చందా **రూ.750/-**
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

5 సం.రాల చందా **రూ.3500/-**
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1374/-
https://payit.cc/S32796

**Jagriti Bank A/c details**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,
Hyderabad. IFSC : UTIB0002157,

వివరాలకు సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ :
**040-2756 1453**
**99599 97013**

jagritiweekly.com  facebook.com Jagriti Telugu Weekly  youtube.com/@Jagrititv  3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.







# సర్వైశ్వర్య ప్రదాయిని బ్రహ్మోత్సవాలు

'వేంకటేశ ప్రియే పూజ్యే క్షీరాబ్దితనయే శుభే, పద్మే రమే లోకమాత: పద్మావతి నమోస్తుతే' అంటూ ఆర్తితో పోటెత్తిన భక్తులపై తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు కృపాకటాక్ష వీక్షణాలను ప్రసరింపచేసి, వారిని తరింపచేశారు. కార్తికమాసం సందర్భంగా ప్రతి ఏడాదీ తిరుచానూరులో పద్మావతి అమ్మవారికి జరిగే బ్రహ్మోత్సవాలు గతవారమే అత్యంత ఘనంగా ముగిశాయి. గత నెల 29న ప్రారంభమైన ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారు నిత్యం ఒక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. ఉత్సవాల సందర్భంగా తిరుమల కొండపై నెలవై ఉన్న అయ్యవారి తరుఫున అధికారులు అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి తిరుచానూరు ఆలయంలోని శ్రీ కృష్ణ ముఖ మండపంలో పాంచరాత్రం, ఆగమశాస్త్రాలకు అనుసారంగా వివిధ రకాల పుష్పాలతో యాగం నిర్వహించారు. ఈ యాగంలో నాలుగు టన్నుల పుష్పాలను వినియోగించారు. రెండు టన్నులు తమిళనాడు నుంచి రాగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి చెరొక టన్ను అమ్మవారి పూజ కోసం వచ్చాయి. డిసెంబర్ 8వ తేదీన అమ్మవారికి చక్రస్నానంతో ఉత్సవాలు ముగిసాయి. ★


Quality In Everything We Do

THE GOLDEN MAC CREDIT SOCIETY LIMITED

Regd. No : AMC/DCO/RR/3049/2015

- Fixed Deposits
- Saving Deposits
- Current Accounts
- Recurring Deposits
- GOLD LOANS
- PERSONAL LOANS
- SECURED LOANS
- EMPLOYEE SURITY LOANS
- GOLDEN DAILY DEPOIST SCHEME

SAVING BANK A/C INTEREST RATE 6.5 %

ఫిక్స్‌డ్ డిపాజిట్ on FD & RD FOR SUPER SENIOR CITIZENS 13%

GOLD LOANS గోల్డ్ లోన్స్ 6200/- Per Gram

DOUBLE YOUR DEPOSIT IN 72 MONTHS

OUR BRANCHES:

1. P&T COLONY Ph: 9392118419
2. MOHAN NAGAR Ph: 9100446252

OWN PREMISES:

3. BANDLAGUDA Ph: 9100446253
4. R.K. NAGAR Ph: 9100446254



Quality In Everything We Do

THE GOLDEN MAC CREDIT SOCIETY LIMITED

H. No. 14-71, Beside Iyanger Brakery, Sai Baba Temple Lane, P&T Colony, Dilshuknagar, Hyderabad - 500 060.

Share Capital Scheme

Bonanzaa Offer

Hurry!

Invest in our Share Capital Scheme & get the high returns as Dividend as per yearly norms.

One Lakh worth of Shares with equal amount of Deposit at a time.

Lock-in Period : 3 Years.

Year - Wise Increase Dividend Chart

| | |
|---|---|
| 2019 - 2020 | 13% |
| 2020 - 2021 | 14% |
| 2021 - 2022 | 15% |
| 2022 - 2023 | 15% |
| 2023 - 2024 | 16% |

Limit Up-to One Lakh

Offer valid till 31st December

Our Own Premises

Head Office : P&T Colony - 79936 46560

Mohan Nagar Branch - 91004 46252

Bandlaguda Branch - 91004 46253

R K Nagar Branch - 91004 46254

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.3500** **సంవత్సర చందా రూ.750**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి


రాజ్యాంగం మీద చర్చ అనగానే పెద్ద ఫలశ్రుతినే జాతి ఆశించింది. కానీ కాంగ్రెస్ కుసంస్కారం కారణంగా ఆ ఆశ నెరవేరలేదు. అయినా బీజేపీ/ఎన్‌డీఏ భాగస్వాములు భారతీయతకీ, భారత రాజ్యాంగ స్ఫూర్తికీ మధ్య ఉన్న అవిభాజ్యమైన బంధాన్ని ఆవిష్కరించడంలో సఫలమయ్యాయి. ఇప్పుడే కాదు, గతంలోను ఇలాంటి విషయాలలో కాంగ్రెస్ వాదన భారతీయతకు వ్యతిరేకంగానే ఉంది. అందుకే రాజ్యాంగంలోని భారతీయ స్ఫూర్తి ఇంతకాలమైనా ఆ పార్టీ తలకెక్కడం లేదు. అర్థం చేసుకునే ప్రయత్నమూ లేదు. తొలి ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నుంచి ఇవాళ్టి రాహుల్ వరకు ఇదే తంతు. రాజ్యాంగం ప్రమాదంలో పడిపోయిందంటూ కాంగ్రెస్ ఈ మధ్య అదేపనిగా గగ్గోలు పెడుతున్నది. ఆ పార్టీ కోరిక మేరకు ఇటీవల రాజ్యాంగం మీద లోక్‌సభలో రెండురోజులు జరిగిన చర్చ దాని ఫలితమే. దాని వాదన ఎంత పేలవమైనదో నిస్సారమైన ప్రసంగాలతో కాంగ్రెస్ నిరూపించింది.

రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ కాంగ్రెస్ నేత గోబెల్స్‌కు సైతం పాఠాలు చెప్పగలిగిన రీతిలో చేసిన ప్రచారం అబద్ధమని అధికార బీజేపీ/ఎన్‌డీఏ కూటమి ఈ చర్చలో స్పష్టం చేయగలిగింది. అసలు విపక్ష శిబిరం ఆరోపణలోనే లోపం ఉంది. రాజ్యాంగాన్ని కూడా అధికారపక్షం మీద దాడికి ఆయుధంగా చేసుకోవాలన్న దురుద్దేశంతోనే ఇదంతా చేసింది. 'ప్రమాదంలో పడిపోయిన' రాజ్యాంగాన్ని రక్షించడం వారి ఉద్దేశం కానేకాదు.

భారతీయ విలువల ఆధారంగా స్వాతంత్ర్య పోరాటం జరిగితే, ఆ పోరాట అంతిమ ఫలితం, త్యాగాల ఫలితమే భారత రాజ్యాంగ రచన అని ప్రధాని మోదీ నమ్ముతారు. అదే మోదీ తన ప్రసంగంలో వ్యక్తం చేశారు. రాజ్యాంగ మూలప్రతి తెరిస్తే సీతారాములు, కృష్ణుడు, శివుడు దర్శనమిస్తారు. మహావీరుడు, బుద్ధుడు, గురు గోవింద్ సింగ్, ఛత్రపతి శివాజీ, గాంధీజీ, సుభాష్ బోస్ కనిపిస్తారు. అవి కేవలం అలంకారం కోసం చిత్రించినవి కావని నేటి కాంగ్రెస్‌కు తెలియదు. లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మౌలాంకర్ ఆ పుటలను భారతీయ జీవితానికి ప్రతీకలని వర్ణించిన సంగతి అసలే తెలియదు. ఆ చిత్రాలన్నీ మన నాగరికతను నిర్మించిన, భారతీయ

**శాలివాహన 1946 శ్రీ క్రోధి మార్గశిర బహుళ అష్టమి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**కొత్త నియోజక వర్గాలతో చిచ్చు?** 6లో

ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి 20లో

నివాళి
**ఆదర్శమూర్తి జస్టిస్ సుంకవల్లి పర్వతరావు** 44లో






# జాగృతి

## సంపాదకీయం

## రాజ్యాంగం మీద చర్చ

తాత్త్వికతను శిల్పించిన ప్రతినిధులవి. అందుకే రాజ్యాంగ సూత్రాల అమలు, రాజ్యాంగ స్ఫూర్తి నిలబడడం అంటే నాగరికతతో ముడిపడిన అంశంగా ప్రధాని చూశారు. కాంగ్రెస్ మాత్రం తన రాజకీయ శత్రువును ఓడించే ఆయుధంగా చూస్తున్నది. కాంగ్రెస్, ఇతర పార్టీలు పదేపదే చెప్పే సెక్యులరిజం అన్న పదం రాజ్యాంగం రూపకర్తల పరిగణనలోనే లేదు. దాని అర్థం, లోతుపాతులు వారికి తెలియక కాదు. అలాంటి పాశ్చాత్య చింతనను రాజ్యాంగంలో చొప్పించి మనదైన ప్రాచీన నాగరికతను చిన్నబుచ్చరాదన్నదే వారి సంకల్పం. రాజ్యాంగం ఎలాంటి ప్రమాదం ఎదుర్కొంటున్నదో అది ఏమిటో ఈ చర్చలో కాంగ్రెస్ కాస్త స్పష్టం చేసి ఉండవలసింది. రాజ్యాంగం అమలులో జరుగుతున్న పొరపాట్లు చెప్పకుండా, కాలానుగుణంగా పాలనావ్యవస్థలో వచ్చే మార్పులపైనే విమర్శలు కురిపించి, అవన్నీ రాజ్యాంగ అతిక్రమణలుగా చిత్రించడానికి కాంగ్రెస్ పార్టీ, దాని తైనాతీలు పరిమితమైనాయి.

తన పార్టీ గతం గురించి తమకే తెలియని నాయకత్వం చేతిలో ఇవాళ కాంగ్రెస్ పార్టీ మగ్గిపోతున్న సంగతి ఈ చర్చ మళ్లీ రుజువు చేసింది. మొదట మనం గమనించవలసిన విషయం–రాజ్యాంగ పరిషత్ ముసాయిదా సంఘం చైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్ నియామకం నెహ్రూకు ఇష్టమే లేదు. భావ ప్రకటనా స్వేచ్ఛను రక్షించడంలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగిన చరిత్ర కూడా ఏమీ లేదు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 15 మాసాలలోనే తొలి సవరణ తీసుకువచ్చారు. తాత్కాలిక పార్లమెంట్ ఏర్పాటుకు నెహ్రూ బిల్లును ప్రవేశపెట్టారు. అది పత్రికాస్వేచ్ఛను కట్టడి చేయడానికి ఉద్దేశించినది కావడం విశేషం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఐదేళ్లకు గాని ఎన్నికలు నిర్వహించని పార్టీ కాంగ్రెస్. దాని తిరుగులేని నేత నెహ్రూ. ఆ తాత్కాలిక ప్రభుత్వం రాజ్యాంగానికి యథేచ్ఛగా సవరణలు చేసేసింది. దీనిని నాటి పెద్దలు వ్యతిరేకించారు. రాష్ట్రాలలో ఎన్నికైన ప్రజా ప్రభుత్వాలను రాజ్యాంగంలోని 356 అధికరణాన్ని అడ్డుపెట్టుకుని ఒక్క కాంగ్రెస్ పార్టీయే 90 పర్యాయాలు రద్దు చేసింది. ఇందులో 50 రద్దులు ఇందిరాగాంధీ ఖాతాలోనే ఉన్నాయి.

రాజ్యాంగాన్ని ఏమార్చడం, పార్టీ పెద్ద కుటుంబం కోసం దానిని చిత్రవధ చేయడం వంటి అనేక చర్యలతో సర్వ భ్రష్టత్వం పొందింది కాంగ్రెస్. వీటన్నిటికీ పరాకాష్ట జూన్ 25, 1975 అర్ధరాత్రి అత్యవసర పరిస్థితి విధింపు. ఆ రోజు నుంచి 1977లో ఎత్తివేసే వరకు భారత రాజ్యాంగం అనేకసార్లు భంగపడ్డది. గాయపడ్డది. తలదించుకుంది. మొదటి దెబ్బ పత్రికా స్వేచ్ఛమీదే వేశారు ఇందిర. తరువాత న్యాయస్థానాలు. లక్షకు పైగా పౌరులను ఎలాంటి కేసులు పెట్టకుండా నిర్బంధంలో ఉంచింది ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకులందరినీ జైళ్లలో ఉంచింది. ఇవాళ కాంగ్రెస్ చంకలో దూరిన లాలూ ప్రసాద్‌యాదవ్ వంటి వారికి ఆ అనుభవమేమిటో ప్రత్యక్షంగానే తెలుసు. అత్యవసర పరిస్థితి విధింపు వంటి రాక్షస చర్యకు పాల్పడిన పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు ఉండదు. కానీ రాజ్యాంగం ప్రమాదంలో పడిందనీ, తామే క్రేన్‌లతో నిలబెడుతున్నామని ఆ పార్టీ నిస్సిగ్గుగా చెబుతున్నదంటే కారణం ఒక్కటే. అది చరిత్రను మరచిపోవడంలో భారతీయుల సామర్థ్యం తెలిసి ఉండడమే. రాహుల్ నిరంతరం రాజ్యాంగ ప్రతిని చేతితో ఎత్తి చూపుతూ ఉంటారు. నెహ్రూ కాలం నుంచి కాంగ్రెస్ పెద్ద కుటుంబం జేబులోనే భారత రాజ్యాంగం ఉండిపోయింది. మళ్లీ చేతిలోకి తీసుకునే యత్నం జరుగుతున్నది. ★

23 డిసెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




36లో

కథ

**తరం తరం నిరంతరం**


– జి.ఎస్.లక్ష్మి




| | | |
|---|---|---|
| విశ్వ చదరంగ 'యువరాజు' గుకేశ్...! (క్రీడ) | – | 10 |
| ఇంకా ఎందుకీ 'రాహు'కాలం (జాతీయం) | – | 12 |
| నాటి పాపాలే నేటి శాపాలై... (తెలంగాణ) | – | 14 |
| పల్లెల ప్రగతికి పలు పథకాలు (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| బాంగ్లా హిందువులకు మంచిరోజులు... (అంతర్జాతీయం) | – | 22 |
| చిత్రకళా జగతి 'హేమం' (మహిళ) | – | 28 |
| మత రిజర్వేషన్లతో బీసీలకు ముప్పు (వివాదం) | – | 30 |
| పుస్తక సమీక్ష (సాహిత్యం) | – | 40 |
| బాంగ్లాదేశ్ హిందువులను దేశంలోకి అనుమతించాలి! (చర్చ) | – | 43 |
| వివాదాల జడిలో చిత్రసీమ ప్రముఖులు (సినిమా) | – | 50 |

2026 సంవత్సరం భారత ప్రజాస్వామ్య చరిత్రలో పెద్ద మలుపే కాబోతున్నది. జమిలి ఎన్నికల గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ఉత్కంఠ ఇంకాస్త బిగిసింది. ఇందుకు సంబంధించి డిసెంబర్ 12న కేంద్ర మంత్రిమండలి ఒక అడుగు ముందుకు వేసింది. ఇది కీలక కదలికే. ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లుకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. ఈ బిల్లును ఈ శీతాకాల సమావేశాలలోనే ప్రవేశపెడతారన్న మాట కూడా వినపడింది. కాబట్టే ఇకపై జరిగే ఎన్నికలకు సంబంధించి ఒక విస్తృత కాన్వాస్ అందరి కళ్ల ముందుకు వచ్చి నిలబడింది. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన దేశ భౌగోళిక చిత్ర పటాన్ని సంపూర్ణంగా మార్చబోతున్నాయి. ఈ మార్పు అనివార్యమైనది. ఆహ్వానించదగినది. జనాభాకు తగ్గట్టు సమూహాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉండవలసిందే. 2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన లేదా పునర్ వ్యవస్థీకరణ ఆ మేరకు మేలు చేస్తుందని ఎక్కువ మంది భావన. అప్పటికి దేశ జనాభా 1.42 బిలియన్‌లకు చేరుకుంటుంది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలు 753కు పెరుగుతాయని అంచనా. ఈ స్థానాలు 848 నుంచి 888 వరకు పెరుగుతాయని కూడా కొందరి అంచనా. రాజ్యసభ స్థానాలు 384కు చేరుకుంటాయి.

కొన్ని రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రంలో 79 శాతం పెరుగుదల ఉండబోతున్నది. అలాగే బిహార్. కానీ దక్షిణాది రాష్ట్రాలకు నియోజక వర్గాల పునర్విభజన వల్ల పెద్దగా ఒరిగేది లేదని తేలిపోయింది. అటు మహిళా రిజర్వేషన్, ఇటు ఉత్తరాదిన లోక్‌సభ సీట్లు పెరగడం కొన్ని అవాంఛనీయ పోకడలకు దారి తీస్తాయన్న వాదన అప్పుడే మొదలయింది.




# కొత్త నియో

దేశవ్యాప్తంగా జనాభాలెక్కల సేకరణను వచ్చేఏడాది చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. 2021లోనే చేపట్టాల్సివున్నప్పటికీ కరోనా కారణంగా సాధ్యంకాలేదు. తాజా జనగణన ఆధారంగా చేపట్టే నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ వల్ల లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగనుంది. ఇందుకనుగుణంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ సీట్ల సంఖ్యలో మార్పులు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న 175 అసెంబ్లీ సీట్ల సంఖ్య 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెరుగుతాయని అంచనా. ఇక ఎంపీ సీట్ల విషయానికి వస్తే తెలుగు రాష్ట్రాలకు కలిపి మూడు సీట్లు మాత్రమే పెరుగతాయట! తమిళనాడుకు ఈ పెరుగుదల రెండుకు మాత్రమే పరిమితం కానుంది. అంటే తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 39 సీట్లు 41కి పెరుగుతాయి. కేరళకు సీట్లు పెరగడం అనుమానమే! కుటుంబనియంత్రణ పాటించిన నేరానికి ఈ రాష్ట్రాలు సీట్లపరంగా ఇప్పుడు మూల్యం చెల్లించ బోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వివాహ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ‘పూర్వకాలంలో పెద్దలు 16 మంది పిల్లల్ని కనమని దీవించేవారు. ఇప్పుడు మళ్లీ ఇది అవసరమవుతుందేమో’ అని వ్యాఖ్యానించడం ఈ పునర్‌వ్యవస్థీకరణ వల్ల కలుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకునే అనుకోవాలి. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనాల్సిన అవసరం ఉన్నదని చేసిన వ్యాఖ్యలకు కూడా ఇదే నేపథ్యమని భావించాలి. అయితే ఇందుకోసం ఏ విధమైన చట్టాన్ని తెస్తారో వారేం చెప్పలేదు. కాకపోతే ఉత్తరాదిలో బాధ్యతా రాహిత్యంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారని అర్థం చేసుకోవాలి.

దీనిని కొట్టి పారేయలేం. ఎన్నికలంటేనే రాజకీయాల మయంగా కనిపించే మన దేశంలో, ప్రాంతీయ వాదాన్ని, కులాన్ని ఎన్నికలలో విరివిగా ఉపయోగించుకునే రాజకీయ పక్షాలు ఉన్న దేశంలో, అధికారమే పరమావధిగా ఉండే రాజకీయ పక్షాలు ఉన్న దేశంలో ఈ మార్పు ప్రతికూల ధోరణులకు ఉపయోగించుకునే ప్రబుద్ధులు తయారవుతారని చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్, బిహార్ రెండు రాష్ట్రాల లోక్‌సభ స్థానాలే (పునర్ విభజన మేరకు) 222కు చేరబోతున్నాయి. అంటే ఉత్తర భారతదేశ ఆధిపత్యం మరింత పెరిగే అవకాశం ఉందని కొన్ని హిందీ, హిందూ వ్యతిరేక పార్టీలు కయ్యానికి కాలు దువ్వవచ్చు. ఓడిపోయే సూచనలు ఉంటే ఇంకో అడుగు ముందుకు వేస్తాయి కూడా. జమిలి ఎన్నికలు, కోట్లాదిగా ఓటు హక్కు సహా దేశంలో తిష్ట వేసి ఉన్న అక్రమ వలసదారులు కూడా నియోజకవర్గాల పునర్ విభజన తరువాతి ఎన్నికలకు పెద్ద సవాలే విసురుతాయి. స్వలింగ సంపర్కుల లెక్కలు కూడా జనాభా లెక్కలను ప్రభావితం చేస్తాయన్న అంచనా కూడా ఉంది.

ఇంతకీ దక్షిణాదిన స్థానాలు కొద్దిగానే పెరగడానికీ, ఉత్తరాది స్థానాలు గణనీయంగా పెరగడానికీ కారణం ఏమిటి? దక్షిణాది రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ అమలు పటిష్టంగా జరిగింది. ఉత్తర భారతంలో అలా జరగలేదు. కాబట్టి ఈ కోణం నుంచి నియోజకవర్గాల పెరుగుదల చాలామందిని ఆందోళనకు గురి చేస్తున్నది.

కొందరు హిందువులు కూడా ఉన్నా, కుటుంబ నియంత్రణను పాటించని వర్గాలు ప్రధానంగా ముస్లింలే. కాబట్టి పార్లమెంటు మీద ముస్లిం ఓటు ప్రభావం బలపడుతుందన్న భయాలు మొదలైనాయి. ఇప్పటి వరకు దేశంలో ముస్లింలు దగా పడ్డారంటూ దశాబ్దకాలం నాటి సచార్ కమిటీ నివేదికను ఉటంకిస్తూ ఉదారవాదులు, సెక్యులరిస్టులు రోడ్లెక్కవచ్చు. ఇక దళితులు కాని వారు నకిలీ సర్టిఫికెట్లతో తమ స్థానాలను ఆక్రమించారన్న ఎస్సీల ఆక్రోశం ఉంది. ఎస్టీలకు ఇందులో ఎంతవరకు న్యాయం జరుగుతుంది? అన్నీ ప్రశ్నలే.

ఇదీ కాక, కొందరు కుహనా మేధావులు, నిరంతరం ఓడిపోతున్న రాజకీయ పార్టీలు లేవనెత్తిన ఓటింగ్ యంత్రాల వ్యతిరేకోద్యమం ఏ దశకు చేరుతుందో కూడా చెప్పడం కష్టమే. కుల గణన నినాదం ప్రస్తుతం కాస్త సద్దు మణిగినా దానిని ఎప్పుడు ఏ పార్టీ ఆయుధంగా మలుచుకుంటుందో ఇప్పుడే చెప్పలేం.

ఆ పని తప్పకుండా ఎన్నికలలోనే ఆయా పార్టీలు చేస్తాయంటే నమ్మవచ్చు. ఎన్నికల అక్రమాలలో ఆరితేరిన కాంగ్రెస్, ఆర్‌జేడీ వంటి పార్టీలే కుల గణనను కోరుతున్నాయి. కుల గణన కోణం నుంచి జనాభా లెక్కల ఆలోచన లేదని ప్రస్తుతానికి ప్రభుత్వం చెప్పడం హర్షణీయమే.

# జక వర్గాలతో చిచ్చు?

ఈ నేపథ్యంలో నియోజక వ ర్గాల పునర్వ్యవస్థీకరణ, లాభనష్టాలపై ఒక పరిశీలన అవసరం.

**రాజ్యాంగం ఏం చెబుతోంది?**

లోక్‌సభ నియోజకవర్గాలు జనాభా పరంగా సమానస్థాయిలో ఉండాలని రాజ్యాంగంలోని 81వ అధికరణం పేర్కొంటున్నది. 82వ అధికరణం ప్రకారం జనగణన జరిపే ప్రతిసారి పార్లమెంట్ డీలిమిటేషన్ చట్టాన్ని అమల్లోకి తేవాలి. ఆ చట్టం కింద, ప్రతి జనగణన తర్వాత రాష్ట్రాలను ప్రాదేశిక నియోజకవర్గాలుగా పరిగణించాలని రాజ్యాంగం లోని 170వ అధికరణం స్పష్టం చేస్తోంది. పార్ల మెంట్ తీర్మానించిన తర్వాత కేంద్రం డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. ఈ కమిషన్ నిర్ధారించిన అంశాలను ఏ కోర్టులో సవాలు చేయడానికి వీల్లేదు. ఈ కమిషన్ నిర్ణయాలను లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రవేశపెట్టవచ్చు. కానీ వీటిలో మార్పులు చేయడానికి వీల్లేదు. 1971 జనగణన ఆధారంగా ప్రతి రాష్ట్రానికి లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను నిర్దేశించి, ఆతర్వాత 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో 25 ఏళ్లపాటు డీలిమిటేషన్‌ను కేంద్రం నిలిపేసింది. వివిధ రాష్ట్రాలు అమలుచేస్తున్న కుటుంబనియంత్రణ కార్యక్రమాల నేపథ్యంలో లోక్‌సభలో రాజకీయంగా వాటి ప్రాతినిధ్యం తగ్గిపోకుండా చూడటానికి అప్పటి ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. అన్ని రాష్ట్రాలు సమానంగా కుటుంబ నియంత్రణను పాటించి జనాభాను అదుపులోకి తీసుకువచ్చిన తర్వాత ఈ డీలిమిటేషన్‌ను అమలు చేయాలన్న ఉద్దేశాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో నాటి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 2001లో జనగణన తర్వాత అప్పటి జనాభా ఆధారంగా నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించాల్సి ఉండింది. కానీ 2001లో తిరిగి 84వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలలోని లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను యథాతథంగా కొనసాగిస్తూ, డీలిమిటేషన్‌ను 2026లో జనగణన వివరాలు ప్రచురించిన తర్వాత చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది.

**యథాతథం ఎందుకు?**

1951 నుంచి ప్రతి పదేళ్లకొకసారి జనాభాలెక్కల సేకరణ జరిపినప్పటికీ డీలిమిటేషన్ కమిషన్‌ను నాలుగుసార్లు అంటే... 1952, 1963, 1971, 2002 సంవత్సరాల్లో మాత్రమే పార్లమెంట్ తీర్మానం ద్వారా ఏర్పాటు చేశారు. అయితే 1971 జనగణన ప్రకారం దేశ జనాభా పెరగడం, కొత్త రాష్ట్రాలు ఏర్పాటైన నేపథ్యంలో లోక్‌సభ స్థానాలను 545కు పెంచాలని 1976లో డీ లిమిటేషన్ కమిషన్ ఆదేశాలు జారీచేసింది. అప్పటి నుంచి పార్లమెంట్ స్థానాలు 545కు పెరిగాయి. దీంతో ఇద్దరు ఆంగ్లో ఇండియన్ సభ్యులను నామినేట్ చేయడం ద్వారా పెరిగిన స్థానాలను భర్తీచేశారు. 2019లో నామినేటెట్ సభ్యులకు సంబంధించిన నిబంధనను

తొలగించడంతో, ప్రస్తుతం లోక్‌సభ స్థానాలు 543గా కొనసాగుతున్నాయి.

2002లో కేంద్రం సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయ మూర్తి జస్టిస్ కులదీప్ సింగ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన పునర్వ్యవస్థీకరణ కమిషన్ నిర్దేశించిన ప్రకారం మొట్టమొదట కర్ణాటక రాష్ట్రంలో 2008లో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. కమిషన్ నిర్దేశించిన కొత్త సరిహద్దులతో రాష్ట్రంలో మూడు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఆవిధంగా 2002 డీలిమిటేషన్ కమిషన్ నిర్దేశకాలను అమలు చేసిన తొలి రాష్ట్రంగా కర్ణాటక నిలిచింది. కేరళ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేసాయి. ఇక ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణను పెద్దగా పాటించకపోవడంవల్ల జనాభా పెరిగింది. ఈ నేపథ్యంలో జనాభా నియంత్రణలో ఉన్న రాష్ట్రాలు నియోజకవర్గాల పునర్విభజన వల్ల నష్టపోతాయన్న సంగతి అర్థం కావడంతో కేంద్ర ప్రభుత్వం 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, ఈ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేసింది. ఇదిలావుండగా 2001 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకోసం 2008లో కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసిన డీలిమిటేషన్ ప్రక్రియను సడలించింది. దీన్ని ఎన్నికల సంఘం జారీచేసిన డీలిమిటేషన్ ఆఫ్ పార్లమెంటరీ అండ్ అసెంబ్లీ కాన్‌స్టిట్యూయన్స్ ఆర్డర్-2008 ద్వారా కేంద్రం అమలు చేసింది.


**రాష్ట్రాల మధ్య జనాభా వ్యత్యాసం**

మనదేశ సమాఖ్య వ్యవస్థలో సహజంగానే అధిక జనాభా కలిగిన పెద్ద రాష్ట్రానికి సహజంగానే రాజకీయ, ఆర్థిక ప్రాధాన్యం ఉంటుంది. ఉత్తర భారత్‌లోని రాష్ట్రాలకు పూర్తి భిన్నంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సాధించి సామాజిక, ఆర్థికరంగాల్లో ప్రగతి సాధించాయి. ఇప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియను ప్రారంభించడానికి ఉపక్రమిస్తే జనాభా పరంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడింది. జనాభా ప్రకారం నియోజకవర్గాల విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు తీవ్రస్థాయి అన్యాయానికి గురవుతాయన్న చర్చ మొదలైంది.

2026 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సీట్ల కేటాయింపు ప్రక్రియ మొదలుపెడితే, దక్షిణాది రాష్ట్రాల సీట్లు గణనీయంగా తగ్గిపోవడం తథ్యం. ముఖ్యంగా 1971లో మొత్తం దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల జనాభా 24.8% ఉండగా 2021 నాటికి 19.9%కు పడిపోయింది. ఇదే కాలంలో ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల జనాభా 23% నుంచి 26%కు పెరిగింది. ఇప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియను చేపడితే, రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం గణనీయంగా తగ్గిపోతుంది. కేవలం జనాభా కారణంగా రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు బలహీనపడితే, ఇది కొత్తరకమైన ఉద్రిక్తతలకు దారితీస్తుంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, చారిత్రక రంగాల్లో ఇప్పటికే ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య విభజన స్పష్టంగా కనిపిస్తోంది. ఉదాహరణకు 15వ ఆర్థికసంఘం, 2011 జనాభా సంఖ్యను పరిగణలోకి తీసుకొని కేటాయిస్తున్న నిధుల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా గణనీయంగా పడిపోయింది. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేపడితే ఈ ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాల అంతరం మరింతగా పెరిగిపోగలదు. అంటే ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక సీట్లు సాధించిన పార్టీ కేంద్రంలో తేలిగ్గా అధికారాన్ని చేపట్టగలుగుతుంది.

**పెద్ద రాష్ట్రాల పెత్తనం**

డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు 143వరకు పెరుగుతాయి. అంటే ఇప్పటితో పోలిస్తే సీట్ల పరంగా 79% వృద్ధి కనిపిస్తుంది. ఇక కేరళ వంటి చిన్న రాష్ట్రాల సీట్లలో మార్పు ఉండదు. తమిళనాడు విషయానికి వస్తే రెండు సీట్లు మాత్రమే పెరిగే అవకాశముంది. తెలుగు రాష్ట్రాలకు రెండు లేదా మూడు సీట్లు పెరగొచ్చు. అంటే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో పెద్ద రాష్ట్రాల పాత్ర కీలకం కాగలదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో ఉత్తరప్రదేశ్ సీట్లు కీలకపాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అధిక ప్రాతినిధ్యం కారణంగా ఆయా రాష్ట్రాల ప్రాబల్యం కూడా బాగా పెరుగుతుంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక మంత్రి పదవులు లభిస్తే, ఈశాన్య, దక్షిణప్రాంత రాష్ట్రాలకు స్వల్పంగా లేదా అసలు మంత్రివర్గంలో స్థానం లభించకపోవచ్చు. ఈ పరిస్థితి ఉప- ప్రాంతీయ వాదానికి దారితీసి దేశ అంతర్గత భద్రతకు పెను ప్రమాదంగా పరిణమించే అవకాశాలు పుష్కలం. ప్రజాస్వామ్య విధానంలో ఒక వ్యక్తి అభిప్రాయానికి ఎంత విలువ ఉంటుందో, ప్రాంతాల సమతుల్యతకు అంతే ప్రాముఖ్యత ఉంటుంది.



**దక్షిణాది రాష్ట్రాల సమస్య**

హిందీయేతర భాషలు మాట్లాడే దక్షిణాది రాష్ట్రాలు, హిందీ మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాల మధ్య జనాభాపరంగా వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. 1971-2011 మధ్యకాలంలో బిహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో జనాభా 44% నుంచి 48.2%కు పెరిగింది. ఇదే కాలంలో ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ) జనాభా 24.9% నుంచి 21.1%కు తగ్గింది. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. ఈ విధమైన డీలిమిటేషన్ ప్రక్రియ ఉత్తర, మధ్య రాష్ట్రాల ప్రాబల్యాన్ని మరింతగా పెంచుతుందనేది వీరి వాదన. గతంలోని జనగణన ఆధారంగా పరిశీలిస్తే 2026 తర్వాత చేపట్టే డీలిమిటేషన్ ప్రక్రియ ప్రకారం ఉత్తరప్రదేశ్+ బిహార్ రాష్ట్రాలు కలిపి 222 (143+79) స్థానాలు ఉడగలవని అంచనా. ఇక ఐదు దక్షి ణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 స్థానాలకే పరిమితమవుతాయి. 2023 నాటి జనాభా అంచనాల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే ఐదు దక్షిణాది రాష్ట్రాలు 23 సీట్లను కోల్పోతాయి. ఇదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలకు 37 సీట్లు అదనంగా చేరతాయి. మరోమాటలో చెప్పాలంటే ఉత్తరాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం లోక్‌సభలో 6.81% పెరిగితే, దక్షి ణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 4.24% తగ్గుతుంది. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చినప్పుడు కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఈ విధమైన ఫలితాన్ని

చవిచూడబోతున్నాయి.

**ఓటుకు సమాన విలువ ఎక్కడ?**


ఒక భౌగోళిక యూనిట్‌లో జనాభా సంఖ్యతో ప్రస్తుత లోక్‌సభ స్థానాలను పోల్చినప్పుడు ఎంతో వ్యత్యాసం కనిపిస్తోంది. దీనివల్ల అత్యధిక జనాభా కలిగిన ప్రాంతాలకు తక్కువ ప్రాతినిధ్యం ఉంటోంది. 1971 తర్వాత జనాభా పరీతంగా పెరిగినా అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం దక్కడంలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలి. ప్రస్తుతం అది లేదు. ఉదాహరణకు మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకుంటే గంగా మైదానేతర ప్రాంతాల ఎంపీలతో పోలిస్తే, గంగా మైదాన ప్రాంతాల ఎంపీలను 25% మంది అధిక ఓటర్లు ఎన్నుకుంటున్నారు. ప్రతి ఓటరు వేసే ఓటుకు సమాన విలువ లభించడంలేదని ఇక్కడ స్పష్టమవుతోంది.

**చిన్న రాష్ట్రాలకు అధిక ప్రాతినిధ్యం**

ప్రస్తుతం లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగిస్తున్నందువల్ల చిన్న రాష్ట్రాలకు అవసరానికి మించిన ప్రాతినిధ్యం లభిస్తోంది. అంటే మైనారిటీ రాష్ట్రాలు కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఉదాహరణకు ఒక అధ్యయనం ప్రకారం 2011 జనగణన ఆధారంగా కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉండాల్సిన వాటికంటే 17 సీట్లు అదనంగా ఉండగా, ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఉండాల్సిన వాటికంటే 19 సీట్లు తక్కువ ఉన్నట్టు తేలింది. ఇదే సమయంలో దేశంలో పాలకులకు, పాలితులకు మధ్య దూరం ఎక్కువ! అంటే సగటున మనదేశంలో ఒక ఎం.పి. 2.2 మిలియన్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అదే యు.ఎస్.లో ఎం.పి. ప్రాతినిధ్యం వహించేది సగటున 0.6మిలియన్ ప్రజలకు! ఒక ఎం.పి. అధిక సంఖ్యలో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, వారి సమస్యలు ఆలకించడం, పరిష్కరించడం కష్టమవుతుంది. ఇది సమర్థవం తమైన పాలనపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.


**ఇందుకు పరిష్కారం లేదా?**

మొదటగా రాజకీయ అధికారాన్ని క్రమంగా బదిలీచేయాలి. ఇందుకోసం ప్రతి పదేళ్లకోమారు జనగణన జరిగిన వెంటనే అందుకు అనుగుణంగా లోక్‌సభ సీట్లలో మార్పులు చేపట్టడానికి అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ప్రస్తుతానికి డీలిమిటేషన్ అమలు ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా చేపట్టాలి. చిన్న రాష్ట్రాలపై పెద్ద రాష్ట్రాల పెత్తనం పెరిగిపోతుందన్నది సర్వత్రా వ్యక్తమవు తున్నదని ఏకాభిప్రాయం కనుక, తక్షణమే రాష్ట్రాల రెండవ పునర్ వ్యవస్థీకరణను అమలు చేయాలి. రాజ్యసభ పాత్రను మరింత విస్తరింపజేయాలి. ఇందుకోసం ప్రత్యక్ష ఎన్నికలు, నివేశన అవసరాలను




పునరుద్ధ రించడం, సీట్ల స్థిర సంఖ్యను పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. ఇదే సమయంలో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం ఉండేలా సమాఖ్య క్రమాన్ని నెలకొల్పడం ద్వారా పెద్ద రాష్ట్రాల ఆధిపత్యాన్ని నివారించవచ్చు. పార్లమెంట్‌లో తగినంత ప్రజాప్రాతినిధ్యం ఉండేలా సీట్ల సంఖ్యను పెంచాలి. దీనివల్ల సంబంధిత నియోజకవర్గాల జనవాక్యానికి తగిన ప్రతిస్పందన లభిస్తుంది. ఇదే సమయంలో జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ కచ్చితంగా పాటించే లా చర్యలు చేపట్టాలి. 2019-20లో నిర్వహించిన ఎన్.హెచ్.ఎఫ్.ఎస్-5 సర్వే ప్రకారం దేశ వ్యాప్తంగా సగటున టోటల్ ఫెర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) రేటును 2 సాధించడం ప్రోత్సాహజనకంగా ఉన్నప్పటికీ బిహార్ (2.68), మేఘాలయ (2.91), ఉత్తరప్రదేశ్ (2.35), జార్ఖండ్ (2.26), మణిపూర్ (2.17) రాష్ట్రాలు 2 కంటే అధిక టీఎఫ్ఆర్ రేటును కలిగి వున్నట్టు తేలింది. ఇక సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అతి స్వల్ప టీఎఫ్ఆర్ రేటు, దక్షిణాది రాష్ట్రాల్లో 2 కంటే తక్కువ నమోదైంది. ఈ నేపథ్యంలో 2 కంటే ఎక్కువ టీఎఫ్ఆర్ రేటు నమోదయ్యే రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణను కచ్చితంగా అమలు చేయాలి. దీన్ని సాధించడానికి ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రభుత్వ, పౌర సమాజాలు చురుగ్గా వ్యవహరించాల్సి ఉంటుంది.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో డీలిమిటే షన్ ప్రక్రియను ఎటువంటి తాత్సారం లేకుండా అమలు చేయాలి. దీంతోపాటు రాష్ట్రాల రెండవ పునర్‌వ్యవస్థీకరణ చేపట్టడం అత్యంత అవసరం. ఇది సమస్యను 90శాతం వరకు పరిష్కరిస్తుంది. దీన్ని జాప్యం చేసినకొద్దీ అంతరాలు పెరిగి సమస్య మరింత జటిలం కాగలదు. ఈ సున్నిత సమస్యను పరిష్కరించడానికి భాగస్వాము లందరు ఏకాభిప్రాయ సాధన ద్వారా ముందడుగు వేయాలి. కుటుంబ నియంత్రణ పాటింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్రాలపై చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణలో పురోగామిత్వాన్ని ప్రదర్శిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే పై చర్యలు తీసుకోక తప్పదు.




**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్







# విశ్వ చదరంగ 'యువరాజు' గుకేశ్...!

ఎత్తులు, పైఎత్తులతో సాగే మేధో క్రీడ చదరంగంలో విశ్వవిజేతగా నిలవాలంటే వయసుతో ఏమాత్రం పనిలేదని భారత యువగ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ చాటిచెప్పాడు. కేవలం 18 ఏళ్ల వయసులోనే ప్రపంచ చదరంగ రారాజుగా నిలవడం ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. తన గురువు, మార్గదర్శకుడు విశ్వనాథన్ ఆనంద్ సరసన నిలిచాడు. ఐదుసార్లు విశ్వవిజేత ఆనంద్‌కు తగిన వారుసుడిని తానేనని తేల్చి చెప్పాడు.

ప్రపంచ చదరంగం అమేయశక్తిగా భారత్ అవతరించింది. అగ్రరాజ్యాలు చైనా, రష్యా, అమెరికాల ఆధిపత్యానికి యువక్రీడాశక్తితో గండి కొట్టింది. పురుషుల ప్రపంచ క్యాండిడేట్స్ ట్రోఫీతో పాటు, చదరంగ ఒలింపియాడ్ పురుషుల, మహిళల టీమ్ టైటిల్స్‌ను కైవసం చేసుకొంది. దానికి తోడు పురుషుల వ్యక్తిగత ప్రపంచ టైటిల్‌ను సైతం కుర్రగ్రాండ్ మాస్టర్ గుకేశ్ ద్వారా సొంతం చేసుకొని తన ఆధిపత్యం నిరూపించుకొంది.

**నాడు విశ్వనాథన్ ఆనంద్..నేడు గుకేశ్!**

ప్రపంచ చదరంగ పురుషుల వ్యక్తిగత టైటిల్ పోరు చరిత్రలో ఐదుసార్లు విశ్వవిజేతగా నిలిచిన ఘనత సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌ది. 2007 నుంచి 2012 మధ్యకాలంలో ప్రపంచ చదరంగ కిరీటాన్ని ఐదుసార్లు సాధించాడు. పుష్కరకాలం విరామం తరువాత ఆయన శిష్యుడు దమ్మరాజు గుకేశ్ 2025 ప్రపంచ టైటిల్ నెగ్గడం ద్వారా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాడు.

సింగపూర్ వేదికగా జరిగిన 14 గేమ్‌ల ప్రపంచ టైటిల్ పోరులో చైనా సూపర్ గ్రాండ్ మాస్టర్, ప్రస్తుత ప్రపంచ చాంపియన్ డింగ్ లీరెన్‌ను 7.5– 6.5



## విశ్వవిజేతకు ప్రధాని అభినందనలు...

దేశానికి ఖ్యాతి తెచ్చిన క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించడంలో ప్రధాని నరేంద్రమోదీ అందరికంటే ముందుంటారు. ప్రపంచస్థాయిలో పతకాలు, రికార్డులు సాధించిన క్రీడాకారులకు అభినందన సందేశాలు, వ్యక్తిగతంగా లేఖలు పంపడం, తమ నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించి వారితో కొంత సమయం గడపడం ఆయనకు అలవాటే. నీరజ్ చోప్రా, పీవీ సింధు, మనుబాకర్ లాంటి ఎందరో క్రీడాకారులతో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉంది.

చదరంగ ఒలింపియాడ్ పురుషుల, మహిళల విభాగాలలో తొలిసారిగా బంగారు పతకాలు సాధించి వచ్చిన భారతజట్ల సభ్యులను తన నివాసానికి ప్రధాని గతంలోనే పిలిపించుకొని మరీ కొన్ని గంటలపాటు గడిపారు.

గుకేశ్ చదరంగ ఒలింపియాడ్ వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం, క్యాండిడేట్స్ టైటిల్ సాధించిన సమయంలోనూ ప్రధాని వ్యక్తిగతంగా ఫోను చేసి మరీ అభినందించారు. ప్రపంచ టైటిల్ సమరంలో చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లీరెన్ ను గుకేశ్ ఓడించిన వెంటనే ప్రధాని అభినందన సందేశం పంపారు. చిరుప్రాయంలో గుకేశ్ సాధించిన ఈ విజయం భారత యువజన శక్తికి నిదర్శనమని కొనియాడారు. దేశంలోని కోట్లాదిమంది నవతరం జనాభాకు గుకేశ్ స్ఫూర్తిగా నిలిచిపోతాడంటూ ప్రశంసించారు. గత రెండేళ్లుగా గుకేశ్ సాధించిన అపురూప విజయాలను చూసి భారత జాతి గర్విస్తోందని తమ సందేశంలో పేర్కొన్నారు.

కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ ద్వారా గుకేశ్‌కు భారీనగదు ప్రోత్సాహక బహుమతిని అందచేసే అవకాశాలు లేకపోలేదు.

పాయింట్ల తేడాతో చిత్తు చేయడం ద్వారా గుకేశ్ సరికొత్త విజేతగా రికార్డుల్లో చేరాడు.

**తొలిటైటిల్‌తో జంట ప్రపంచ రికార్డులు....**

32 సంవత్సరాల చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లీరెన్ అనుభవం..18 ఏళ్ల యువగ్రాండ్ మాస్టర్ గుకేశ్ పట్టువదలని పోరాటం ముందు వెలవెల పోయింది. నువ్వానేనా అన్నట్లుగా మూడువారాల పాటు..14 గేమ్‌లుగా సాగిన ఈ ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాల సమరంలో గుకేశ్ 3 గేమ్‌ల్లోనూ, డింగ్ 2 గేమ్‌ల్లోనూ విజయాలు సాధించగా, మిగిలిన 9 గేమ్ లు డ్రాగా ముగిశాయి. 13 గేమ్‌లు వరకు ఇద్దరూ చెరో 6.5 పాయింట్లతో సమఉజ్జీలు నిలిచారు. విశ్వవిజేతను నిర్ణయించే ఆఖరి గేమ్ 58 ఎత్తులతో హోరాహోరీగా సాగింది. పోరాటం కీలకదశలో డింగ్ వేసిన పొరపాటు ఎత్తును గుకేశ్ తనకు అనుకూలంగా మలచుకొని ప్రపంచ టైటిల్‌ను సాధించగలిగాడు.

1985 ప్రపంచ టైటిల్ పోరులో రష్యన్ గ్రాండ్ మాస్టర్ గారీ కాస్పరోవ్ 22 సంవత్సరాల 6 మాసాల 27 రోజుల వయసులో విశ్వవిజేతగా నిలవడం ద్వారా నెలకొల్పిన ప్రపంచ రికార్డును 2024 పోరులో గుకేశ్ కేవలం 18 ఏళ్ల 8 మాసాల 14 రోజుల వయసులో చాంపియన్‌గా నిలవడం ద్వారా అధిగమించాడు.

**చదరంగ యువరాజుకు 11 కోట్ల 50 లక్షలు...**

ప్రపంచ టైటిల్ సాధించాలన్న పట్టుదలతో రెండేళ్లుగా సాధన చేస్తూ, పలు పోటీలలో పాల్గొంటూ వచ్చిన గుకేశ్ ముందుగా క్యాండిడేట్స్ టైటిల్, ఆ తరువాత చాలెంజర్ హోదాలో ప్రపంచ టైటిల్ సాధించడం ద్వారా భారీ మొత్తంలో ప్రైజ్ మనీ అందుకొన్నాడు. మొత్తం 14 గేమ్‌ల పోరులో గుకేశ్ సాధించిన ఒక్కో విజయానికి రూ. కోటీ 69 లక్షల చొప్పున రూ.5 కోట్ల 70 లక్షలతో పాటు డ్రాగా ముగిసిన ఏడు గేమ్‌ల ద్వారా మరో రూ. 6 కోట్లు సొంతం చేసుకొన్నాడు. ఈ చెన్నై చిన్నోడికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం గుకేశ్‌కు రూ. 5 కోట్లు నజరానాగా అంద చేశారు. గుకేశ్ చేతిలో ఓటమి పొందిన చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్‌కు 9 కోట్ల 75 లక్షల రూపాయలు దక్కాయి.


**ఆనంద్ కు అసలుసిసలు వారసుడు....**

గత రెండేళ్లుగా నిలకడగా రాణిస్తూ వచ్చిన గుకేశ్ 17 ఏళ్ల వయసులో ప్రపంచ క్యాండిడేట్స్ చదరంగ టైటిల్ సాధించడం ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. తనకంటే రెట్టింపు వయసు, అపారఅనుభవం ఉన్న అమెరికా, రష్యా, ఫ్రాన్స్, అజర్ బైజాన్ గ్రాండ్ మాస్టర్లను ఎదుర్కొని ప్రపంచ క్యాండిడేట్స్ టైటిల్ సాధించడంతో ప్రపంచ టైటిల్ పోరుకు అర్హత సంపాదించాడు. ఆఖరి రౌండ్ విజయాలతో విజేతగా నిలవడం ఆతనికి ప్రత్యేకతగా ఉంటూ వస్తోంది. కెనడాలోని టొరాంటో వేదిక రెండువారాలపాటు ప్రపంచ మేటి 8 మంది గ్రాండ్ మాస్టర్ల నడుమ జరిగిన 14 రౌండ్ల పోరు అఖరి రౌండ్ విజయంతో క్యాండిడేట్స్ ట్రోఫీ అందుకొన్న గుకేశ్ చివరకు సింగపూర్ వేదికగా ముగిసిన ప్రపంచ టైటిల్ పోరులో సైతం ఆఖరి రౌండ్ విజయంతోనే విశ్వవిజేత కాగలిగాడు.

**చదరంగ బాలమేధావి గుకేశ్...**

12 సంవత్సరాల చిరుప్రాయంలోనే గ్రాండ్ మాస్టర్ హోదా సాధించిన గుకేశ్ గత నాలుగు దశాబ్దాలుగా భారత టాప్ ర్యాంకర్‌గా ఉన్న తన గురువు ఆనంద్‌ను అధిగమించాడు. 53 సంవత్సరాల ఆనంద్ ఒక్కో రికార్డును గుకేశ్ సవరిస్తూ వస్తున్నాడు. భారత్ వేదికగా జరిగిన చెస్ ఒలింపియాడ్ వ్యక్తిగత విభాగంలో 11 పాయింట్లకు 9 పాయింట్లు సాధించడం ద్వారా బంగారు పతకం అందుకొన్నాడు.

అజర్ బైజాన్ రాజధాని బకూ వేదికగా ముగిసిన 2023 ప్రపంచకప్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన గుకేశ్... క్యాండిడేట్స్ చెస్ టోర్నీవిజేతగా నిలువగలిగాడు. 2750 ఎలో రేటింగ్ పాయింట్లు సాధించిన అత్యంత పిన్నవయస్కుడైన చదరంగ క్రీడాకారుడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 18 సంవత్సరాలకే తొలి ప్రపంచ టైటిల్ నెగ్గిన గుకేశ్ రానున్న కాలంలో మరిన్ని ప్రపంచ టైటిల్స్‌తో ఆనంద్ నెలకొల్పిన ప్రమాణాలు, ఉన్నత విలువలు, భారత చదరంగ వారసత్వాన్ని కాపాడాలని, కొనసాగించాలని కోరుకొందాం.!




**కృష్ణారావు చొప్పరపు**

**సీనియర్ జర్నలిస్ట్, 84668 64969**




## దొమ్మరాజు గుకేశ్ మన తెలుగువాడే!

ప్రపంచ చదరంగ విజేత గుకేశ్ మావాడంటే మావాడంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందన సందేశాలతో పోటీపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి తమిళనాడుకు ఉద్యోగరీత్యా వలస వెళ్లిన తెలుగు కుటుంబం నుంచి వచ్చినవాడే గుకేశ్. గుకేశ్ తండ్రి దొమ్మరాజు రజనీకాంత్ వృత్తిపరంగా ఈఎన్టీ సర్జన్, తల్లి పద్మ మద్రాసు వైద్యకళాశాలలో మైక్రో బయాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. తన కుమారుడి భవిష్యత్ కోసం డాక్టర్ రజనీకాంత్ తన వృత్తిని వీడి తోడుగా ఉంటూ వస్తున్నారు. గుకేశ్ 7వ తరగతి వరకే పాఠశాలకు వెళ్లి చదువుకొన్నాడు. చదరంగాన్ని తన తన జీవితంగా చేసుకోడంతో ఆ తరువాత నుంచి ఆన్ లైన్ చదువుకే పరిమితమయ్యాడు.

12 సంవత్సరాల వయసు నుంచే ఆసియా, ప్రపంచ స్థాయుల్లో సబ్ జూనియర్, జూనియర్, యువజన టైటిల్స్ సాధించడం ద్వారా గుకేశ్ అంతర్జాతీయ చదరంగంలోకి దూసుకొచ్చాడు. సహఆటగాళ్లు ప్రజ్ఞానంద్, విదిత్ గుజరాతీ, అర్జున్ ఇరగేసీలతో పాటు ప్రపంచ మేటి గ్రాండ్ మాస్టర్లను దీటుగా ఎదుర్కొంటూ తన ఆటను మెరుగుపరచుకొన్నాడు. అతిచిన్నవయసులోనే 2700కు పైగా ఎలో రేటింగ్ సాధించిన గ్రాండ్ మాస్టర్ గా గుకేశ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

గుకేశ్ శిక్షణ కోసం తమిళనాడు ప్రభుత్వం 75 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసింది. ప్రపంచ టైటిల్ నెగ్గడంతో మరో 5 కోట్ల రూపాయలు ప్రోత్సాహకంగా అందచేసింది. గుకేశ్ తమ రాష్ట్రానికి మాత్రమే కాదు..దేశానికే గర్వకారణమంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఓ వైపు పొంగిపోతుంటే..మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాత్రం తెలుగు మూలాలున్న మా బంగారు కొండ అంటూ మురిసిపోతున్నారు.

చదరంగ క్రీడాకారులను ప్రోత్సహించడంలో తమిళనాడు ప్రభుత్వం తరువాతే ఏ రాష్ట్రమైనా. గతంలో జయలలిత, ప్రస్తుతం స్టాలిన్ తమ రాష్ట్రానికి చెందిన చదరంగ క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ వస్తున్నారు. దీనికితోడు ఆనంద్ నెలకొల్పిన అకాడెమీ సైతం ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇస్తూ వస్తోంది. ఏదిఏమైనా భారత చదరంగ రాజధాని తమిళనాడు అనడంలో ఏమాత్రం సందేహం లేదు.

# ఇంకా



'ఇండికూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ దారుణంగా విఫలమైందన్న వాస్తవాన్ని గ్రహించాలని మేం ఎప్పుడో చెప్పాం. మమతా బెనర్జీకి నాయకత్వం అప్పగిస్తే మంచిదని కూడా చెప్పాం'... ఈ మాట అన్నది ప్రస్తుతం లోక్‌సభలో పెద్ద గొంతు వేసుకుని అరిచే టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ. అంత పెద్దగా అరిచినా కాంగ్రెస్‌కు వినిపించలేదు. మిగిలిన అందరి కన్నా మమతా బెనర్జీ అయితేనే బీజేపీపై రాజకీయంగా పోరాడడానికి పై మెట్టు మీద ఉంటారు అని కూడా బెనర్జీ అన్నారు. ఈయన మమతా బెనర్జీకి చెమ్చా కావచ్చు. కానీ రాహుల్ గాంధీ మీద సరైన అంచనాయే ఇచ్చారు. ఇదేదో రాహుల్ వ్యతిరేకులు చేస్తున్న ప్రచారం అనుకోనక్కరలేదు. రాహుల్ నాయకత్వం ఇండీ కూటమికి సరికాదన్న అభిప్రాయం దాదాపు అందరు భాగస్వాములలోను నివురు గప్పి ఉన్నదే. అయినా కాంగ్రెస్ నాయకత్వం నుంచి లేదా 'రాహు'కాలం నుంచి ఇండీ కూటమికి విముక్తి కల్పించడానికి ఈ పార్టీలు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నాయన్నది తేలడం లేదు.

**కాం**గ్రెస్ ఇంతకాలం గతాన్ని చూపించు కుంటూ బతికింది. చాలాకాలం నెహ్రూ, తరువాత ఇందిర ఆ పార్టీకి ప్రాణవాయువు ఇచ్చారు. కానీ రాహుల్ తన పార్టీ గతాన్ని ఉపయోగించుకునే ఆలోచనలో లేదు. అలా అని భవిష్యత్తు మీద గొప్ప ఆశను కూడా నిర్మించలేదు. ఆయన నోట ఏనాడూ గాంధీజీ, నెహ్రూల మాట వినపడదు. అంతకంటే సావర్కర్‌ను విమర్శించడానికే ఆయన ఎక్కువ అవకాశం తీసుకుంటూ ఉంటాడు. సొంత పార్టీనే ఉద్ధరించలేని వాడు ఇండీ కూటమిని నడుపుతాడని నమ్మడమే భారత రాజకీయాలలో పెద్ద అభాస. దేశ రాజకీయాలలో ఇంతగా విఫలమైన నాయకుడు ఇంకొకరు లేరు. కానీ ఏ సందర్భంలోను ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయలేదు. నిజానికి ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలంటే వందసార్లయినా ఇవ్వవలసి వచ్చేది. అంత శ్రమ ఆయన పడరు.

తాను బెంగాల్ నుంచే ఇండీ కూటమిని నడప గలనని మమతా బెనర్జీ అభయం ఇచ్చారు. శరద్ యాదవ్ కూడా ఇదే మాట అన్నారు. మమత ఇండీ కూటమికి నాయకత్వం వహిస్తే ఆహ్వానిస్తామని శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే కూడా పనిలో పనిగా ప్రకటించారు. అసలు మమత ఇప్పటికీ ఇండీ కూటమిలో అంతర్భాగమేనని కూడా సూలే తేల్చారు. నిజానికి ఈ పార్టీల వారంతా మమత మీద, ఆమె నాయకత్వ పటిమ మీద ప్రశంసల వర్షం కురిపించారు. శివసేన ఉద్ధవ్ శిబిరం బాబ్రీ మసీదు కూల్చివేతను శ్లాఘించినందుకు సమాజ్ వాదీ పార్టీ ఇండీ కూటమికి దాదాపు వీడ్కోలు పలికినట్టే. ఇండీ కూటమికి రాహుల్ నేత కాకపోతే అన్న సూచన వచ్చాక ఆంధ్రప్రదేశ్ నుంచి వైఎస్ జగన్ కూడా ఇండీ వెనకాల వెళతారన్న మాట వచ్చింది. శరద్ యాదవ్ అంతరంగం బయటపడిన వెంటనే లాలూ ప్రసాద్ యాదవ్ తానూ సై అన్నారు. తాను మమత నాయకత్వాన్ని ఆమోదిస్తానని, నాయకత్వం వహించడానికి ఆమెకు మార్గం సుగమం చేయాలని కుండబద్దలు కొట్టి చెప్పారు.

మమత 42 లోక్‌సభ స్థానాలు ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఎన్నో ఎన్నికలను ఎదుర్కొన్న అనుభవం ఆమెది. తానేమిటో నిరూపించుకున్నారు. అందుకే ఆమె ఇండీ కూటమికి సరైన నేత అవుతారు అని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా ట్వీట్ చేశారు. వీళ్లంతా ఒకరి ప్రకటనను ఒకరు అందుకుని రాహుల్ ఓ దండగమారి నేత అని చావు కబురు చెప్పారన్నమాట.

ఇంతమంది పరోక్షంగా, లేదా ప్రత్యక్షంగా కూడా రాహుల్‌ను అభిశంసిస్తుంటే ఆయన నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు. నిజం చెప్పాలంటే మరొక నాయకుడు దొరికే వరకైనా కాస్త సంయమనం పాటించాలన్న దృష్టే ఇండీ కూటమి భాగస్వాములలో కనిపిస్తున్నది. ఖర్గే పేరు, తెరవెనుక తతంగం రాహుల్. ఇది సహించడం కష్టమే.

మన బలాన్ని మనం గొప్పగా చెప్పుకోవడం కాదు.. సమయం వచ్చినప్పుడు దాన్ని నిరూపించు కుంటేనే విలువ. అందుకే 'జో జీతా వహీ సికిందర్' అంటారు. ఇది ప్రస్తుతం కాంగ్రెస్‌కు, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి సరిగ్గా సరిపోతుంది. రాహుల్ గాంధీతోనే కాదు, కాంగ్రెస్‌తో కూడా ఎలాంటి ప్రయోజనం లేదని గుర్తించిన 'ఇండీ' కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న ఆ పార్టీ పెత్తనానికి చెక్ పెట్టేందుకు ఇతర భాగస్వామ్య పార్టీలు అదను కోసం వేచి ఉన్నాయన్నది అర్థమైపోతోంది. కాంగ్రెస్‌లో పేరుకి పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లిఖార్జున్ ఖర్గే ఉన్నా పెత్తనమంతా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ చేతుల్లోనే ఉంటుందనేది బహిరంగ రహస్యమే. భారత్ జోడో యాత్రతో లోక్‌సభ ఎన్నికల ముందు నానా హడావిడి చేసిన రాహుల్ గాంధీకి ఏమాత్రం ప్రజాబలం లేదని, ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ రోజురోజుకు బలహీనపడుతుందనే వాస్తవాన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు ఆ పార్టీకి దూరమవుతున్నాయి. మరోవైపు అమెరికా వ్యాపారవేత్త జార్జి సోరోస్‌తో గాంధీ కుటుంబం సంబంధాలు కలిగున్న వార్తలు కూడా బయటికి పొక్కడంతో కాంగ్రెస్ మిత్రపక్షాలు ఆ మచ్చ తమకు అంటకుండా ఉండేందుకు జాగ్రత్త పడుతున్నాయి. భారత వ్యాపారదిగ్గజం అదానీపై విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సోరోస్ వంటి విదేశీ శక్తులతో చేతులు కలపడాన్ని ఆ పార్టీలు జీర్ణించు కోలేకపోతున్నాయి. అంతేకాక, రైతు ఉద్యమాలు, రెజ్లింగ్ క్రీడాకారుల ఆందోళన, మరాఠా రిజర్వేషన్ల ఉద్యమం, సంబల్ అల్లర్లు, మణిపూర్ అల్లర్లు వంటి సున్నితమైన అంశాలను కాంగ్రెస్‌తో పాటు కుహనా మేధావులు, దేశ వ్యతిరేక ఎన్జీఓ సంఘాలు ఎంత

# ఎందుకీ 'రాహు'కాలం

**బెడిసికొట్టిన కులాల మధ్య కాంగ్రెస్ చిచ్చు**

లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ కులాల మధ్య చిచ్చు పెడుతూ కులగణనతోపాటు రాజ్యాంగ పరిరక్షణ అంశాన్ని పెద్ద ఎత్తున్న ప్రచారం చేసినా ప్రజలు ఆదరించలేదు. కాంగ్రెస్ కులచిచ్చు కుతంత్రాలు బెడిసికొట్టాయి. ప్రధానంగా దేశానికి ఆర్థిక రంగంలో ఆయువుపట్టు అయిన మహారాష్ట్ర ఫలితాలు దేశరాజకీయాలకే ఒక మలుపు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను ప్రోత్సాహించి మోదీని బలహీనపర్చాలని చూసిన వారందరికీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ బలం నిరాశపరిచాయి. రాహుల్ గాంధీ పరివారం కులగణన, రాజ్యాంగం పరిరక్షణ ప్రేరేపించినా ప్రజలు వాటిని విశ్వసించక బీజేపీనే ఆదరిస్తుండడంతో 'ఇండి' గ్రూప్‌కు ఏమీ చేయాలో పాలుపోవడం లేదు.

లోక్‌సభ ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలిస్తే కాంగ్రెస్ గెలిచిన 99 స్థానాలు కూడా మిత్రపక్షాలతో వచ్చినవే. కాంగ్రెస్ పది స్థానాలకు మించి కేవలం రెండు రాష్ట్రాల్లోనే (కేరళ–14, మహారాష్ట్ర–13 స్థానాలు) సాధించింది. తర్వాత ఆ పార్టీ చెప్పుకోతగ్గ ఫలితాలను పరిశీలిస్తే... కర్ణాటక, తమిళనాడులో చెరో 9 స్థానాలు, తెలంగాణ, రాజస్థాన్‌లలో చెరో 8 స్థానాలు, పంజాబ్‌లో 7, ఉత్తరప్రదేశ్‌లో 6, హరియాణాలో 5 స్థానాలు గెలిచింది. ఐదు లోపు సీట్లు గెలిచిన రాష్ట్రాలను పరిశీలిస్తే... అస్సాం, బిహార్‌లో చెరో 3 స్థానాలు, మణిపూర్, మేఘాలయ, జార్ఖండ్‌లో చెరో 2 స్థానాలు గెలిచింది. గుజరాత్, ఒడిస్సా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాలలో చెరో స్థానం సాధించిన కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ఇలా అరడజనుకుపైగా రాష్ట్రాల్లో ఒక్క సీటు కూడా గెలవకుండా 'సున్నా'కు పరిమితమవడం శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్న పార్టీ ప్రస్తుత దుస్థితిని తెలియజేస్తుంది.

పేరుతో హడావిడి చేసినా మహారాష్ట్రీయులు కనుకరించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 13 సీట్లు గెలిచిన కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో 101 స్థానాల్లో పోటీ చేసి కేవలం 12.42 శాతం ఓట్లతో 16 స్థానాల్లోనే గెలిచింది. ఇదే సమయంలో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎంతో పొత్తు పెట్టుకొని 30 స్థానాల్లో పోటీ చేసి 15.56 శాతం ఓట్లతో 16 స్థానాల్లో గెలిచింది. ఈ ఎన్నికలతో పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 9 శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వడానికి ఆ పార్టీ మిత్రపక్షం సమాజ్‌వాదీ పార్టీ ఇష్టపడకపోవడంతో, ఏమీ చేసేది లేక కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండిపోయింది.

అంతకుముందు జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఇక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మిగిలిందన్నట్టు ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ 39.09 శాతం ఓట్లతో 37 స్థానాలకే పరిమితమై వరుసగా మూడవసారి అధికారానికి దూరమైంది. హరియాణాతో పాటు జరిగిన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకొని 38 స్థానాల్లో పోటీ చేసి 11.97 శాతం ఓట్లతో కేవలం 6 స్థానాలే గెలిచింది. మొత్తం మీద ఈ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలను పరిశీలిస్తే హరియాన తప్ప మిగతా చోట్ల పొత్తు పెట్టుకొని పోటీ చేసిన కాంగ్రెస్ మిత్రపక్షాలతో తాను లాభపడింది కానీ, ఆ పార్టీతో మిత్రపక్షాలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని చెప్పవచ్చు. జార్ఖండ్‌లో 'ఇండీ' కూటమి గెలవగా, అక్కడ జేఎంఎం కాంగ్రెస్ కంటే రెండింతలకుపైగా 34 స్థానాల్లో గెలిచింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ వాస్తవ బలం తెలుసుకున్న 'ఇండీ' కూటమిలోని మిగతా పార్టీలు కాంగ్రెస్‌పై స్వరం మార్చి, కూటమిలో ఆ పార్టీ పెద్దన్న పాత్రను ప్రశ్నించడం మొదలు పెట్టాయి.

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా 'ఇండీ' గ్రూపులోని ఇతర పార్టీలు పరోక్షంగా టీఎంసీ అధినేత, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ముందుకు తోస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమె ఒక మీడియాతో మాట్లాడుతూ కూటమికి ఇప్పుడు నాయకత్వం వహిస్తున్న వారు దాన్ని సక్రమంగా నడిపించలేక పోతున్నారని, కూటమి ఏర్పాటులో ప్రధాన భూమికను పోషించిన తాను, ఇకపై చొరవ తీసుకొని 'ఇండి' గ్రూప్‌ను ముందుండి నడిపిస్తానని చెప్పి కాంగ్రెస్‌ను దిగ్భ్రాంతిలో ముంచారు. మమతకు మద్దతు ఇచ్చినా ఆర్‌జేడీకి కూటమికి నాయకత్వం వహించా లన్న ఆశ ఉన్నట్టే ఉంది. 'ఇండి' గ్రూప్ స్థాపనకు లాలుప్రసాద్ యాదవ్ మూలకారకులని, ఆయనకే బాధ్యతలు అప్పగించాలని కోరింది. దీనికి అట్టే ప్రాచుర్యం లభించలేదు. కాంగ్రెస్ మిత్రపక్షాల మాటలను పట్టించుకోకుండా, గౌరవించకుండా ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించిందని సీపీఐ విమర్శించింది. ఈ నేపథ్యంలో ఇంతకాలం చాపకిందనీరులా ఉన్న 'ఇండీ' గ్రూపులోని లుకలుకలు బహిర్గతమయ్యాయి. పలు రాష్ట్రాల ఎన్నికల్లో బలమున్న చోట మిత్రపక్షాలను పట్టించుకోని కాంగ్రెస్, బలహీనంగా ఉన్న చోట్ల మాత్రం పెత్తనం చెలాయిస్తు అధిక సీట్లు తీసుకొని కూటమిలోని పార్టీలకు నష్టం చేకూరుస్తుందనే విమర్శలున్నాయి. ఉదాహరణకు జమ్మూ కశ్మీర్‌లో, మహారాష్ట్ర ఎన్నికల్లో బలానికి మించి సీట్లు తీసుకొని ఫలితాలు వచ్చేసరికి మాత్రం బొక్కబోర్ల పడిందని 'ఇండి' గ్రూపులోని పార్టీలు ఆగ్రహంగా ఉన్నాయి.

నిజానికి 'ఇండి' గ్రూపులో లుకలుకలు, అలకలు, కలహాలు కొత్తేమి కాదు. పాతికపైగా పార్టీలతో ఏర్పడిన ఈ కూటమిలో ఒక సైద్ధాంతిక అవగాహనే లేదు. బీజేపీ వ్యతిరేకతే వీటి ప్రధాన లక్ష్యం. కొన్ని రాష్ట్రాల్లో ఒకరికిపై ఒకరు కత్తులు దూసుకుంటారు, మరికొన్ని రాష్ట్రాల్లో చెట్టాపట్టాలేసుకుంటారు. కేరళ, పశ్చిమబెంగాల్‌లో వామపక్షాలు, కాంగ్రెస్ ప్రత్యర్థులుగా తలపడుతాయి. ఇతర చోట్ల సీట్ల సర్దుబాటు చేసుకుంటాయి. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కాంగ్రెస్ పార్టీల మధ్య పంజాబ్, ఢిల్లీలో పొసగదు. ఇతర చోట్ల సీట్ల బేరసారాలు చేసు కుంటాయి. కాంగ్రెస్ బలం ఎరిగిన కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తు లేదని స్పష్టంగా ప్రకటించారు. బిహార్‌లో మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య నిత్యం కలహాలే. 2025 చివరిలో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈ రెండు పార్టీల నేతలు ఇప్పటి నుంచే ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. బిహార్‌లో ఇకపై 'చిన్నన్న'గా ఉండబోమని, తమకు రెండు డిప్యూటీ సీఎం పోస్టులు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంటే, దీనిపై చిరెత్తిన ఆర్జేడీ కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ధర్మాన్ని ఉల్లంఘిస్తుందంటూ మమతకు మద్దతివ్వ డానికి కూడా సిద్ధమవుతున్నది అందుకే.

– శ్రీపాద

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా 'ఇండీ' గ్రూపులోని ఇతర పార్టీలు పరోక్షంగా టీఎంసీ అధినేత, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ముందుకు తోస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమె ఒక మీడియాతో మాట్లాడుతూ కూటమికి ఇప్పుడు నాయకత్వం వహిస్తున్న వారు దాన్ని సక్రమంగా నడిపించలేక పోతున్నారని, కూటమి ఏర్పాటులో ప్రధాన భూమికను పోషించిన తాను, ఇకపై చొరవ తీసుకొని 'ఇండి' గ్రూప్‌ను ముందుండి నడిపిస్తానని చెప్పి కాంగ్రెస్‌ను దిగ్భ్రాంతిలో ముంచారు.



**ఫార్ములా ఈ-రేస్ కేసులో మాజీ మంత్రి, భారతీయ రాష్ట్రసమితి (నాటి తెలంగాణ రాష్ట్రసమితి) కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావుకు ఉచ్చుకు బిగుస్తోందా? దాదాపు యేడాది కాలంగా వివాదంగా మారిన ఈ అంశం పూర్తిస్థాయిలో ఆయన మెడకు చుట్టుకునే వేళయిందా? అధికారుల పేరు చెప్పి తప్పించుకునే అవకాశం కూడా లేకుండా ప్రభుత్వం బలమైన ఆధారాలన్నీ సేకరించి పెట్టుకుందా? ఇటు.. ప్రజాప్రతినిధి, మాజీ మంత్రి అయినందున చట్ట ప్రకారం కూడా ఏ అడ్డంకి లేకుండా కాంగ్రెస్ సర్కారు అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకుందా? అందుకే ఇన్నాళ్ల పాటు యాక్షన్ ఆపేశారా? ఈ వ్యవహారంలో ఆరోపణలు వచ్చిన ఉన్నతాధికారిని కూడా ఇన్నాళ్లు వదిలేసింది అందుకేనా? ఇక రెడీ..సెట్.. గో..అన్నట్లుగానే సర్వం సిద్ధం చేసుకున్నారా? ఇటు ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో అనుమతి వచ్చీ రాగానే యాక్షన్ స్టార్ట్ అవుతుందా? అటు.. దర్యాప్తు సంస్థ కూడా ఆధారాలన్నీ సిద్ధం చేసుకొని అనుమతుల కోసమే నిరీక్షిస్తోందా? జరుగుతున్న పరిణామాలు చూస్తే అవుననే సమాధానమే వస్తోంది.**

# నాటి పా

వాస్తవానికి తెలంగాణలో పదేళ్ల పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పెద్దలు పూర్తి నిరంకుశంగా, ఏకపక్షంగా, లెక్కలేని తనంగా, ఖజానాను తమ సొంత జాగీరులా మార్చుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించారని యేడాది కాలంగా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనేక కుంభకోణాలు జరిగానే ఆరోపణలూ ఉన్నాయి. నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ గాలికొదిలేసిందని, నిధులు భారీగా దుర్వినియోగం అయ్యాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గొర్రెల కొనుగోళ్ల పథకం, కరెంటు కొనుగోళ్ల ఒప్పందాలు, ఫార్ములా ఈ రేస్ వంటి ప్రతీ అంశంలోనూ నిధుల గోల్‌మాల్ అయినట్లు వచ్చిన ఆరోపణలను నిశితంగా పరిశీలిస్తే అవి నిజమే అన్నట్లుగా ప్రతి అంశంలోనూ ఆధారాలు దొరుకుతున్నాయి. రూ. వేల కోట్లను లెక్కాపత్రం లేకుండా మంచినీళ్లలా ఖర్చు చేశారని, బూడిదలో పోసిన పన్నీరులా మార్చారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దర్యాప్తు సంస్థల విచారణలోనూ ఇవే అంశాలు, ఆధారాలు బయట పడుతున్నాయి. గొర్రెల కొనుగోళ్ల పథకంలో పలువురు అధికారులు ఇప్పటికే జైలు ఊచలు లెక్క బెడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అధికార దుర్వినియోగంపై పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ విచారణ సాగిస్తోంది. అటు.. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా న్యాయ విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఫార్ములా ఈ- కార్ల రేస్ వంతు వచ్చింది.

ఫార్ములా ఈ-కార్ల రేస్ అంశంపైనా దాదాపు ఏడాదిగా చర్చ జరుగుతూనే ఉంది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరిగిందని కాంగ్రెస్ అధికారానికి రాగానే గుర్తించారు. ఈ-రేస్‌కు ఇచ్చిన అనుమతులన్నీ రద్దు చేసి విచారణకు ఆదేశించారు. అయితే, ఈ కేసులో ఉన్నతాధికారులతో పాటు, సాక్షాత్తూ కేటీఆర్ పాత్ర కూడా ఉందన్న సంగతి బయటపడటంతో న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా రేవంత్‌రెడ్డి సర్కారు పకడ్బందీగా వ్యవహరించింది. ఆధారాలన్నీ సేకరించేలా ఏసీబీకి సమయం ఇచ్చింది. మరోవైపు.. తనపై విచారణను కేటీఆర్ సవాల్ చేయకుండా ఉండేలా ప్రభుత్వం గవర్నర్ అనుమతులు తీసుకుంది. ఆయన ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో, డిసెంబర్ 16వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆ అనుమతిపై ప్రధానంగా చర్చించారు.

ఈ-కార్ రేసింగ్ పూర్వాపరాలు, దీని నిర్వహణకు అప్పటి మంత్రి కేటీఆర్ తీసుకున్న చర్యలు, ప్రజాధనం ఎలా విడుదల చేశారు? నిబంధనల ఉల్లంఘన ఎలా జరిగింది? అనే అంశాలపై



జిష్ణుదేవ్ వర్మ

కేబినెట్‌లో లోతుగా చర్చించారు. ఆర్‌బీఐ అనుమతి లేకుండా విదేశీ కరెన్సీ చెల్లించడం, ముందుగా డబ్బు చెల్లించి.. రెండు వారాల తర్వాత ఒప్పందం చేసుకోవడం, అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా దానిని ఉల్లంఘించడం...ఇలా అనేక అంశాలు రేసింగ్‌లో అక్రమాలను స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి నివేదించినట్లు తెలిసింది. ఫార్ములా–ఈ కార్ రేసుకు మొదట ఒప్పందం చేసుకొన్న సంస్థ కోర్టుకు వెళ్లి, తరువాత ఉపసంహరించుకోవడం, ఇదే సమయంలో హెచ్ఎండీఏ అనూహ్యంగా రంగ ప్రవేశం చేసి డబ్బు చెల్లించడం తదితర అంశాలనూ ఆయన వివరించినట్లు సమాచారం. హెచ్ఎండీఏకు ఛైర్మన్ ముఖ్యమంత్రి కాగా.. ఆయనతో సంబంధం లేకుండా మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కలిసి ఎంవోయూ నుంచి డబ్బులు చెల్లించడం వరకు నిర్ణయాలు తీసుకోవడం, మంత్రి సూచన మేరకే చెల్లించానని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాత పూర్వకంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించడం తదితర అంశాలను సీఎం మంత్రివర్గానికి వివరించినట్లు తెలిసింది. రేసు సమయంలో పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చినట్లు సీఎస్ శాంతికుమారి కేబినెట్‌కు తెలిపారు. మంత్రి




యమునలో అధికారం కోసం పోటీ..

# పాలే నేటి శాపాలై...




హోదాలో అభియోగాలు ఉన్నందున, అవినీతి నిరోధక చట్టం ప్రకారం గవర్నర్ అనుమతి కోసం పురపాలక శాఖ లేఖ రాయగా, గవర్నర్ న్యాయ నిపుణుల సలహా తీసుకొని అనుమతులు ఇచ్చారు. గవర్నర్ కూడా అనుమతించడంతో చట్ట ప్రకారమే ముందుకు వెళ్లాలని మంత్రులంతా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేటీఆర్‌పై విచారణకు ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని, జాప్యం జరిగితే ఉపయోగం ఉండదని మెజార్టీ మంత్రులు అభిప్రాయపడినట్లు తెలిసింది. దాంతో, గవర్నర్ పంపిన పత్రాలను మంత్రివర్గ సమావేశం నాటి రాత్రే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపగా, ఆమె ఏసీబీకి పంపించారు. కేటీఆర్‌తోపాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించిన వ్యవహారాలన్నీ చూసుకున్న అర్విందు కుమార్‌పైనా, మరో ఇద్దరు అధికారులపైనా విచారణ చేపట్టేందుకు లైన్ క్లియర్ అయ్యింది.

ఈ పరిణామాల నేపథ్యంలో ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది.ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై కేబినెట్? భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్‌పై చేయాల్సిన విచారణపై నిర్ణయం తీసుకున్నారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏజెన్సీకి డబ్బులు చెల్లించిన సమయంలో పురపాలక పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్విందు కుమార్‌ను కూడా ప్రశ్నించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఫార్ములా ఈ రేస్ నిర్వహించిన ఏజెన్సీకి కూడా నోటీసులు ఇచ్చి, ఈ కేసులో వారిని కూడా భాగస్వామ్యం చేయనున్నట్లు తెలుస్తోంది.

ఇక, ఫార్ములా ఈ రేస్ కేసులో అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కేటీఆర్ పాత్రపై ఏసీబీ పక్కాగా ఆధారాలను సేకరించింది. ఆయనను విచారణకు పిలవాలని ఇప్పటికే నిర్ణయించింది. ఏసీబీ అధికారులు ఈ -రేసు వ్యవహారంలో కేటీఆర్ పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు, విచారణ సందర్భంగానే ఆయనను అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్ నిర్వహించారు. అప్పుడు బీఆర్ఎస్ పెద్దలే ఉండటం, అధికారులు వాళ్లు చెప్పినట్లు నడుచుకోవడంతో లోపాలేవీ బయటకు రాలేదు. సీజన్ 9 మాదిరిగానే సీజన్ 10 ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహించేందుకు నిర్ణయించారు. అయితే, భారీమొత్తంలో నిధులు వెచ్చించే ఈ రేస్‌కు సంబంధించి అప్పటి రాష్ట్ర మంత్రిమండలి అనుమతి గానీ, నాటి సీఎం కేసీఆర్ ఆమోదం గానీ లేదు. సీజన్ 9 కార్ల రేస్ నిర్వహించిన సమయంలో తాత్కాలిక రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ ఏకంగా రూ. 20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం నెక్స్ట్ జెన్ గ్రీన్ కో అనే ప్రైవేటు సంస్థ రూ. 150 కోట్లు ఖర్చు చేసింది. హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ ఇంకో రూ. 30 కోట్లు ఖర్చు చేసింది.అప్పటి ప్రభుత్వం, హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్లుగానే ఉన్నాయి. ఆ హోదాలోని ప్రభుత్వ పాత్ర- కేవలం ఏర్పాట్లకు సహకరించడం మాత్రమే. లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. అయితే, ఫార్ములా ఈ రేస్‌ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్‌గా ఉన్న గ్రీన్ కోను సీజన్-10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో కొత్తగా ఒప్పందం చేసుకున్నారు. సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్‌కు ముందే.. అదీ ఎన్నికల కోడ్ ?అమలులో ఉన్న సమయంలోనే అక్టోబర్ 2023లో రూ. 55 కోట్లను హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి డబ్బులు చెల్లించింది. అదీ ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి అనువతులు లేకుండానే చెల్లింపులు జరిపారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించే ముందు నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. కానీ, సీజన్-10 విషయంలో ఒప్పందం కంటే ముందే నిధులు వాళ్లకు చెల్లించేశారు. నిధులు పంపించిన 18 రోజుల తర్వాత.. అదికూడా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎండీఏపై రూ. 200 కోట్ల భారం పడింది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏవైనా న్యాయ వివాదాలు తలెత్తితే లండన్ కోర్టులో తేల్చు కోవాలనే నిబంధన పెట్టుకున్నారు. కనీసం ఈ ఒప్పందం చేసుకున్న ఎఫ్ఈఓ అంటే.. ఫార్ములా-ఈకి సంబంధించిన ప్రతినిధులెవరూ కూడా సచివాలయానికి కూడా రాలేదు. ప్రభుత్వానికి, ఆ సంస్థ ప్రతినిధులకు మధ్య ముఖాముఖి చర్చలు జరగలేదు. ఈ అంశాలు, ఒప్పందాలకు సంబంధించిన చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ. 55 కోట్లను అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందు కుమార్ చెల్లించాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. అయితే, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని, నాటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే చేశానని అర్విందు కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం విచారణ కోసం ఏసీబీకి ఆదేశాలు జారీచేసింది.

ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్‌కు ముందుగా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని అధికార వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఈ అంశంలో పూర్తిస్థాయిలో చట్టప్రకారం అడ్డంకులేవీ లేకుండా చేసిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకు వేస్తోందంటున్నారు. ఈ-కారు రేస్ పేరిట రెండు మూడు విడతలుగా దేశం నుంచి విదేశాలకు పెద్ద మొత్తంలో డబ్బులు వెళ్లాయని, అక్కడి నుంచి తిరిగి ఎక్కడికి వెళ్లాయో ఏసీబీ విచారణలో తేలుతుందని అంటున్నారు.


**సుజాత గోపగోని,**
**సీనియర్ జర్నలిస్ట్ 6302164068**

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో గ్రామాలకు మంచి రోజులు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ సహకారం అందిపుచ్చుకుని రాష్ట్రంలో పంచాయతీలలో పలు కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాలను అమలుచేయనున్నారు. తెలుగుదేశం, భారతీయజనతా పార్టీ, జనసేన కూటమి అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఆగస్టు 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు చేరగా పనులు కూడా ప్రారంభం అయ్యాయి. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి సదుపాయం, గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వనుంది. గ్రామాల్లో అభివృద్ధి అత్యంత పారదర్శకంగా జరిపేందుకు డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. అలాగే రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లకు సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్‌ను రాయితీపై ఇచ్చేందుకు కేంద్రం సహకారం ఇవ్వనుంది. కాగా, రాష్ట్రంలోని నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు దక్కించుకోవడం విశేషం.**

# పల్లెల ప్రగ



వైసీపీ ప్రభుత్వ హయాంలో అయిదేళ్లుగా నిధుల లేమితో గ్రామ పంచాయతీలు సమస్యలు పరిష్కరించుకోలేకపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు తనవంతు నిధులు ఇవ్వకపోగా, కేంద్రం నుంచి వచ్చిన ఆర్థికసంఘం నిధులను కూడా దారి మళ్లించింది. తను భరించాల్సిన కరెంటు బిల్లుల భారాన్ని సైతం పంచాయతీలపై వేసింది. ఏకగ్రీవంగా ఎన్నికైన 90 శాతం మంది సర్పంచ్‌లు వైసీపీ ప్రభుత్వం తీరుపై అసంతృప్తితో ఉన్నారు. కొందరైతే ప్రజలకిచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించారు. వీరికి ప్రభుత్వం మొండిచేయి చూపింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన సందర్భంగా, పంచాయతీలకు జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. వాటి అభివృద్ధికి నిధులు ఇవ్వాలని అభ్యర్థనను ఆయా మంత్రిత్వ శాఖలు పరిశీలిస్తున్నాయి.

**జల్ జీవన్ మిషన్ కుళాయి కనెక్షన్లు**

జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామాలన్నిటికీ మంచి నీటి కుళాయిని ఏర్పాటుచేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. 2019-2024 మధ్య అందించిన కనెక్షన్లలో కొళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో సమస్యలను గుర్తించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రకారం 29.79 లక్షల కుటుంబాలకు కొళాయి కనెక్షన్లు లేవు. అలాగే 2.27 లక్షల పంపులు పనిచేయడం లేదు. మరో 24 వేల కొళాయిలకు అవసరమైన నీటిని సరఫరా చేయడం లేదు. ఉపాధి పనుల్లో భాగంగా పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు నిర్మించుకోవడానికి వంద రోజుల పని దినాలు అదనంగా కల్పించాలని, ఉపాధి నిధులతో శ్మశాన వాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, ఆరోగ్య ఉపకేంద్రాలు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కరవు జిల్లాల్లో చేపట్టే ఉపాధి హామీ పనులకు రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90:10 దామాషా ప్రకారం కేటాయింపులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను అభ్యర్థించింది. పీఎం సడక్ యోజన, ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు, నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ రోడ్ల ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు నిర్మించాలని గుర్తిస్తే, వాటిలో 'పీఎం గ్రామీణ సడక్' యోజన కింద 413 రోడ్ల నిర్మాణానికి అనుమతి లభించింది. గ్రామీణ సడక్ యోజన-4 కింద గ్రామాల్లోని అంతర్గతదారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం పరిశీలిస్తోంది. ఆసియా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి బ్యాంకు(ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్-ఏఐఐబీ) రుణంతో చేపట్టిన గ్రామీణ రోడ్ల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు గడువును 2026 డిసెంబరు 31 వరకు పొడిగించే విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ పరిశీలిస్తోంది. పంచాయతీరాజ్ వ్యవస్థను సమ్మిళితం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్‌ఏ) కింద నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

**సౌర విద్యుత్ సదుపాయం**

విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంలో స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలనే ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించింది. సౌర విద్యుత్తును పూర్తిస్థాయిలో వినియోగించేందుకు

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహకారం సరిగా అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచిన నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు దక్కించుకున్నాయి. 'ఆరోగ్యకర' కేటగిరిలో చిత్తూరు జిల్లా ఐరాల మండలం బొమ్మసముద్రం, 'సంతృప్తికర తాగునీరు'లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం న్యాయంపూడి, 'పచ్చదనం-పరిశుభ్రత'లో అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం తగరంపూడి, 'సామాజిక భద్రత' కేటగిరీలో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల పంచాయతీకి ఈ అవార్డులు దక్కాయి.

## తికి పలు పథకాలు




అవసరమైన ప్రణాళికలను సత్వరం అమల్లోకి తెస్తోంది. రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విద్యుత్తు వినియోగ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు నిర్ణయించారు. ఈ గ్రామాల్లో వందశాతం సౌర విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ వినియోగించాలి.

కుప్పం నియోజకవర్గంలో వంద శాతం సౌర విద్యుత్తు పథకాన్ని అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. అక్కడ 50,314 ఇళ్లు సోలార్ విద్యుత్‌కు అనుకూలంగా ఉన్నాయి. 2,66,15,521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్‌టాప్ విద్యుదుత్పత్తికి అవకాశం ఉంది. కుప్పం రెస్కో ప్రాజెక్టుకు రూ.286 కోట్ల వ్యయం అవుతుంది. ఇందులో రూ.114 కోట్లను లబ్ధిదారులు రుణంగా పొందే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసి వాటికి సౌర విద్యుత్తును అందిస్తారు. దీనివల్ల 100 మెగావాట్లకు సుమారుగా రూ.349 కోట్ల నుంచి రూ.379 కోట్ల మేర ఆదా అవుతుంది. లక్ష యూనిట్లకు పైగా విద్యుదుత్పత్తి లక్ష్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు కోసం 2,186 ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించారు. 19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి రూ. 262.25 కోట్ల వ్యయం అవుతుంది. ఎన్టీపీసీ విద్యుత్తు వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ దీన్ని చేపట్టనున్నది. దీనికి ప్రభుత్వ గ్యారెంటీ ఇవ్వనుంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటులో పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తారు. వ్యవసాయ పంపుసెట్ల కోసం పీఎం కుసుమ్‌ను అమలు చేస్తారు.

**30 లక్షల ఇళ్లలో పీఎంఎస్జీఎంబీవై**

పీఎం సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజనలోకి కోటి గృహాలను తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లకు ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు రూ.50,000 ఖర్చు అవుతుండగా.. కేంద్రం రూ. 30,000 సబ్సిడీ ఇస్తోంది. అదే విధంగా 3 కిలోవాట్‌లకు పెట్టుబడి రూ.1.45 లక్షలకుగాను కేంద్రం రూ.78,000 సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్రంలో ఈ పథకానికి సమ్మతి తెలుపుతూ ఇప్పటి వరకూ 6,33,045 మంది గృహ విద్యుత్తు వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో పీఎం సూర్య ఘర్ పథకానికి 70,110 దరఖాస్తు చేసుకున్నారు. 4,961 గృహాలపై సోలార్ ప్యానల్స్ అమర్చడం పూర్తయింది.


**పల్లెలు... డిజిటల్!**

పంచాయతీల్లో ఇకపై డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు వేగంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందనున్నాయి. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు కావాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే చాలు రెండు, మూడు రోజుల్లోనే జారీ కానున్నాయి. ఆన్‌లైన్‌లోనే ఆస్తిపన్ను చెల్లించొచ్చు.. వ్యాపార లైసెన్సులు పొందొచ్చు. వీటికి సంబంధించి కార్యదర్శులకు డిజిటల్‌కీ అందుబాటులోకి రానుంది. దీంతో ఏ ధ్రువీకరణ పత్రం కావాలన్నా ఆన్ 'లైన్‌క్లియర్'గా ఉండనుంది. అన్ని పంచాయతీల్లో కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. పంచాయతీలు జారీచేసే వివిధ ధ్రువీకరణ పత్రాలకు నిరీక్షించాల్సిన అవసరంలేదు. సులభంగా సర్టిఫికెట్లు పొందేలా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కొత్తవిధానానికి శ్రీకారం చుట్టింది. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని కార్యదర్శులు పరిశీలించి డిజిటల్ సంతకాలు చేస్తారు. అనంతరం మీసేవ నుంచి సర్టిఫికెట్లు తీసుకునేలా చర్యలు చేపట్టారు.

పంచాయతీల ద్వారా జనన,మరణ ధ్రువీకరణ పత్రాలను మాన్యువల్ పద్ధతిలోనే జారీ చేస్తున్నారు. కొత్త విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే అందులో నమోదు చేసిన ఫోన్ నంబర్‌కి దరఖాస్తు సంఖ్య సందేశం వస్తుంది. పత్రం సిద్ధం కాగానే దరఖాస్తుదారుడి ఫోన్‌కు సమాచారం అందుతుంది.కొత్త విధానం అమల్లోకి రావడంతో పంచాయతీలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. రెండు, మూడ్రోజుల వ్యవధిలో సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ప్రపంచంలో ఎక్కడ, ఏమూల ఉన్నా సొంత ఊళ్లోని మన ఇంటికి ఏటా ఆస్తిపన్ను చెల్లించాలంటే ఇక పంచాయతీ వరకు వెళ్లనక్కర్లేదు. ఉన్నచోటు నుంచే నేరుగా ఆన్‌లైన్‌లో ఆస్తిపన్ను చెల్లించవచ్చు. జనవరి నుంచి స్వర్ణ పంచాయతీల్లో భాగంగా డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వ్యాపార లైసెన్సులు, భవన నిర్మాణ అనుమతులు, వివాహ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఇలా పలు సేవలను ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు. ఈమేరకు పంచాయతీల్లో పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) పరికరాలు సిద్ధం చేస్తున్నారు. వీటితో డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా బకాయిలు చెల్లించచ్చు. మరికొన్ని చోట్ల క్యూఆర్ కోడ్ ద్వారా పన్ను బకాయిలు వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తాలను ఆయా పంచాయతీల పీడీ ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.


**ఏపీకి నాలుగు జాతీయ అవార్డులు**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహకారం సరిగా అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచిన నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు దక్కించుకున్నాయి. 'ఆరోగ్యకర' కేటగిరిలో చిత్తూరు జిల్లా ఐరాల మండలం బొమ్మసముద్రం, 'సంతృప్తికర తాగునీరు'లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం న్యాయంపూడి, 'పచ్చదనం-పరిశుభ్రత'లో అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం తగరంపూడి, 'సామాజిక భద్రత' కేటగిరీలో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల పంచాయతీకి ఈ అవార్డులు దక్కాయి. డిసెంబర్ 11న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయా సర్పంచ్‌లకు మెమొంటో, రూ.కోటి నగదు బహూకరించారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

ఆధ్యాత్మికం





49

# శ్రీ కృష్ణుని ఉత్తమ నాయకత్వం నేటి నాయకులకు గమనార్హం

భగవద్గీతా ప్రబోధము బౌద్ధయుగానికి పూర్వం ఎన్నో యేండ్లకు ముందే జరిగినప్పటికీ దానికున్న మహోన్నత ప్రభావము, అత్యంత బహుళ ప్రచారము హిందూ దేశమున ఈనాటి వరకు ఈషణ్మాత్రం తగ్గలేదు. జీవన సంగ్రామ క్షేత్రమున క్లిష్ట సమస్యలను ఎదుర్కొనప్పుడెల్ల శోక సంవిగ్న మానసుడు, విషాద విహ్వలుడు, ధర్మ సమ్మూఢ చేతస్కుడైన భారతీయుడు భగవద్గీతా మాతృచరణాల చెంత చేరినంతనే తిరిగి ప్రతి బోధితుడై, వీతసందేహుడై 'బోధ సన్నాహ విరామయ స్థిర మనస్థితి'ని పొంది, కృతార్థుడు, ధృతాయుధుడు అవుతున్నాడు. భగవద్గీత సంస్కృత సాహిత్యంలోని 'పంచరత్నం'లలో, "ప్రస్థాన త్రయము"లో ప్రముఖ స్థానము కలది. భగవద్గీతను ఒక తత్త్వశాస్త్రం అనడం కంటె ఒక మత గ్రంథమనుట యుక్తము, అది బ్రహ్మవిద్య, యోగశాస్త్రము. హిందువులకున్న మతగ్రంథము లన్నింటిలో భగవద్గీత కట్టకడపటిది. దీనితర్వాత ఎన్ని గ్రంథాలు వచ్చినప్పటికీ, దీనికంటె పూర్వగ్రంథములేయగును. అందుచేతనే భగవద్గీతను అనుష్ఠాన గ్రంథం అంటారు. నారాయణుడే స్వయముగా పార్థునికి బోధించిన దీనిని పురాణముని వ్యాసభగవానుడు మహాభారత మధ్యమున గ్రంథస్థం చేశారు. అద్వైతామృతమును వర్షింపజేయుచున్న ఈ భగవద్గీత 'భవ ద్వేషిణి'అని, 'సమస్త వేదార్థసార సంగ్రహభూతి' అని, 'సమస్త పురుషార్థసిద్ధిద' అని వర్ణితమైనది. ఉపనిషత్తులు గోవులుగా, గోపాల నందనుడు దోగ్ధగా, పార్థుడు వత్సముగా, బుద్ధిమంతులగు పాఠకులు భోక్తలుగా, గీతామృతము దుగ్ధముగా పోలిక చెప్పారు.

గీతలో ఈ సమస్త దృశ్య జగత్తుకు ఆత్మయై వెలుగొందు శ్రీకృష్ణభగవానుడు ఉత్తమోత్తమమైన విశ్వమతాన్ని ప్రసాదించినాడు. ఉపనిషత్తులలోని మహా రహస్యములను వెలికిదీసి ఆకర్షణీయముగ, సులభముగ ప్రజలలో వ్యాప్తి గలిగించినాడు. ఆయన నిర్మించిన మతము శాశ్వతమై ప్రపంచంలోని అన్ని మతాలలో అగ్రస్థానమందడానికి ఈ మతమునగల వినిర్మల విశాల భావాలే కారణము. ఇట్టి గీతా శాస్త్రమును ప్రబోధించిన శ్రీకృష్ణభగవానుడు ఈ పవిత్ర భారతదేశమున ఐదువేల సంవత్సరముల పూర్వం అవతరించాడు. ప్రతి సంవత్సరం జన్మాష్టమి పర్వదినమున భారతీయులు అతి పవిత్రం, చిరస్మరణీయమైన శ్రీకృష్ణావతారం ఘట్టాన్ని స్మరించి పునీతులవుతున్నారు. హిందువులంతా ఈ పరమపావన పర్వదినమునాడు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుని యలౌకికావతారగుణకీర్తనం చేసి తమ హృదాయాలను అతి పవిత్రాలు చేసు కుంటున్నారు. ప్రస్తుత అధోగతిలో నిరాశా నిస్పృహలతో గూడియున్న మహాభయంకర అంధకారంలో శ్రీకృష్ణమూర్తి దివ్యజ్యోతిని మనసారా తనివి తీర ధ్యానపూర్ణమగు దృష్టితో చూచి తిరిగి కర్తవ్యపరాయణత్వమును సంపా దించుకొనవలసిన బాధ్యత భారతీయులు అందరిపై ఉన్నది. ప్రత్యేకంగా నీ కాలమున విపద్దావానలముచే దగ్ధమవుతున్న భారతభూమి మేఘశ్యాముని అమృతవర్షమునకై ఎదురుతెన్నులు చూచుచున్నది. అనేకులగు దుశ్శాసనులు, కంసులతో అవమానాలకు, చిత్రహింసలకు గురి అవుతూ,అతిహీనం దుస్సహ స్థితిలో ఉన్న భారతమాత తనను రక్షింపచాలంటూ నేడు దీనస్థితలో వేడుకొనుచున్నది. ఈ స్థితిలో శ్రీకృష్ణుని గీతోపదేశం నుంచి అందునూ ముఖ్యముగా శ్రీకృష్ణుని స్వీయచరిత్ర నుంచి మనం గ్రహించి అనుసరింపవలసిన విధానములను గూర్చి విచారించుట అవశ్యకము. ఒక జాతి ఉన్నతికి ఉ త్తమమగు ఆదర్శనమే పట్టు గొమ్మ. అందునను అథఃపతనములో ఉన్న జాతి అభివృద్ధి చెందాలంటే ఉన్నత ధర్మమే ఆధారం. హిందువులరకు ఆదర్శములకు కొదువ లేదు. ఒకదానిని మించి మరియొకటి, ఇట్ల నేకములైన మహత్త్వపూర్ణములైన ఆదర్శములు మనకున్నవి.

**– డి.చంద్రమౌళి, జాగృతి, 14.12.1964**



మన ఋషులు

# సామవేద ప్రతిష్ఠాపక మౌని జైమిని

జైమిని మహర్షి వేదవ్యాసుడి ప్రథమ శిష్యు లలో ఒకరు. అనంతములైన వేదాలను వ్యాస భగ వానుడు నాలుగుగా విభజించి సామవేదం సంరక్షణ, ప్రచార బాధ్యతను జైమినికి అప్పగించాడు. రుగ్వేద, యజుర్వేద, అధర్వణ వేదాలను వరసగా పైలుడు, వైశంపాయనుడు, సుమంతుడికి అప్పగించారు. జైమిని స్వీకరించిన సామవేదం భారత సంగీత శాస్త్రా నికి మూలంగా చెబుతారు. అందులోని మంత్రాలు దేవతల గుణగుణాలను వర్ణిస్తూ, వారిని స్తుతిస్తూ శాంతి సౌభాగ్యాలను ప్రసాదిస్తాయన్నది పెద్దల మాట. జైమిని సామవేదాన్ని విస్తృతంగా ప్రచారంచేసి, వారసత్వంగా కుమారుడు సుమంతుడికి అంద చేశాడు. మనవడు సుకర్ముడు ఆ వేదాన్ని వేయి శాఖ లుగా విభజించాడని, అయితే నేడు కేవలం రెండు శాఖలున్నాయని చరిత్ర చెబుతోంది. జైమిని ముని ఈ వేదాన్ని భాద్రపద శుద్ధ ద్వితీయ నాడు సంకలనం చేసినందున దీనిని 'సామవేదీయ భాద్రపదాయ' అంటారు.

వ్యాసుడు జ్ఞానాన్ని, జైమిని ఆచారాల గురించి నొక్కి చెప్పారు. వారు గురుశిష్యులైనప్పటికీ కొన్ని సార్లు, కొన్ని అంశాలలో పరస్పరం ఏకీభవించు

# హిందూధర్మ పరిరక్షణ సాధనలో మహా పురుషులు ఎందరో...!!

49




ప్రాచీన కాలం నుండి భారతదేశం లోక కల్యాణానికి పాటు పడుతూనే వచ్చినది. ఆ కార్యాన్ని సాధించుటకు పరమేశ్వరుని ఆశీర్వాదాన్ని కోరుతూ, త్యాగమయ జీవితాన్ని గడుపుతూ వచ్చినది. భగవద్భక్తి, త్యాగనిరతి హిందూజాతి స్వభావమని చెప్పవచ్చు. వీటిని నాశనం చేయడానికి స్వార్థపరులైన దుష్టశక్తులెన్నో ఈ దేశంపైన దండయాత్ర సాగించి నవి. వాటిని ఎదుర్కొనుటకు హిందూజాతి సాత్విక శక్తిని కూడా సంపాదించినది. ఆ శక్తిముందర దుష్ట శక్తుల ఆట సాగలేదు. అవి మోకరిల్లినవి. హిందూ జాతి తన సాధనలో నిమగ్నమై ఉంటూ ప్రపంచం. చేసిన అపచారాలను క్షమిస్తూ ముందుకు సాగింది.

ఈ దివ్యసాధనలో అనేకమంది మహాపురుషులు అవతరించారు. వారిలో భగవాన్ బుద్ధుడు ఒకరు. బుద్ధుడు జాతిని అహింసామార్గంలో నడిపించే ఉద్దేశ్యంతో తాను సన్యాసదీక్ష స్వీకరించి "అహింసా పరమోధర్మః" అనే మంత్రాన్ని బోధిస్తూ స్వదేశంలోని రాజవంశీయులందరికీ సన్యాస దీక్ష ఇచ్చి వారిని తన అనుయాయులుగా మార్చినారు. విదేశాలకు కూడ బౌద్ధ భిక్షువులను పంపించి బౌద్ధమతప్రచారం ప్రారంభించారు. అహింసా మతప్రచారకులు ప్రపంచ మంతటా వ్యాపించారు. వారు ప్రపంచ ప్రజలకు స్నేహాన్ని, ప్రేమను, త్యాగాన్ని బోధించారు. కాని దుష్టశక్తులు దీనిని దురుపయోగం చేసుకోవ డానికి ప్రారంభించి హిందూ దేశంపై దండయాత్రలు సాగించినవి. ఈ దేశంలోని రాజులు బుద్ధుని ప్రభావంచేత శత్రువులను విసర్జించినందు వల్లనే... **"నకాంక్షే విజయం కృష్ణా నచరాజ్యం సుఖానిచ కింనో రాజ్యేన గోవింద కింభోగైర్జునితేనవ"** అంటూ చేతులు కట్టుకొని మానవులందరూ ఒకటేనంటూ, వారిని సంహరిస్తే పాపం వస్తుందంటూ నీతిని బోధించడం ప్రారంభించారు. ఇది మోహవశాత్తు వారిలో కలిగిన అజ్ఞానమే తప్పమరేమీ కాదు. లోకానికి మంచి విషయాన్ని బోధించిన హిందు వులపై ప్రపంచ ప్రజలు దురాక్రమణలు ఎందుకు చేసారు? ప్రశ్న వస్తుంది. ఈ ప్రశ్నకు ఒక చిన్న కథ ద్వారా సమాధానం చెప్పవచ్చు.

ఒక అడవిలో విశాలమైన పెద్ద చెట్టు ఉండేది. ఆ చెట్టుపైన అనేక పక్షులతోపాటు కొన్ని కోతులు కూడా నివసిస్తూ ఉండినవి. పక్షులు చక్కగా గూడు కట్టుకొని జీవిస్తూ ఉంటే కోతులు వానలో తడుస్తూ, చలిలో వణకుతూ ఎండలో మాడిపోతూ జీవిస్తూ ఉన్నాయి. ఈ దుస్థితిని చూసి జాలి కలిగిన పక్షులు కోతులకు, కూడా మీరూ చక్కగా గూడుకట్టుకొని లక్షణంగా, భద్రమైన జీవితాన్ని గడపవచ్చునని బోధించినవి. నీతి చెప్పిన పక్షులపైన దుష్టస్వభావం గల కోతులు దాడిచేసి, పక్షులను నానా హింసల పాలు చేసినాయి. ఎలాంటి తప్పు చేయని పక్షులను కోతులు ఎలా పీడించినవో అలాగే దుష్టశక్తులు హిందూ జాతిపైన దురాక్రమణ సాగించి, నానా హింసలు పెట్టి శాంతి మార్గాన్ని అనుసరిస్తూ అహింసా పరమోధర్మః అనే మంత్రాన్ని పఠిస్తున్న వారిని జయించి తమ రాజ్యా లను స్థాపించుకొన్నారు. ఈ దురాక్రమణ కారులు బౌద్ధమత ముసుగులో బౌద్ధ సన్యాసులను మోసం చేస్తూ, హిందు దేశవాసులపైన దాడి జరుపుతూ వారిలో మతమౌఢ్యాన్ని పెంచి 'బుద్ధం శరణం గచ్ఛామి' అంటూ తమ రాజ్య విస్తరణను కొనసాగిం చారు. మతోన్మాదులైన బౌద్ధులు శత్రు విచక్షణా బుద్ధి రహితులై స్వదేశ బాంధవులకన్నా బౌద్ధులుగా వచ్చిన శత్రువులను మిత్రులుగా భావించారు.

ఈ పరిస్థితిలో 'క్లైబ్యం మాస్మ గమపార్థ" అంటూ బోధించి జాతిలోని జాఢ్యాన్ని తొలగించి, మంద లించి నిలబెట్ట వలసిన అవసరం ఉండినది. దేశంలో హిందూత్వాన్ని రక్షించుకొనే ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి.

శ్రీ గౌడ పాదాచార్యులు, శ్రీ గోవింద భగవత్పాదులు, శ్రీ కుమారిభట్టులు, శ్రీ మండన మిత్రులు మొదలగువారు ఒక విధమైన ప్రయత్నం సాగిస్తూ ఉంటే, శైవులు – శాక్తులు– జైనులు తదితర విభిన్న మతాలవారు వారి వారి పద్ధతిలో బౌద్ధులనెదుర్కొనే ప్రయత్నాలు సాగిస్తూ వచ్చినారు. వీరందరూ విడివిడిగా సమర్థులే. కానీ ఎవరికీవారే యమునాతీరే అన్నట్లు మతో న్మాదులుగా, ఛాందసు లుగా, నేను పట్టిన కుందేటికి మూడేకాళ్ల అన్నట్లు ఎవరివాదాన్ని వారు సమర్థించుకొంటూ ఉండినారు.

**– కె.కృష్ణాజి, జాగృతి, 27 ఏప్రిల్ 87**

---


కుంటారు, విభేదిస్తారు. ఒకరికొకరు వ్యతిరేకతను ప్రదర్శిస్తారు.

కర్మకాండను ప్రతిపాదించిన జైమిని మహర్షి ఈశ్వరుడిని ప్రతిపాదించలేదు. 'ఈశ్వరు డన్నవాడు లేడు. వేదములున్నవి. కర్మలున్నవి...' అన్నది ఆయన అభిమతం. ఆయనకు తొలి నుంచి కొన్ని ధర్మ సందేహాలు ఉన్నాయి. వాటి నివృత్తి కోసం త్రికాలవేది మార్కండేయ మహర్షిని సందర్శించి మనసులోని మాట చెప్పాడు. 'నా అనుష్ఠానానికి వేళయింది. మరునాటి నుంచి క్రతువులో ఉంటాను. నీ సందేహ నివృత్తికి ప్రస్తుతానికి సమయం లేదు. కనుక, వింధ్యపర్వత ప్రాంతంలో మనుష్య భాష తెలిసిన నాలుగు పక్షులు (పింగాక్షుడు, విరాటుడు, వృత్రుడు, సుముఖుడు) నీ ప్రశ్నలకు సమాధానాలు చెబుతాయి' అని సూచించాడు. తాను యజ్ఞ యాగాదులలో నిమగ్నమై ఉండడంతో ఆ పక్షుల శాప విమోచనానికి జైమినిని అక్కడికి పంపడంకూడా కారణం కావచ్చు. సుకృశుడు అనే మునికుమారులు నలుగురు, తండ్రి శాపం కారణంగా పక్షులుగా మారారు. అయితే, భీష్ముడు అంపశయ్యపై నుంచి పాండవాగ్రజుడికి వివరించే ధర్మసూక్ష్మాలను విని, ఇతరులకు బోధించినప్పుడు శాప విముక్తులవుతారని ఆ ముని తరణోపాయం చెప్పినట్లు మార్కండేయ పురాణం పేర్కొంటోంది. అలా పక్షులరూపంలో ఉన్న సుకృశముని సుతులు శాపవిముక్తి పొందారు. జైమిని రాసిన భారతానికి 'జైమినిభారతం' అని పేరు. కురుక్షేత్ర యుద్ధం తరువాత ధర్మరాజు నిర్వహించిన అశ్వమేధ యాగం, ఆ యాగాశ్వం దేశం నలుమూల సంచ రించేవేళ కృష్ణార్జునులు దానిని యాగ పరి సమాప్తి పరిరక్షించడం తదితర విశేషాలను పొందు పరిచారు.

**– రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి



**It is the coward and the fool who says, "This is fate"- so says the Sanskrit Proverb. But it is the strong man who stands up and says "I will make my fate."**


నుదుటిరాత యనుచు నుడువ లాభమ్మేమి
పిరికిపందవలెను ప్రేలుటేమి
తననుతాను నమ్ము ధైర్యవంతుడెపుడు
వినుడి స్వామిసద్వివేకవాణి!!



బండిరాజుల శంకర్

# తూర్పు-పడమర





6

బహుశా నేను చదివిన పుస్తకాల వల్ల కావచ్చు. అయినా నా ఆలోచనలు పెద్దవాళ్లలా కాదు. నేనెప్పుడు గాల్లో ఎగరకుండా కిందే ఉండి వాస్తవంగా ఆలోచిస్తాను.అందుకే విభిన్నంగా ఉండొచ్చు" అన్నాను సాలోచనగా... ఏమో బాబూ! ఒక్కొక్కప్పుడు నీ మాటలు వింటుంటే భయం వేస్తుంటుంది... నిదానంగా ఆలోచిస్తే అవన్నీ నిజాలనిపిస్తుంటాయి. అయినా నేను అనవసరంగా కంప్యూటర్స్‌లో చేరాననిపిస్తోంది. హాయిగా ఏ బీయస్సీలో చేరితే మన ఊరి పరిసరాల్లోనే టీచరుగా కాలం గడిచిపోయేది.. అంది కళ్లు తిప్పుతూ.


‘మీ నాన్న నిన్ను అమెరికాలో పెద్ద ఇంజనీరుగా చూద్దామనుకుంటుంటే నువ్వేంటి పల్లెటూరి దానిలా టీచరు అంటున్నావు. మీ నాన్న వింటే నిన్నేం చేస్తాడో తెలుసా?’ అన్నాను నవ్వుతూ...

‘‘నేను పల్లెటూరి దాన్నేగా! ఏం నువ్వు ఆలోచించగా లేంది నేను నీలా ఆలోచిస్తే తప్పా?” అంది తనూ నవ్వుతూ...

“మనం తల్లితండ్రుల కోర్కెలను తీర్చాలి సమీరా. మీ నాన్న నిన్ను అమెరికా పంపాలనీ కలలు కంటున్నాడు. నీకాయన కలలని నిజం చేసే బాధ్యత లేదా చెప్పు” అన్నాను.

‘‘ఏమో బాబూ! ఏం జరుగుతుందో.. తలుచుకుంటేనే భయం వేస్తోంది” అంది సమీరా చెట్ల వైపు చూస్తూ .

అలా మాట్లాడుకుంటూ ఇద్దరం చాలా దూరం వచ్చేశాం. రానురాను అడవి దట్టంగా కనిపిస్తోంది.



గన్నవరపు నరసింహమూర్తి

దారి కూడా ఇరుగ్గా ఉంది.ఆకాశాన్నంటే సిల్వర్ ఓక్ చెట్లు.. వాటి చుట్టూ పొదలు, తీగలు.. దూరంగా నుంచి జంతువుల అరుపులు... పక్షుల కిలకిలా రావాలతో పోటీపడుతూ జుగల్బందీని తలపిస్తున్నాయి.

***“పచ్చటి, పొదలు***
***ఎర్రటి లతలు,***
***రంగుల పిట్టల కీరవాణి రావాలు***
***పచ్చటి చిలకల ముద్దుల పలుకులు***
***తెల్లటి గువ్వల***
***కువకువ అరుపులు’***
***“నల్ల కోయిళ్ల కుహు కుహులు***
***వీచే చల్లని మలయ సమీరాలు***
***పులకించి పోతున్న వంశీ, సమీరలు”***

అన్న కవితను నేను చదివితే

“అడవిని బాగా వర్ణించావు వంశీ... కానీ మధ్యలో మన పేర్లెందుకు చెప్పు” అని నన్ను మెచ్చుకుంది సమీర...

అలా కొద్దిసేపు అడవంతా తిరిగి రోడ్డు దగ్గరకి అందరం చేరుకున్నాము... ఆ తరువాత అదే టాక్సీలో విశాఖ బయలుదేరాము.

* * *

పుష్యం వచ్చి సంక్రాంతిని తెచ్చింది. అప్పటి దాకా మేమెవ్వరం మా ఊళ్లు వెళ్లలేదు. సంక్రాంతికి పది రోజుల శలవులు ఇవ్వడంతో మేము ఐదుగురం ప్యాసింజెర్లో మా ఊళ్లకు బయలు దేరాము. మా అందరివీ బొబ్బిలి చుట్టుపక్కల పల్లెలు కావడంతో ప్యాసింజర్ ఎక్కాము. 9 గంటలకు విశాఖలో బయలుదేరిన ప్యాసింజర్ 11 కి బొబ్బిలి చేరింది.

అక్కడినుంచి ఆటోల్లో బయలుదేరాము. నేను సమీరా ఒకే ఆటో ఎక్కాము . వాళ్ళ ముగ్గురు ఇంకో ఆటోల్లో వెళ్లిపోయారు. బొబ్బిలికి మా పూరు 15 కిలో మీటర్లు.

పది నిమిషాల తరువాత ఆటో పచ్చటి పొలాల



బాట పట్టింది. పూర్వం రోడ్డు మీద సైకిళ్లు ఎక్కువగా కనిపించేవి. కానీ ఇప్పుడు మారిపోయింది. ఆటోలు,కార్లు, బైకులు,అప్పుడప్పుడు బస్సులు.రిక్షాలు పూర్తిగా కనుమరుగ య్యాయి..

పొలాల్లో కూలీలు కనిపించటం లేదు..ఎక్కడ చూసినా ట్రాక్టర్లు, బోరింగులు, పైపులతో పొలాల్లోకి నీళ్లు..ఎక్కడ చూసినా విద్యుత్ స్తంభాలు ..

గ్రామీణ భారతం ఆధునికతను సంతరించు కోవడం కనిపిస్తోంది..

సమీర ఆనందంగా ప్రకృతిని గమనిస్తోంది. రోడ్డు కిరువైపులా పచ్చటి పంట చేలు..

ఆకు పచ్చటి పంట చేల మీద తెల్లటి కొంగలు ఎగురుతూ కనిపిస్తున్నాయి. దూరంగా నీలాకాశం పంట చేలు కలుస్తున్న క్షితిజ రేఖ.కనుచూపు మేరంతా కంటికి నీలి, ఆకుపచ్చల వర్ణ మిశ్రమం. మధ్యలో తెల్లటి చుక్కల్లా కొంగలు. ఆ దృశ్యాన్ని చూస్తుంటే ఒక, పికాసో, బాపుల వర్ణ చిత్రాలు గుర్తుకొస్తున్నాయి.

“సమీరా! ఏమిటి చూస్తున్నావు?” అనీ అడిగాను.

“వంశీ! ప్రకృతి ఎంతో అందంగా ఉంది. ఇలాంటి దృశ్యాలు పల్లెల్లోనే చూడగలం.. పట్నాల్లో అన్నీ రణగణ ధ్వనులు. ఆ ఉక్కిరి బిక్కిరి వాతావరణం నాకు నచ్చదు. అన్నట్లు నీకో విషయం చెప్పాలి..ఇంక రేపట్నుంచీ నీతో మాట్లాడటం కుదరదు”...అంది సమీర...

“మీనాన్నకెందుకో నా మీద అంత కోపం. అయినా మనం ఇంటర్లో చేరినప్పట్నుంచే మాట్లాడు కుంటున్నాము. మీ నాన్నకెందుకో మొదట్నుంచీ మా న్నాన్నంటే ఇష్టం లేదు. ఏదో మనసులో పెట్టుకొనీ చెల్లెలు కుటుంబాన్ని పక్కన పెట్టేడు.మా అమ్మ ఎప్పుడూ మీ నాన్న చేసిన పనిని తల్చుకొని బాధపడు తుంటుంది”... అన్నాను...

నా మాటలకు సమీర మౌనం దాల్చింది...

“ఇది వరకు వేరు వంశీ! ఇప్పుడు నాకు నువ్వు తప్ప ఎవ్వరూ స్నేహితులు లేరు. ప్రతీ విషయాన్ని నీతో పంచుకోవాలనుంటుంది. ఎందుకో అలా అలవాటైపోయింది... అందుకే ఈ బాధ” అంది.

“నాకూ అలాగే అనిపిస్తుంది సమీరా... కానీ మన కుటుంబాల వైరం మనకు అడ్డుగా నిలుస్తోంది” అంటూ పొలాల వైపు చూడసాగేను.

ఆటో వేగంగా వెళుతోంది... మళ్లీ ప్రకృతిని ఆస్వాదించసాగేను. దూరంగా పొలాలను చూస్తుంటే శ్రీశ్రీ ‘పొలాలనన్నీ, హలాల దున్నీ’ అన్న గేయం గుర్తుకు వచ్చింది. చుట్టూ పొలాలు ,పచ్చటి ప్రకృతి , దూరంగా పల్లెలు ..ఈ ప్రకృతిని చూస్తుంటే నాలో కవితావేశం పొంగుకొస్తోంది..

***“ఏటి అలల మిలమిలలు***
***పైరగాలి గలగలలు***
***ఎలమావి తోటలు***
***వరిచేల పంటలతో***
***ఆకృతి దాల్చింది మా వూరై***
***కొండల్లో ఊరికి***
***లోయల్లో దుమికి***
***పాయపాయలై***
***పంటసీమ దారులై***
***సిరులు పండించె మా ఏరై***
***పాలపిట్టలు***
***గువ్వల జంటలు***
***ఊరపిచికలు***
***పైరు చేల కోతలు***
***పల్లె పడుచుల పాటలు***
***బంతిపూల ఆటలతో***
***వచ్చింది సంక్రాంతి పండుగై”*** అపి కవితని ఆశు వుగా చదివాను.

“చాలా బాగుంది వంశీ! కవిత్వం అద్భుతంగా ఉంది... కొన్నాళ్లకు నువ్వు ఇంజనీరు కంటే కవిగా మారిపోతావేంటో” అంది నవ్వుతూ...

ఇలా మాట్లాడుకుంటున్న సమయంలో ఆటో మా ఊళ్లోకి ప్రవేశించింది.

నేను ఊరి ముందరే ఆటో దిగిపోయి మా ఇంటికి నడుచుకుంటూ పెరట్లోంచి వెళితే ఆటోలో ఇంటికి వెళ్లిపోయింది సమీర. మేమిద్దరం కలిసి వెళితే మా మావ చూస్తాడనీ సమీర భయం....

✻ ✻ ✻

సంక్రాంతి శోభ మా పల్లెలో ప్రవేశించింది. పూర్వంలా మా ఊరు లేదు. నా చిన్నప్పుడు సంక్రాంతి అంటే సంబరం... ఓ గొప్ప పండుగ.ఊరంతా సందడిగా ఉండేది. నెలాళ్ల ముందర నెలగంటు పెట్టేవారు. అంటే ఆ రోజుకి సంక్రాంతి నెల రోజులుంటుంది. అప్పట్నుంచీ ఊళ్లో చైతన్యం ప్రవేశించేది .తెల్లవారక ముందే ప్రత్యూషంలో ఇంటి ముందర రంగవల్లులు. ముఖ్యంగా పెళ్లి కాని అమ్మాయిలు వేసే రథం ముగ్గులు... తెల్లవారి లేచి మేమంతా ఆ ముగ్గుల్ని కన్నార్పకుండా చూసేవాళ్లం. సైకిళ్ల మీద బట్టలమ్మే వాళ్లు వచ్చే వాళ్లు. వారిని ఎవరైనా ఇంటికి పిలిస్తే మేమంతా అక్కడికి వెళ్లి మాకు ఏ బట్టలు బాగుంటాయో చూసేవాళ్లం. ప్రత్యూషపు వేళ హరిదాసులు తుంబురా మీటుకుంటూ ఇంటింటికీ వచ్చే వాళ్లు.

మా అమ్మ అతని పాత్రలో బియ్యం వేస్తే అతను దీవిస్తూ వెళ్లడం నాకింకా కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. మేమంతా ఉదయాన్నే ఏటి ఒడ్డున వాలీబాల్ ఆడి ఏట్లో స్నానం చేసి ఇంటికి వచ్చేసరికి అమ్మ ఇచ్చే నెయ్యి వేసిన వేడి వేడి ఉప్మా కమ్మగా ఉండేది.

ధనుర్మాసంలో ఇంటి ముందర ఇంటి చూరుకు వరి కుంకుల్ని వేలాడ దీసేవాడు నాన్న. ఆ కంకులకున్న ధాన్యాన్ని తినడానికి ఎన్నో పిచ్చుకలు కిచ కిచ మంటూ వచ్చేది. ఏ పొలంలో చూసినా వరి ధాన్యపు కుప్పలు.హేమంతంలో రావడంతోనే పల్లెలన్నీ కళకళలాడేవి. ప్రత్యూషలో తెల్లటి దుప్పటి కప్పుకున్నట్లు మంచు పల్లెని కప్పేసేది. ఆకుపచ్చటి వృక్షాల దళాలన్నీ నీహారికా బిందువులతో నిండిపోయేవి. తెల్లవారి ఏటికెళితే అమాయకంగా పారే ఏరు చలికి వణికిపోతూ జాలిగా చూస్తున్నట్లు కనిపించేది.

**(సశేషం)**

బాంగ్లాదేశ్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు భారత్‌లో అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఇస్లామిక్ అతివాదులు, తీవ్రవాదులు తెగబడి హిందువులపై జరుపుతున్న హింస, ఆలయాల విధ్వంసం పట్ల మానవ హక్కుల కార్యకర్తలుగా చెప్పుకునే వారు, ఉదారవాదులు, వామపక్షవాదుల కళ్లకు కనిపించకపోవడం సర్వసాధారణమే అయినా, అక్కడి వ్యవహారాల్లో జోక్యం చేసుకుని, ఏదో ఒకటి చేయమంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకునే యత్నం చేయడం ఒక విషాదం. ఒకనాటి భారతీయ భూభాగమే అయిన బాంగ్లాదేశ్‌లోని హిందువుల కోసం భారత ప్రభుత్వం ఏమీ చేయడం లేదా? లేదనుకుంటున్నవారు తప్పులో కాలువేసినట్టే. భారత ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా, ఆచితూచి అడుగులు వేస్తూ, బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఇరుకున్న పెడుతున్న వైనం దాని భౌగోళిక రాజకీయ చాతుర్యానికి అద్దం పడుతుంది. మయన్మార్‌లో తెరవాడ బౌద్ధులు, హిందూత్వకు దగ్గరగా ఉండే ఇతర తెగలతో కూడిన అరకన్ సైన్యాన్ని ప్రోత్సహించి, బాంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఇబ్బందులకు గురి చేయడమే కాదు, మన దేశంలో రోహింగ్యాలను అక్రమంగా రవాణా చేసే రాకెట్లపై ఉక్కుపాదం మోపి, వారిని వెనక్కి పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా, మయన్మార్‌లో అరకన్ సైన్యం బాంగ్లాతో సరిహద్దులను మూసివేయమని ఆదేశించిన క్రమంలో బాంగ్లా పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారింది. జల రవాణా కూడా మూసుకుపోతే, పాక్ నుంచి వచ్చే సరుకు కూడా రాక, అక్కడి సామాన్యులు విలవిలలాడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.




# బాంగ్లా మంచి

విభజన తదనంతరం పాకిస్తాన్‌లో భాగమైన బాంగ్లాదేశ్ పాక్ అహంకారాన్ని, అత్యాచారాలను భరించలేక, తిరగబడి మన సహాయ సహకారాలతోనే 1971లో ఒక ప్రత్యేక దేశంగా ఏర్పడింది. కాగా, ఒకనాడు తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న ఆ ప్రాంతంపై పాకిస్తాన్ పట్టు, ప్రభావం ఏమీ తగ్గ లేదు. విడిపోయినప్పటికీ, పాకిస్తాన్ పరోక్ష మద్దతు కలిగిన జమాత్ ఎ ఇస్లామీ వంటి సంస్థలు భారత వ్యతిరేక, హిందూ వ్యతిరేక అజెండాను విజయవంతంగా అమలు చేయగలిగాయన్న విషయం తాజా పరిణామాలతో అర్థమవుతుంది. ముఖ్యంగా, ముస్లింలుగా తాము గోమాంసం తినడం తప్పనిసరి అని, కనుక దానిని అందించని హిందూ హోటళ్లను మూసివేయాలంటూ అక్కడ డిమాండ్లు పెరుగుతున్నాయి. అణువణువునా హిందూ ద్వేషంతో కొట్టుకుపోతున్న బాంగ్లాదేశీ ముస్లిం అతివాదులకు, తీవ్రవాదులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందనే భారత ప్రభుత్వం అక్రమ వలసదారులను ఏరివేసే చర్యలను ప్రారంభించింది.

విద్యార్థి అసంతృప్తి ఉద్యమం పేరుతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనాను దేశం నుంచి తరిమివేసి జమాత్ ఎ ఇస్లామీ వంటి సంస్థలు అక్కడి మైనార్టీలపై (ప్రధానంగా హిందువులు) పాల్పడుతున్న అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రధాన సలహాదారు నోబెల్‌శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనిస్ మైనార్టీలపై హింస జరగడం లేదని, అదంతా దుష్ప్రచారమంటూ తన ఇస్లామిక్ అతివాద అసలు స్వరూపాన్ని బయటపెట్టుకున్నాడు. ఏ శాంతి స్థాపించాడని ఆయనకు ఆ బహుమతిని ఇచ్చారో, ఆ ఇచ్చిన వారికే తెలియాలి. ఈ క్రమంలో, ఒకవైపు తమ దేశంలోని మైనార్టీలపై హింసకు పాల్పడుతూ, మరొకవైపు అక్రమంగా రోహింగ్యా ముస్లింలను భారత్‌కు పంపడం వెనుక పెద్ద కుట్రే ఉందని అనిపించకమానదు. తాజాగా అస్సాం, ఢిల్లీ ప్రభుత్వాలు సహా అనేక రాష్ట్రాలలో గల రోహింగ్యా ముస్లింలను గుర్తించి ఏరి వేసేందుకు చర్యలు ప్రారంభం కావడమూ–'నిజమే హిందువులపై హింస జరుగుతోంది, కానీ ఆ ఘటనలు 88 మాత్రమే, అందులో 70మంది నిందితులను అరెస్టు చేశా'మంటూ బాంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడడం కాకతాళీ యమేనా?

**కోట్లలో అక్రమ వలసదారులు?**

రోహింగ్యా ముస్లింలు అక్రమ వలసలకు పాల్పడుతూ భారత దేశాన్ని లోపలి నుంచి ఆర్థికంగా, సామాజికంగా డొల్ల చేస్తూ, ఇస్లామీకరిస్తున్న వైనం అత్యంత ప్రమాదకరంగా మారింది. అతివాద ఇస్లామ్‌తో ప్రభావితమైన రోహింగ్యాలు, సాయుధంగా భారత్‌లోకి ప్రవేశించడం, హరియాణాలలోని నూహ్ వంటి ప్రాంతాలలో అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడడం ప్రభుత్వానికి కూడా తలనొప్పిగా మారుతోంది. వీరి సంఖ్య 2004లో 1.2 కోట్లంటూ నాటి యూపిఎ ప్రభుత్వంలోని మంత్రి పార్లమెంటులో ప్రకటించినా, అనంతరకాలంలో ఇవన్నీ విశ్వసనీయ అంచనాలు కావంటూ తన ప్రకటనను ఉపసంహరించుకుంది. కాగా, 2016లో ఎన్డీయే ప్రభుత్వం రాజ్యసభలో ఇచ్చిన సమాచారం మేరకు రెండు కోట్లమంది బాంగ్లాదేశీ రోహింగ్యాలు అక్రమంగా భారత్‌లోని వివిధ రాష్ట్రాలలో నివసిస్తున్నారు. అయితే, ఆ సమయంలో కేంద్రమంత్రి రిజిజూ ఇచ్చిన సమాధానంలో ఆ రెండు కోట్ల బాంగ్లాదేశీ అక్రమ వలసదారులను వారి దేశానికి తిప్పి పంపేందుకు నిర్దిష్ట ప్రభుత్వ వ్యూహం కనిపించలేదు. వాస్తవానికి, ఇటువంటివారిని పంపడమనేది నిరంతర ప్రక్రియగా సాగుతుంది. కాగా వారిని గుర్తించి, అదుపులోకి తీసుకుని వారి దేశాలకు పంపే అధికారాన్ని ఫారినర్స్ యాక్ట్ 1946లోని సెక్షన్ 3(2) (సి) కింద రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్రపాలిత ప్రాంతాలకు అప్పగించారని ఆయన చెప్పారు. అది నాడు చేసిన పొరపాటులా నేడు తేలుతోంది. ఎందుకంటే, ఢిల్లీలో అర్వింద్ కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్‌లో మమత బెనర్జీ వంటి ముఖ్య మంత్రులు, అటు వంటివారు వేసే ఓట్లతో వచ్చే అధికారానికి కక్కుర్తిపడి, వారిపై చర్య తీసుకోకపోవడంతో సమస్య పెరిగింది. అయితే, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాత్రం ఈ సమస్యను ఉక్కుపాదంతో అణచివేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఆయన అక్రమవలసదారులు ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకుని, ఇస్లామీకరణకు పాల్పడుతూ స్థానిక సంస్కృతులను ధ్వంసం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి జార్ఖండ్ ఎన్నికల సమయంలో కూడా ఆయన అక్కడి గిరిజనులను, సాధారణ ప్రజలను ఇస్లాం మతాంతరీకరణల



# హిందువులకు రోజులు?

గురించి హెచ్చరించారు. సరిహద్దు రాష్ట్రమైన జార్ఖండ్‌లోకి బాంగ్లాదేశీ అక్రమవలసదారులు ప్రవేశించి, గిరిజన మహిళలను వివాహంచేసుకుని, వారిని మతాంతరీకరించి అక్కడే స్థిరపడి, ఇస్లామ్ జనాభాను అపరిమితంగా పెంచేస్తున్నారు.

**ఒక్క ఢిల్లీలోనే పెద్ద నెట్‌వర్క్ గుర్తింపు**

ఇటీవలే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు ఢిల్లీ పోలీసులు అక్రమవలసదారులను, వారికి తోడ్పడుతున్న సిండికేట్లను గుర్తించేందుకు ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వారు కొందరు అక్రమంగా వలస వచ్చిన బాంగ్లాదేశీ రోహింగ్యాలను గుర్తించారు. దీనితో పాటుగా, 12 మంది బాంగ్లాదేశీయులతో సహా 19 మంది విదేశీయులను, భారతదేశ వ్యాప్తంగా బహుళ నకిలీ పాస్ పోర్టులు తయారు చేస్తున్న సిండికేట్లకు చెందిన 23మంది ఏజెంట్లను అరెస్టు చేశారు. ఫోర్జరీ పత్రాలను ఉపయోగించి భారతీయ పాస్‌పోర్టులను అక్రమంగా పొందేందుకు బాంగ్లాదేశ్, భారత్‌ల మధ్య కట్టుదిట్టంగా లేని సరిహద్దులను ఈ క్రిమినల్ నెట్‌వర్క్‌లు దుర్వినియోగం చేస్తున్నాయి. దీనితో అటు భద్రతకు ఇటు ఇమ్మిగ్రేషన్‌కు ముప్పు ఏర్పడుతోంది. భారతీయ పాస్‌పోర్ట్ దుర్వినియోగం అన్నది ప్రపంచ ప్రయాణ వ్యవస్థలు, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలకు గంభీరమైన సవాళ్లను విసురుతుంది. ఈ నకిలీ గుర్తింపులు భారత్ అంతర్జాతీయ విశ్వసనీయతను దెబ్బదీయటమే కాదు, మానవ అక్రమ రవాణా, తీవ్రవాదం, ఆర్థిక మోసాలు వంటి నేరాలను కూడా సులభతరం చేస్తాయి.

**తీవ్రవాదం పెరుగుతుందంటూ అప్రమత్తం చేస్తున్న నిపుణులు**


మామూలు పరిస్థితుల్లోనే ఇంత అక్రమాలకు పాల్పడుతున్న బాంగ్లాదేశీయులు ప్రస్తుత పరిస్థితులను సాకుగా చూపి భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అందుకే, బాంగ్లాదేశ్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో అతివాద ఇస్లామిస్టులు ఆ దేశాన్ని స్థావరంగా ఉపయోగించుకుని పశ్చిమ బెంగాల్, అస్సాం, బీహార్, ఒడిషా, అశాంతితో అట్టుడుకుతున్న ఇతర ఈశాన్య రాష్ట్రాలను మరింత అస్థిరం చేసేందుకు సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే అవకాశం ఉందని, బాంగ్లాదేశీ ప్రముఖ జర్నలిస్టు సలావుద్దీన్ షోయబ్ చౌధరి వంటివారు అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రభావం సరిహద్దు రాష్ట్రాలపై ఉంటుందని భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రాష్ట్రాలు ఇప్పటికే, జాతి పరమైన తిరుగుబాట్లు, అక్రమవలసల కారణంగా జనాభా ఒత్తిళ్లను, సామాజిక అశాంతిని ఎదుర్కొంటున్నాయి. భారత్ తన సరిహద్దులను కట్టుదిట్టం చేయకపోతే, అవి మరింత పెరిగే అవకాశం.

వాస్తవానికి అస్సాం, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాలలోకి గత కొన్ని దశాబ్దాలుగా అక్రమ వలసలు సాగుతున్నాయంటూ, సైనిక నిఘా వర్గాలకు చెందినవారు కూడా పేర్కొంటున్నారు. ఈ రాష్ట్రాలలో జనాభా నిష్పత్తిలో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రస్తుతం మరింత పెరిగే అవకాశం ఉందన్నది నిపుణుల మాట. అస్సాం రాష్ట్రంలో 2019లో కోర్టు పర్యవేక్షణలో పూర్తి చేసిన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి) ప్రకారం దాదాపు ఏడు లక్షల మంది బాంగ్లాదేశీ అక్రమ వలసదారులు ఇంకా ఆ రాష్ట్రంలోనే నివసిస్తున్నారు. వారిని ఇంకా తిప్పి పంపాల్సి ఉంది.

ఈ ముప్పులను ఎదుర్కొనేందుకు భారత్ బహుముఖ వ్యూహాన్ని అనుసరించాల్సిన సమయం ఆసన్నమైంది. భారత్, బాంగ్లాదేశ్‌ల మధ్య కట్టుదిట్టమైన సరిహద్దు ఏర్పాటు చేయడానికి కూడా వీలుకాని విధంగా ఉంటుంది. మధ్యలో ప్రవహించే నదులు, జలాశయాల వంటి వాటి కారణంగా కంచె వేయడం కూడా కష్టమే. అయితే, నిఘాను బలోపేతం చేయడంతో పాటుగా, సరిహద్దుల నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం కోసం పొరుగున ఉన్న భూటాన్ వంటి ప్రాంతీయ భాగస్వాముల తోడ్పాటును తీసుకుంటేనే పరిస్థితిని నిలవరించగలుగుతారని షోయబ్ చౌధరి వంటివారు సూచిస్తున్నారు.

**జాతీయ దర్యాప్తు ఏజెన్సీ (ఎన్ఐఎ) దాడులు**

కాగా, డిసెంబర్ 12 తేదీన జాతీయ దర్యాప్తు ఏజెన్సీ (ఎన్ఐఎ) జమ్ము కశ్మీర్‌లోని నాలుగు జిల్లాలు సహా ఎనిమిది రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా 19 ప్రదేశాలలో జైష్-ఎ-మహమ్మద్ (జెఇఎం) కుట్ర కేసులో దాడులు నిర్వహించడంతో ఇస్లామిస్టులు గతుక్కుమన్నారు. జమ్ముకశ్మీర్‌లో రైసీ జిల్లాలో ఎన్ఐఎ బృందాలు జెఇఎంతో కలిసి తీవ్రవాదాన్ని ప్రోత్సహించేందుకు జరిగిన కుట్రలలో జోక్యం ఉన్న ఓవర్ గ్రౌండ్ వర్కర్ల ఆవరణలపై దాడులు చేసి, నేరా రోపణ చేసే పత్రాలు, డిజిటల్ పరికరాలు సహా స్వాధీనం చేసుకున్నారు. గత నెలలో అక్రమ మానవ రవాణా కేసుకు సంబంధించి ఆరు రాష్ట్రాలలోని 22 ప్రదేశాలలో దాడులు నిర్వహించింది. చిత్రమైన విషయం ఏమిటంటే, ఎక్కడో వేల మైళ్ల దూరం నుంచి వచ్చిన రోహింగ్యాలు జమ్ము ప్రాంతంలో స్థిరపడడం. వ్యవస్థీకృతమైన మానవ రవాణా నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయాలన్న దృష్టితో స్థానిక పోలీసులతో కలిసి చేసిన దాడులలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యంగా సీమాంతర సిండికేట్లతో సంబంధాలు ఉన్నాయన్న






అనుమానంతో ఈ దాడులను నిర్వహించారు. బాంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ దాడులు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. అక్రమవలస దారులను ఏరివేసి, వెనక్కు పంపడం ప్రారంభిస్తే ఇప్పటికే పతనావస్థను చేరుకుంటున్న బాంగ్లాదేశ్ పరిస్థితి ఇంకా దిగజారుతుంది. ఇందుకు తోడుగా, బాంగ్లాదేశ్‌కు మరొక సరిహద్దు రాష్ట్రమైన మయన్మార్‌లో తాజాగా జరుగుతున్న పరిణామాలు ఆ దేశాన్ని ఇరుకున పెడుతున్నాయి.

ఒకవేళ అరకన్ సైన్యం బాంగ్లాదేశ్‌తో ఉన్న సరిహద్దులను మూసివేసి, జలరవాణా సహా ఇతర రకాల రవాణాను కూడా నిలిపివేస్తే, బాంగ్లాదేశ్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా కానుంది. దశాబ్దా లుగా, సహాయ సహకారా లను అందిస్తున్న భారత్‌ను కాదని పాకిస్తాన్‌తో సంబంధాలు నెరుపుతామని బహిరంగంగానే ప్రకటించి, వారికి స్వేచ్ఛగా ప్రవేశాన్ని అనుమతించిన బాంగ్లాదేశ్‌కు ఆ రవాణా మార్గం కూడా మూసుకుపోనుంది.

**అరకన్ సైన్యం వల్ల బాంగ్లాకు పెరుగనున్న ఇక్కట్లు?**

అధికార సైనిక పాలకులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యానికి అనుకూలంగా పోరాడుతున్న మయన్మార్‌లో అత్యంత శక్తిమంతమైన జాతిపరమైన మైనార్టీ గ్రూపు, రఖైన్ ప్రాంత మూల వాస్తవ్యులు, తెరవాడ బౌద్ధులు, ఇతర తెగలతో కూడిన అరకన్ ఆర్మీ గతవారం ఆ దేశానికి పశ్చిమాన చివరి సైనిక ఔట్ పోస్ట్ అయిన మాంగ్‌దాను స్వాధీనం చేసు కున్నట్టు ప్రకటించింది. బాంగ్లాదేశ్‌తో సరిహద్దులు కలిగిన మాంగ్‌దా, బుతిదాంగ్‌తోపాటుగా భారత్‌తో కూడా సరి హద్దులు గల చిన్ రాష్ట్రంలోని పలేత్వాను కూడా నియంత్రణలోకి తెచ్చుకున్నట్టు అరకన్ సైన్యం ప్రకటిస్తోంది. రోహింగ్యాలు అధికంగా నివసించే రఖైన్ రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాలపై పట్టు సాధించినట్టు వారు ఇప్పటికే ప్రకటించి, మయన్మార్, బాంగ్లాదేశ్‌ల మధ్య రవాణాను నిలిపివేయాలంటూ ఆదేశించడంతో బాంగ్లాదేశీల గుండెలపై బండవేసి నట్టు అవుతోంది. మయన్మార్ – బాంగ్లాదేశ్‌ల మధ్య దాదాపు 270 కిలోమీటర్ల భౌగోళిక సరిహద్దు, 68.02 కిమీల నాఫ్ నదీ సరిహద్దు, 12 నాటికల్ మైళ్ల ప్రాదేశిక సముద్రం, 370.40 కిమీల ప్రత్యేక ఆర్థిక జోన్ ఉంటాయి. బాంగ్లాదేశ్‌ను ఇబ్బంది పెట్టాలనుకుంటే, అరకన్ సైన్యం జల సరిహ ద్దులను దాటి చిట్టగాంగ్ రేవును స్వాధీనం చేసుకోవడం పెద్ద విషయం కూడా కాదని అంతర్జాతీయ నిపుణులు అంటున్నారు. మాంగ్‌దాపై ఇప్పుడు అరకన్ ఆర్మీ పూర్తి నియంత్రణను సాధించింది. ఇప్పుడు రోహింగ్యా ముస్లింలు బాంగ్లాదేశ్‌లోకి ప్రవేశించే వీలు ఉండకూడదంటూ అరకన్లు ఆదేశాలు జారీచేశారు.

ఒకవేళ అరకన్ సైన్యం బాంగ్లాదేశ్‌తో ఉన్న సరిహద్దులను మూసివేసి, జలరవాణా సహా ఇతర రకాల రవాణాను కూడా నిలిపివేస్తే, బాంగ్లాదేశ్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా కానుంది. దశాబ్దా లుగా, సహాయ సహకారాలను అందిస్తున్న భారత్‌ను కాదని పాకిస్తాన్‌తో సంబంధాలు నెరుపుతామని బహిరంగంగానే ప్రకటించి, వారికి స్వేచ్ఛగా ప్రవేశాన్ని అనుమతించిన బాంగ్లాదేశ్‌కు ఆ రవాణా మార్గం కూడా మూసుకుపోనుంది. అందుకే, బాంగ్లాదేశ్‌లోని అధికారులు హఠాత్తుగా నిద్రలేచి, భారత్– బాంగ్లాదేశ్ మధ్య సంబంధాలకు పట్టిన రాజకీయ మబ్బులను తొలగించుకొని, సామరస్య పూర్వకమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గురించి మాట్లాడుతున్నారు. ఇరు దేశాల ప్రయోజనాల నేపథ్యంలో ఈ అనుమానాలు తొలిగించుకోవలసిన అవసరం ఉందంటూ బాంగ్లా దేశ్ ప్రభుత్వ సలహాదారు సయ్యదా రిజ్వానా హసన్ అన్న మాటలను భారతీయ నిఘా ఏజెన్సీల దాడులు, అరకన్ సైన్యం చేస్తున్న కథాకళి వెలుగులోనే చూడాలా?

**రంగంలోకి రష్యా?**

బాంగ్లాదేశ్ అవతరణకు కారణమైన 1971 యుద్ధంలో మనకు దన్నుగా నిలిచి, సహకారం అందించిన రష్యా తాజాగా మయన్మార్‌కు తన సేనలను పంపనున్నట్టు ప్రకటించడం గమనిస్తే, మళ్లీ నూతన రాష్ట్ర అవతరణకు పునాదులు పడుతున్నాయా అనిపించక మానదు. పైగా, భారత్ ప్రభుత్వం గతంలో కన్నా ఎక్కువగా అరకన్ సైన్యంతో సన్నిహిత సంబంధాలు నెరుపుతోందని, ఇటీవలే వారిని దేశ రాజధానిలో జరిగిన ఒక సెమినార్‌కు ఆహ్వానించిం దనే వార్తలు వచ్చాయి. రానున్న ఎన్నికలను పర్యవేక్షించే ముసుగులో తన సేనలను పంపుతానని రష్యా ప్రకటించడం మయన్మార్ ప్రభుత్వానికి మింగుడుపడడం లేదు. ఈ క్రమంలో బంగాళా ఖాతంలో బాంగ్లాదేశ్‌కు సమీపంలో గల సెయింట్ మార్టిన్స్ ద్వీపంలో తన సైనిక స్థావరాన్ని నెలకొల్పా లని అమెరికా చేసిన కుట్రకు చెక్ పెట్టినట్టు అవుతుంది. దీనితో బంగాళాఖాతంలో పాశ్చాత్యుల జోక్యాన్ని మాస్కో ప్రత్యక్షంగా ఎదుర్కొంటుంది. అదే జరిగితే అమెరికా, పాకిస్తాన్ ప్రోత్సాహంతో పెచ్చరిల్లిపోతున్న బాంగ్లాదేశ్‌కు గడ్డు రోజులు వచ్చినట్టే. ఈ పరిణామాలన్నీ గమనించినప్పుడు, బాంగ్లాదేశీ హిందువులకు మంచిరోజులు వస్తున్నాయా అనిపించక మానదు. ఇప్పటికే, అరకన్ సైన్యం బాంగ్లాదేశ్ భూభాగంలోకి కాల్పులు జరపడంతో నాఫ్ నదిపై రవాణాను ప్రభుత్వం నిలిపి వేసింది. తెక్నాఫ్ నుంచి సెయింట్ మార్టిన్ ద్వీపం మధ్యన సరఫరాలను, ప్రజలను మోసుకువెళ్లే పడవలను నిలిపివేసినట్టు స్థానిక రవాణా సంఘాలు చెప్తున్నాయి. అరకన్ ఆర్మీ ఈ ప్రాంతంలో గస్తీని తీవ్రతరం చేసి, బాంగ్లాదేశీ పడవలపై కాల్పులు కూడా జరుపుతుండడంతో నాఫ్ నదీ సమీపంలో గల తెక్నాఫ్ పట్టణాన్ని స్థానికులు ఖాళీ చేసి పారి పోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అటు పోలీసులు, ఇటు సైన్యంతో సంబంధాలు గల ముస్లింలు పడవలో బాంగ్లాదేశ్‌కు పారిపోయేందుకు యత్నిస్తుండడంతో అరకన్ సైన్యం నాఫ్‌పై రవాణాను నిలిపివేయమంటూ ఉత్తర్వులను జారీ చేసింది. ముఖ్యంగా జనవరిలో ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఎలాగూ యూనస్ ఆటలు సాగవన్న వార్తలు వినిపిస్తున్న క్రమంలో, ఈ పరిణామాల నేపథ్యంలో బాంగ్లాదేశ్ తన వైఖరిని మార్చుకోవడం మినహా మరొక మార్గం లేదు.

– నీల



హిందువులు అనేక సంవత్సరాలుగా నిజమైన హిందూ-ముస్లిం సమైక్యాన్ని సాధించడానికి తమ పక్షాన పూర్తి ప్రయత్నం జరుపుతూ వచ్చారు. ఉదార హృదయంతో పనిచేస్తూ వచ్చారు. నేడు కూడ హిందువు తన సహకారాన్ని అందించడానికీ, సహిష్ణుతను చూపడానికి సిద్ధంగా ఉన్నాడు. కాని అతని సహనాన్ని బలహీనతగా అర్థం చేసుకోవడం, ఆతని సహకారాన్ని ముస్లింలలో అధిక సంఖ్యాకులు కాదనడం చూచిన నాకు విచారం కలుగుతోంది. అసహనభావంతో కాక పూర్తి బాధ్యతతో, ఎంతో మననం, చింతనం జరిగిన తర్వాతనే నేను ఈ ప్రకటన చేస్తున్నాను. ఎందువల్లనంటే హిందువులు ఒక జాతిగా కటిబద్ధులై సర్వసన్నద్ధులు కానంతవరకు హిందూ ముస్లిం సమస్య తమ భయంకర స్వరూపమంతటితో యథాతథంగానే ఉండిపోతుందనేది నిశ్చయం.

# హిందూ సమాజం జీవించదలిస్తే తన అస్థిత్వాన్ని ప్రకటించాలి!

హిందూ నాయకులకు తమ మాతృభూమి పట్ల ఎట్టి కర్తవ్యం ఉన్నదో తమ ధర్మ, సంస్కృతుల పట్ల, తమ హిందూ సోదరుల పట్ల కూడా అదే కర్తవ్యం ఉన్నది. హిందువులు తమను సంఘటిత పరచుకోవడం అత్యంతావశ్యకం. అంతా కలిసి పనిచేయాలి. సేవా కార్యమే ఏకైక లక్ష్యంగా కలిగి, నిస్వార్థ భావం, దేశభక్తి కలిగిన కార్యకర్తలతో ఒక సంస్థను నిర్మాణం చేయాలి. వర్గ విభేదాలను అధిగమించి, హిందూ జాతి రక్షణకు, మన ఆదర్శాన్ని, సంస్కృతిని కాపాడడానికి అధికాధికంగా త్యాగం చేయాలి.

**హిందువులపై అత్యాచారాలు**

హిందువులు సమర్థవంతమైన సంఘటనగా ఏర్పడవలసిన అవసరం ఏమిటి? దీని కారణాలను గూర్చి ఆలోచించడం ఆవశ్యకం. అయితే నేడు దేశమంతటిలో ముస్లింలు రాజకీయ సంస్థలు, ధార్మిక సంస్థలు ఎలా ఆలోచిస్తున్నాయో, అవి ఏమి చేస్తున్నాయో ప్రస్తావించడం ముందు అవసరం. ముస్లిం నాయకులు చేస్తున్న నిప్పులు కక్కే ప్రకటనలు, అజ్ఞాతమైన ముస్లిం సంస్థలు పథకాలు వేసి తయారుచేసి పంపుతున్న రహస్య లేఖలు, బెదరింపులతో కూడిన ముస్లింలీగ్ రాజకీయ పిడివాదం, దేశమంతటా కలహాలను రెచ్చగొడు తున్నాయి. వీటన్నిటినీ చూచి ప్రతి హిందువు హృదయంలో, హిందూ జాతి రక్షణకు ఏదో ఒకటి చేసెయ్యాలనే ఉత్తేజం కలగాలి. కొంతకాలంగా హిందువులపై కావాలని సాగిస్తున్న అగణితమైన అత్యాచారాలలో కొన్ని ఇవి: బలవంతంగా మతాంతరీకరణ, స్త్రీల, పురుషుల, పిల్లల పట్ల అమానుష ప్రవర్తన, స్త్రీలపై బలాత్కారాలు, శిశువులను నిర్దాక్షిణ్యంగా హత్య చేయడం, పవిత్ర స్థలాల, దేవాలయాల విధ్వంసం, హిందూ దుకాణాల, గృహాల లూటీలు.

ఈ పరిస్థితి తాత్కాలికమైనది కాదనీ, హిందూజాతి జీవించదలిస్తే అది నడుము బిగించి తయారుకావాలని నేటి సంఘటనలపై ఆలోచనా పరులు, సమీక్షకులు చాలా మంది తమ నిశ్చితాభిప్రాయాన్ని ప్రకటిస్తున్నారు. శతాబ్దాలుగా హిందువుల మనస్తత్వం, ధర్మం పట్ల కన్న జాతీయతపట్ల మరింతగా శ్రద్ధ చూపుతూ వచ్చింది. హిందువు సత్యాన్ని ప్రేమిస్తాడు. అహింసను విశ్వసిస్తాడు. అతనిలో యుద్ధభావన లోపించింది. ఒకే జాతిలోని వ్యక్తులలో పరస్పర సంఘర్షణల భావన అతనికి అసహ్యమనిపిస్తుంది. హిందువుల ఈ మనస్తత్వాన్ని గ్రహించిన ముస్లింలు తమ కోరికలను పెంచారు. వాటికి మత స్వరూపమిచ్చి కొత్త ఉద్రేకాన్ని నింపారు. ఇట్టి కలహాలకు మూలం అసత్య ప్రచారమే. ముస్లింలు ఈ కార్యంలో తమ అంచనాలకు మించిన సఫలతను పొందారు.

**అధికారుల ఉపేక్ష- ధర్మం పట్ల అవహేళన**

గత కొన్నేళ్లుగా హిందువులు సదా నష్టాన్నే పొందుతూ వచ్చారు. బహుసంఖ్యాక (హిందూ) జాతి అధికారాలకు భంగం వాటిల్లింది. వారి ఆశలు అడియాసలయ్యాయి. భారతీయ జాతీయత పేరిట వారి సంస్కృతి, ధర్మం సర్వదా అవహేళన పాలయ్యాయి.

హిందువుల, ఇతర జాతీయుల రాజకీయ పురోగతి కాంగ్రెసు చేతులలో సురక్షితంగా ఉన్నదని భావించవచ్చు. కాని హిందువుల విశుద్ధ సామాజిక సమస్యలపై, ధార్మిక సాంస్కృతిక ఉన్నతికి సంబంధించిన సమస్యలపై అంతిమ నిర్ణయాన్నిచ్చే అధికారం – హిందువుల వైపున మాట్లాడడానికి, పనిచేయడానికి వారికి ప్రాతినిధ్యం వహించే హిందూ సంస్థకే ఉంటుంది. మతాంతరీకరణను ఆపివేయవలసి ఉంది. దీనితోపాటు హిందువులు కాదలచిన ముస్లింలకు – ముఖ్యంగా బలవంతాన ముస్లింలుగా మారవలసి వచ్చిన వారికి – ప్రత్యేక సదుపాయాలు చేయబడాలి. ముస్లింలు చేసే, ఆర్థిక, సామాజిక బహిష్కారపు బెదరింపు వారికే నష్టం కలిగించే ఉపాయాన్ని హిందువులు ఆలోచించాలి. హిందువులు నిర్భయులు, శూరులు అయి సుదృఢంగా తయారుకావాలి. సైనిక శిక్షణను పొందాలి. స్వయంసేవకుల సంస్థలు ఏర్పడాలి; ఆత్మరక్షణకు ఒక కేంద్రీయ స్వయంసేవక సేన నిర్మాణం కావాలి.

**శాంతిని కొనలేము**

బహుసంఖ్యాక హిందూజాతిని ముంచి వేయడానికి వస్తున్న ఈ మహామారి ఆక్రమణకు విరుద్ధంగా హిందువులు తలలు ఎత్తి నిలబడాలి. ప్రమాదాన్ని సూచించే హెచ్చరికలు చేయాలి కాని నడుములు బిగించి తయారై, స్వయంసేవక సంస్థలను నిర్మాణం చేసి మన దృష్టికోణానికి సైనిక స్వరూపం ఇచ్చినప్పటికీ ఎవరిపట్ల ఏ విధమైన హింసాభావన కూడా కలిగి ఉండకూడదు. ఆత్మరక్షణ, ఆత్మస్థితి వాటి ధ్యేయం కావాలి. హిందువులను శాంతియుతంగా జీవించనివ్వదలచని వారి పట్ల ఎట్టి సహనం సంభవం కాదు. ఈ ధర్మరక్షణ కార్యంలో ధార్మికమైన నిష్ఠ ప్రతిబింబించాలి. ఆక్రమణ వ్యర్థమయ్యే విధంగా రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా ఉండాలి. ఆత్మ గౌరవం, శౌర్యం కలిసి ఆక్రమణను పరాస్తం చేయాలి.

ఎంతైనా వెచ్చించి శాంతిని కోరడంవల్ల సమస్య పరిష్కారం కాదు. వర్గతత్వానికి సంబంధించిన సమస్య అసలే పరిష్కారం కాదు. తమ హిందూ సోదరులందరిపట్ల కర్తవ్య భావనను ప్రతి హిందువులోనూ జాగృతి చేయాలి. మానవుల ఆవాసమైన భూమిని స్వర్గం చేయ యత్నించినవారు, సమస్త జగత్తును కుటుంబంగా పరిగణించి, సోదరభావాన్ని ప్రసారం చేసినవారు అయిన రుషుల, మహామహుల ధర్మానికి అనుయాయులం కావడంవల్ల

ధన్యులమయామనే హిందువులు భావించాలి.

హిందువులు తమ జాతికి సేవచేయాలి. దానిని నేడు సంరక్షించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. అమానుషమైన ఆక్రమణ, అసత్య రాజకీయ ప్రచారం లేక 'భాయి భాయి' విధానపు మిధ్యా కల్పన లేక నిర్జీవం చేసే తత్వజ్ఞానం – వీటి ద్వారా తత్‌ధర్మాన్ని నశింపచేసుకో గోరడంలేదు, తన సంస్కృతిని లుప్తం చేసుకోగోరడం లేదు; తన పంథా బలాన్ని క్షీణింప జేయగోరడం లేదు. హిందువులు సంఘటితం కాకపోతే వారు నాశనం కావడంలో ఆలస్యం జరగదు. వారు వెనుకబడితే క్రియారహితంగా, నిర్జీవంగా మారుతారు. వారు ఎంత మాత్రం అకర్మణ్యులుగా ఉండకూడదు. వారు మరణానికి ఎన్నడూ భయపడకూడదు. వారు పరస్పరం సోదరులవలె ప్రేమాభిమానాలతో మెలగాలి; ప్రతి హిందువుపట్ల సహనంతో ప్రవర్తించాలి. తమను శాంతియుతంగా జీవించనీయడం ఇష్టం లేనివారిపట్ల ఎంత మాత్రం సహనాన్ని వహించకూడదు.

**మానవత్వానికి ప్రమాదం**

నేడు మానవత్వం ప్రమాద స్థితిలో ఉన్నది. కనుకనే ఈ విధంగా హెచ్చరిక చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. హిందూ సంస్కృతి, హిందూ ధర్మం ప్రమాదంలో ఉన్నాయి. పరిస్థితి సంకటమయంగా ఉంది; హిందువులంతా ఏకమై సేవా, సహాయాల సాధనాలను పరిపుష్టంచేసి, తమను రక్షించుకోవలసిన, తమ సత్వాన్ని ప్రభావయుతం చేయవలసిన సమయం ఆసన్నమయింది.

భారతదేశమంతటిలో ముస్లిం నాయకులనేకులు తమ వ్యాసాల ద్వారా, ఆడంబరంతో కూడిన ఉపన్యాసాల ద్వారా విషాన్ని వెలిగక్కారు. ముస్లింలీగు నాయకులు, ఇతరులు వ్యాసాలలోను, ఉపన్యాసాలలోను అనాగరికం, బాధ్యతా రాహిత్య భాషలో హిందువులను సవాల్ చేశారు. బెంగాల్ సంఘటనల పట్ల ముస్లింలీగు నాయకులలో ఏ ఒక్కరు కూడా వ్యతిరేకతను ప్రకటించలేదు. పై పెచ్చు ఆ పాశవిక అత్యాచారాల పట్ల వారు ఒక ఆంతరికమైన ఆనందాన్ని అనుభవిస్తున్నారు. నేను వారివలె విషాక్తమైన సిరాతో నా కలాన్ని నింపి ఏదీ రాయదలచుకోలేదు. ముస్లింలు బలహీనంగా ఉన్నచోట, తక్కువ సంఖ్యలో ఉన్నచోట వారిపై ఆక్రమణ జరపాలని నేను హిందూ సోదరులకు చెప్పదలచలేదు. కాని తాము బలహీనంగా ఉన్నచోట బలవంతులుగా తయారుకావాలని, ఆత్మరక్షణలో విజయాన్ని పొందాల చెబుతున్నాను. హిందూ అధిక సంఖ్యాక ప్రాంతాలలో హిందువులు అల్పసంఖ్యాకుల హక్కులను ఎన్నడూ వ్యతిరేకించలేదు. వాటికి గ్యారంటీ ఇచ్చారు. ముస్లిం అధిక సంఖ్యాక ప్రాంతాలలో హిందువుల హక్కులను భీషణంగా, క్రూరంగా అవహేళన చేయడమే కాక వారి జీవనంపైన, ధర్మంపైన, ధనంపైన ఆక్రమణలు జరుగడాన్ని వారు చూస్తూనే ఉన్నారు. సామాజిక సంఘటన ఆధారంగా నిర్మితమైన రాజకీయేతర సంస్థల అభావం జాతీయ ఉద్యమాన్ని ఎంతో బలహీనం చేసింది. సంతుష్టీకరణ చేసే రాజకీయ విధానం, ముస్లిం లీగ్ అసంభవమైన కోరికలకు జన్మనిచ్చింది.

**హిందువులు ఏకం కావాలి**

హిందువులు చిరకాలం శాంతియుతంగా జీవించగోరే పక్షంలో, ముస్లింలు, ఇతరజాతులకు, మతాలకు చెందినవారు కూడా వినదగిన సందేశాన్ని ఇవ్వాలనుకునే పక్షంలో వారు సమైక్యతను సాధించి, తమను తాము రక్షించుకోవాలని ధర్మ, సంస్కృతుల పేరిట మాత్రమేకాక ప్రియమైన మన మాతృభూమి పేరిట కూడా హిందువులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. తాము పూర్వం జీవించి ఉన్న విధంగా నేడు కూడా కలసి, ఒకే భూమి మీద హిందువులతోపాటు శాంతియుతంగా జీవించదలిస్తే వారు హిందువుల ధర్మాన్ని ఆదరించాలి. హిందువుల పూజాగృహాలను, దేవాలయాలను నాశనం చేయరాదు. మత స్వాతంత్ర్యం, మానవ జీవనం పవిత్రత, స్త్రీల సతీత్వం– తదితరాలను తప్పక గౌరవించవలసి ఉంటుందనేదే ఆ సందేశం కావాలి.

**(మహామాన్య మాలవ్యాజీ అంతిమ సందేశం)**

**జాగృతి, 29.12.1962**

**డిసెంబర్ 25 వాజపేయి జయంతి**

# భారతీయ రాజనీ

ఆదర్శాల గూర్చిన చర్చ ఎంత సరళమో, ఆదర్శవాదులం కావడం అంత జటిలం! విలువలతో కూడిన రాజనీతికి ఉదాహరణ స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి జీవితం. పాతిక సంవత్సరాల వయసులో భారతీయ రాజకీయ క్షేత్రంలోకి అడుగిడారు అటల్‌జీ! వారు డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీనదయాళ్ ఉపాధ్యాయకు సమకాలికులు కూడా! ఒక సాధారణ అధ్యాపకుని పుత్రునిగా జన్మించి కూడా వారు 'రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్'లో అసాధారణ కార్యకర్త అయ్యారు, ఎదిగారు. వారు స్వయంగా తన గూర్చి చెప్పినట్టుగా – వారి ఆత్మ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆలోచనా సరళితో నిండి ఉంది. జన్మించినవాడు ఏదో ఒకనాడు మరణిస్తాడు. ఇది ప్రకృతి ధర్మం! అయితే ఎవరి మృత్యువైతే సంపూర్ణ దేశాన్ని దుఃఖసాగరంలో ముంచేస్తుందో వారిని ఉన్నతులుగా పేర్కొంటాం. ఈ దేశపు, విదేశపు, సమస్త ప్రపంచానికి చెందిన రాజనీతిజ్ఞుల మన్ననలను, గౌరవాన్ని అందుకున్న నాయకుడు వాజపేయి. ప్రతిభాశాలిగా, రాజనీతిజ్ఞునిగా, లోకప్రియ నాయకునిగా, ప్రధానమంత్రిగా ఆయన చిరస్మరణీయులు. భారత ప్రథమ ప్రధానమంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ తమ హయాంలో పార్లమెంట్ చూసేందుకు వచ్చిన విదేశ ప్రతినిధులతో వాజపేయిని చూపుతూ, 'ఇదుగోనండీ! ఈ యువకుడు భావి భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తాడు' అంటూ చెప్పిన మాటలు మరవరానివి. 'చైనా ఆక్రమణ – భారతదేశ పరాజయం'పై పార్లమెంట్‌లో క్రోధాగ్నిని కురిపించిన వాజపేయి, 1964లో నెహ్రూ మరణించినప్పుడు– 'సూర్యుని అస్తమయమైంది, ఇక నక్షత్రాల కాంతిలో మనం దారి వెతుక్కోవాలి' అంటూ నివాళులర్పించారు.



# తి దీపస్తంభం అటల్‌జీ

ప్రథమంగా వాజపేయి 1957లో లోకసభ సభ్యులయ్యారు. 1962, 1986 రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన వరుసగా 5,6,7,10,11,12, 13వ లోకసభలకు సభ్యునిగా ఎన్నికయ్యారు. 1996లో మొదటిసారి భారతీయ జనతాపార్టీ సర్కారు ఏర్పాటైంది. అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రి అయ్యారు. అది కేవలం 13 రోజుల ముచ్చటగానే మిగిలిపోయింది. అంత స్వల్ప కాలంలోనే ప్రధానమంత్రి పదవి నుండి దూరం కావలసి వచ్చింది. 1998లో తిరిగి ఎన్నికలు జరిగాయి. అందరి కన్నా ఎక్కువ స్థానాలు గెలుచుకొన్నది బీజేపీ. రెండోసారి ప్రధానమంత్రి పదవిని అలంకరించారు ఆయన. అయితే ఆ '13 సంఖ్య మాయేమో'గాని ఈసారి 13 నెలలు మాత్రమే ప్రభుత్వం నిలబడింది.

1999లో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చింది. దాదాపు రెండు డజన్ల రాజకీయ పక్షాలను కలుపుకొని సర్కారు ఏర్పాటు చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో, ఎప్పుడు ఏ పార్టీ ఏం చేస్తే సర్కారు కూలిపోతుందోనన్న ఉత్కంఠలో తమాషాగా ఐదు సంవత్సరాలు గడిచి పోయాయి. వాజపేయి సారథ్యంలో సర్కారు పూర్తికాలం పని చేసింది. అదొక రికార్డే మరి! తన హయాంలో వారు భారతీయ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ సహాయంతో 'పోఖరాన్'లో అణు పరీక్షలు చేయగలిగారు. 1998 మే నెలలో సూర్యోదయం కాకమునుపే, 3.44 సమయాన ఒకేసారిగా మూడు విస్ఫోటనాలు జరిపి భారతదేశాన్ని అణుశక్తి దేశాల సరసన నిలబెట్టారు. ఆ రోజే కొద్ది సమయంలోనే మరి రెండు విస్ఫోటాలు జరిగాయి. దీనితో సమస్త లోకం ఖంగుతిన్నది. అయితే ఆ పరీక్షల కారణంగా భారతదేశంపై అగ్రరాజ్యం ఒత్తిడి పడింది, కానీ వాజపేయి అసలు జంకలేదు. 'మేం మా దేశ రక్షణ కోసం ఈ పని చేశాం– ఏ దేశంపైనా ఆక్రమణ జరపాలన్న ఆలోచన మాకు లేదు' – అని స్పష్టం చేశారు.

వాజపేయి 1999లో ఢిల్లీ – లాహోర్ మధ్య బస్సుయాత్రతో ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగుపరచడానికి కృషి చేశారు. అనంతరం జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించేందుకు సేనలను ప్రోత్సహించారు. భారత– పాకిస్తాన్‌ల మధ్య ఆగ్రాలో శిఖర సదస్సు నిర్వహించారు. ఆ సమయాన పాకిస్తాన్ అధ్యక్షుడుగా జనరల్ ముషర్రఫ్ ఉన్నారు. ఆ పెద్దమనిషి సహాయ నిరాకరణతో ఆ శిఖర వార్తలు అసఫలమయ్యాయి. భారత దేశ ప్రధానమంత్రిగా ఈ విస్మయకర సంఘటనతో భారతీయ సంరక్షణాదళాల శక్తి లోకవిదితమైంది. అటల్ బిహారీ వాజపేయి కార్యాకాలంలోనే భారత సర్కారు మూడు కొత్త రాష్ట్రాలను ఆవిర్భవింపజేసింది. మధ్యప్రదేశ్ నుండి ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ నుండి ఉత్తరాఖండ్, బిహార్ నుండి ఝార్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటుతో ప్రధాన మంత్రిగా అటల్ బిహారీ వాజపేయి కార్యకౌశలం చిరస్మరణీయం.

1994లో ఐక్యరాజ్య సమితిలో అంతర్జాతీయ మానవాధికారాల సభ జరిగింది. అప్పుడు భారతదేశ ప్రధానమంత్రి మన తెలుగువారైన పీవీ నరసింహా రావు. ఆయన వాజపేయి నాయకత్వాన ఒక ప్రతినిధి మండలిని పంపారు. మితభాషి అయిన పీవీ, రాజకీయ నాయకుడే కాదు ఆశు కవిత్వం చెప్పగల వాజ్‌పేయిని ఈ సభకు పంపారంటే, ఆయన సామర్థ్యంపై ఎంత నమ్మకం ఉండి ఉంటుందో కదా.

వాజపేయి ఒక కవిగా కూడా పేరు పొందారు. 'ఎవరి మనస్సులైతే చిన్నగా ఉంటాయో వారెప్పుడూ పెద్దగా ఎదగలేరు, ఎవరైతే భయపడతారో వారు నిలువలేరు' – అనేవారు ఆయన. వాజపేయి గొప్ప దార్శనికుడు! శ్రోతలను మంత్రముగ్ధులను చేయగల వక్త !! విజయవంతమైన రాజనీతిజ్ఞులు! వారిలో ఇందిర కాఠిన్యం, నెహ్రూ మృదుత్వ సమన్వయం కనిపించేది. అటల్ మృత్యువుకు ఎన్నడూ భయపడలేదు – 'పేచీ బడింది – నాకు మృత్యువుతో పేచీ బడింది' అని చమత్కరించారు తమ కవితా పంక్తులలో. మృత్యువును కూడా లెక్కచేయని వాజపేయి నిందలకు భయపడేవారు.


ఆయన అజాతశత్రువు! మానవతా, ప్రతిభా మూర్తి. ఆర్ఎస్ఎస్ వినమ్రసేవకులు. ఆర్ఎస్ఎస్ నుండి వచ్చిన తొలి ప్రధానమంత్రి వాజపేయి అయితే ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ కూడా అదే పంథాలో నడుస్తున్నారు. వాజ్‌పేయి మంచితనం, ఆలోచనాసరళి, వారి విలువల ఆధారిత రాజనీతి, వారి కవితా సంపత్తి, ఆచంద్రార్కం మానవజాతికి ప్రేరణదాయకం అనటం ఎంత మాత్రం సత్యదూరం కాదు.

'భారతరత్న' వాజపేయిని స్మరించుకోవడం అంటే భారతదేశ చరిత్రను స్మరించుకోవడం అంటే అతిశయోక్తి కాదేమో.

25 డిసెంబరు 1924 జననమొంది – దీర్ఘకాలిక (దాదాపు 10 సంవత్సరాల) అస్వస్థతతో 16 ఆగస్టు 2018న పరమపదించిన వాజపేయి చరణాలకు స్మృతి శత నమస్సులు.

**– శ్రీపెరంబుదూరు నారాయణరావు**

**(హిందూ మాసపత్రిక 'సంకల్' సౌజన్యంతో)**



## అనుభూతి స్వరాలు

రండి మరల దీపం వెలిగిద్దాం
రండి మరల దీపం వెలిగిద్దాం
పట్టపగలే అంధకారం
సూర్యుడు ఛాయతో ఓడిపోయే
అంతర్తమ స్నేహము పిండు దారి
ఆరిపోయిన వత్తి వెలిగిద్దాం
రండి మరల దీపం వెలిగిద్దాం

మనం విశ్రామ స్థలాన్ని గమ్యమనుకున్నాం
లక్ష్యం కనుల నుండి మరుగైపోయే
వర్తమానం మోహజాలంతో
రాబోయే రేపును మరచిపోరాదు
రండి మరల దీపం వెలిగిద్దాం
ఆహుతి మిగిలె యజ్ఞం అసంపూర్తి
మనవారిని విఘ్నాలు చుట్టుముట్టాయి
అంతిమ విజయాన్ని వజ్రాన్ని చేయగ
నవ దధీచి ఎముకలు కరిగించె
రండి మరల దీపం వెలిగిద్దాం

– అటల్ బిహారి వాజపేయి

అను: శ్రీపెరంబుదూరు



# చిత్రకళా జగతి

**ఆమె జననం గుజరాత్‌లో. మరణం మహారాష్ట్రలో. భారతీయ చిత్రకళలో ఆమెది ఒక ముద్ర. నాలుగుపదుల వయసు నాటికే దేశవిదేశాలలో విశేష ప్రాచుర్యం పొంది, దయనీయ స్థితిలో కుంచెను విడిచి భౌతికంగా దూరమయ్యారు. గుజరాత్‌లో జన్మించి, దేశ రాజధాని కేంద్రంగా చిత్రకళా సుమాలు వెదజల్లి, 'మహిళకు మారు పేరు కళ' అని ప్రపంచ వేదికలపై చాటి చెప్పారు. ఆమె హేమా హిరాణి. అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ వంటి తదితర దేశాల్లో చిత్రకళా నైపుణ్యం ప్రదర్శించారు. ఆమె మరణానంతరం బోస్టన్ మహానగరంలోని ఫైనార్ట్స్ మ్యూజియంలో ప్రత్యేక ప్రశంసాత్మక ప్రదర్శన ఏర్పాటైంది.**

**భా**రతీయ చిత్రకళ. ఆ పేరులోనే ఉన్నతి ప్రతిఫలిస్తుంది. సంస్కృతిని, సంప్రదాయాన్ని, నాగరికతను దృశ్యబద్ధం చేయగలిగిన శక్తి ఆ కళకి ఎంతో ఉంది. మనదైన ఇంతటి దేశీయత ఇక్కడికే పరిమితమైతే ఎలా? ఎల్లలు దాటాలి. విస్తరించాలి. విశ్వప్రశస్తిని ఆసాంతమూ సొంతం చేసుకోవాలి.

కళలు పదుల సంఖ్యలో ఉన్నాయి. వాటి ప్రత్యేకత, విశిష్టతను శాస్త్రగ్రంథాలనేకం విపులీకరిస్తూ వస్తున్నాయి. 'చతుష్షష్టి' అనడం మనకు తెలిసిందే. సంఖ్యాత్మకంగా అరవై నాలుగు.

ఆ పట్టికలో ఎప్పటి నుంచో ఉన్నవి కొన్ని. ఎప్పటికప్పుడు వచ్చి చేరినవి మరిన్ని. మరి, లలిత కళలు ఐదింటిలో చిత్రలేఖనముంది. అదే సంప్రదాయ ఉపవిభాగంలో పెయింటింగ్ సైతం చోటు చేసుకుంది. దాని శైలీరూపాలు ఇన్నీ అన్నీ కావు. తరచి చూసినకొద్దీ, మహా సముద్రమే అదంతా.

హేమ స్వస్థలం వడోదర ప్రాంతం. కళాకారుల కుటుంబంలో పుట్టారు. విలక్షణ రూపకాలను బాల్యం నుంచే చాలా ఇష్టంగా అభ్యసించారు. ఆ ఇల్లే కళాప్రదర్శనశాలగా ఉండేది. ఎటు చూసినా.. పుస్తకాలు, వస్తుపరికరాలు, చిత్రపటాలు దర్శనమిస్తూనే ఉండేవి. ఆ వాతావరణం ఆమె అభిరుచిని సుసంపన్నం చేసింది. చిత్రాలు గీయడం, రంగులద్దడం అంటే సృజనకు పెద్దపీట వేయడమే. అంతా దృశ్యభాష. అందులో అందచందాలు, శాస్త్రీయరీతులు, ప్రమాణాల పరిరక్షణలు కొలువుతీరి ఉంటుంటాయి.

***'ఆకాశం కాన్వాస్ మీద రూపొందే చిత్రాలు***
***మానవ జీవితంలోని వివిధ కోణాలకు ప్రతిబింబాలు***
***ఎంతో దూరాన ఉన్న కొండ***
***కుదురుగా కూచోబెట్టిన కుండలా అగుపిస్తుంది***
***పైపైకి ఎగిరే పక్షి***
***పల్టీలు కొట్టే గాలిపటం మాదిరి కనిపిస్తుంది.***
***ప్రతిదీ ఒక చలనం, జ్వలనం, చాకచక్యం...'***

అనలేదూ సినారె!

సరిగ్గా అటువంటి సృజనే హేమహిరాణి చిత్రాల్లో ప్రతిబింబిస్తుంది. సుమారు 145 ఏళ్ల చరిత గల (1881) బరోడాలోని మహారాజా శాయాజీరావు విశ్వవిద్యాలయం నుంచి పెయింటింగ్, ప్రింట్‌మేకింగ్‌లలో పట్టాలు సంపాదించారామె. దాదాపు రెండు దశాబ్దాల పర్యంతం ఎన్నో మెరుపులు మెరిపించారు. విజువల్ ఆర్టిస్టుగా ఎన్నో ప్రయోగాలు చేశారు.

మొట్టమొదటగా కళాప్రదర్శన బొంబాయిలో ఏర్పాటైంది. అనంతరం దేశ రాజధానిలో ప్రతిష్ఠాత్మక రీతిన ప్రదర్శితమైంది. కాలక్రమాన చికాగో కల్చరల్ సెంటర్‌కీ విస్తరించింది. సిడ్నీలో కొనసాగింది. అడవులు, కొండలు, జలప్రవాహ ప్రదేశాల్లో వాతావరణం, పర్యావరణ ప్రభావాలను ఆ కళారూపిణి ఆరాధకుల కళ్లముందు నిలిపారు. తీపి జ్ఞాపకాలు పేరిట వందలాది చిత్రాలను ప్రదర్శించిన కళానుభవం ఆమెది. అన్నింటా సహజత్వమే ఉట్టిపడింది.

***పండుటాకులు అదేపనిగా***
***కొమ్మలను పట్టుకు వేలాడుతుంటే***
***నా చూపులకు రుచించదు***
***కొత్త చిగుళ్లు కనిపించాలి మెత్తని చిరునవ్వుల్లా***

అన్నట్లు ఆ ఊహాత్మకతనూ చిత్రాలతో ప్రత్యక్షం చేశారు ఆ సృజనకారిణి. ప్రకృతితోపాటు సమాజాన్నీ అవలోకించారు. మానవ జీవన స్థితిగతులనీ దృశ్యాల పరంపరగా పేర్చి చూపించారు.

సమాజంలో మేడలున్నాయి. ఆ పక్కనే మురికివాడలూ ఉంటున్నాయి. అసలు ఆ 'మురికివాడ' పదమే సరికాదంటారు హేమ. పరిసరాల మురికితనాన్ని తొలగించి 'మెరుగువాడలు'గా పిలుచుకునే రోజులు ఎప్పటికైనా రావాల్సిందే అంటారు. ఆ స్వప్నం సాకారం కావాలనీ అభిలషిస్తూ తను వేసిన ఎనిమిది అడుగుల చిత్రం విదేశీ అభిమానుల ప్రశంసలనీ కైవసం చేసుకుంది. ఇండియన్ హైవే అంటూ చిత్రించినదీ భేష్ అనిపించుకుంది.

జీవితంలో సందేహాలుంటాయి. సమస్యలతో జతకడుతుంటాయి. సంతోషాలూ ఉంటుంటాయి. మేలిమి బాటలో మనల్ని నడిపిస్తుంటాయి.

కుంగకుండా, మరీ పొంగిపోకుండా నిభాయించు కోవడంలోనే మనిషి తత్వం పరిమిళిస్తుందని చెప్తూ ఒక చిత్రం దిగువన ఆమె రాసిన వ్యాఖ్య ఆమె నిశిత పరిశీలనకు ఉదాహరణ.

కళల ప్రాముఖ్యాన్ని వెల్లడించే శ్లోకంలో....

వశ్యాకరణ, దృశ్యకరణ, విద్వద్‌జ్ఞాన అనే మూడు పదాలు కనిపిస్తాయి. వాటి సారాంశం హేమ చిత్రాల్లో ఉండటమే పరమోన్నత స్థాయికి, స్థితికి సూచికలని మనం భావించవచ్చు.

వీటితోపాటు సమకాలీన సమాజ ధోరణులను తన చిత్రరూపాల్లో కనబరిచారు. వలస సమస్యపైన పూర్తిగా దృష్టికేంద్రీకరించారు. అన్ని పరిస్థితులూ బాగుంటే సహజంగా ఎక్కడివారు అక్కడే ఉంటారు, మరెక్కడికో వెళ్లాలని ఎంత మాత్రమూ అనుకోరు. ఒకచోట నుంచి వేరొక ప్రదేశానికి వలస వెళ్లడానికి పరిస్థితి ప్రాబల్యమే! తీవ్రత ఎంత అనేది 1998లో పూర్తిగా అవగతమైంది ఆమెకి. అప్పటికి ఆమెకు పాతికేళ్ల వయసు.



# 'హేమమం'

పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు వలసలు పెరుగుతున్నాయంటే ఆర్థికమే మూలకీలకం. ఉపాధి కోసం కదలికలు ఎన్నో మార్పు చేర్పులు తెస్తున్నాయి. జీవితాల్ని పూర్తిగా మార్చివేస్తున్నాయి. ఈ పరిణామాల క్రమ పరంపర ఏ విధంగా తయారవుతోందన్నది ఆమె పెయింటింగ్‌లలో ప్రస్ఫుటమవుతుంటుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది.

***'వలసపాట' శ్రీనివాస్ అవలోకించినట్లు....***
***గాల్లో తేలాడే బుట్టలు***
***బరువెక్కిన బతుకుమీద***
***గాలిపటాల్లో నలుదిశలనూ వెదుకుతున్నాయి.***
***కాలం నడుస్తున్నా పని చిక్కని చేతిలో***
***పొట్ట కూడదీసుకొని***
***ఆశల మూటల్ని బరువుగా మోస్తూ***
***వలసబండి దడదడా కదిలిపోతుంది!***
***క్షణం తీరికలేని పరుగుల ఒరవడిలో***
***యాంత్రికం ఒక నియంత్రిత చర్య.***
***ఉరకల ప్రపంచంలో ఎవరికి వారే ఒంటరి!***

ఇదే నేపథ్యంలో – వలస బతుకులను హేమ చిత్రీకరించారు. ఆ శైలి ఎందరెందరినో తీవ్రంగా ఆలోచింపచేసింది. సహ అనుభూతి చెందేలా చేసింది. మనసును కదిలించి, సాయానికి ముందుకు అడుగువేసేంత సత్తువను ఇచ్చింది. రోమ్ నగరంలోని మాక్రో మ్యూజియంలో చిత్రప్రదర్శన వేళ ఇదే నిరూపితమైంది. ఆ పెయింటింగ్, ఫొటోలను చూసి విచలితులైనవారు అనేకమంది ఎంతగానో కదిలిపోయారు.

రోమ్‌కి ఒకప్పటి పేరు లాజియో. నదీ తీరాన విస్తరించిన ప్రాంతం. విభిన్న తీరు తెన్నులకు ఆలవాలం. అక్కడి ప్రదర్శనశాలలో హేమ ప్రసంగం చరిత్రాత్మకత సంతరించుకుంది. కారణం ఏమిటంటే – మన భారతదేశం నుంచి అప్పట్లో ఆ దేశ మ్యూజియం కార్యక్రమానికి వెళ్లిన ఏకైక కళాకారిణి ఆమె! భారత్ పేరు అంతటా మారుమోగేలా చేశారు.

తేనెటీగ, మనందరికీ తెలిసిన పేరు. ఎన్నో కళారూపాల్లో, సంగీత సాహిత్య నర్తన, ప్రక్రియల్లో కనిపించే / వినిపించే రూపు. పూలు, వాటిల్లోని పదార్థం, సేకరించడం, భద్ర పరచడం, ఆహారంగా తీసుకోవడం వరకే మనం తెలుసుకున్న అంశాలు. అదే తేనెటీగను విభిన్న రీతిన చిత్రీకరించిన మేటి హేమాహిరాణి. తేనెటీగలు పేర్చే విధానానికి సరికొత్త వ్యాఖ్యానం చెప్పారు. అందుకు 'ప్రదర్శన' అనే పేరు పెట్టారు. ఆస్వాదన తేనెటీగలదైతే, ఆ తీరు తెన్నుల దృశ్య ప్రదర్శన తనవంతు అంటూ కళారాధకులను మంత్రముగ్ధం చేయగలిగారు.

సరికొత్త భావనలకు దృశ్య ఆవిష్కరణలు చేసిన ఆ భారతీయ కళావేత్త ముగింపు చేదుగా పరిణమించింది. దేశంలో, విదేశాల్లో ఖండాంతర ప్రఖ్యాతి అందుకున్న కళాకారిణి చివరికి ఒకరోజు బొంబాయి మహానగరంలోని ఒకానొక మురుగుకాలువ సమీపాన దయనీయ కనిపించారు! నిజానికి తాను ఆ మరుసటి రోజునే అదే ఊళ్లోని ఒక భారీ కార్యక్రమానికి హాజరుకావలసిన అతిథిల్లో ఆమె ఒకరు.

ఎందుకో, ఏమిటో, ఏమైందో ఇప్పటికీ అంతుపట్టని ప్రశ్న!

'ఏ వార్త ఆర్తిని మోసుకుని వస్తుందో
ఏ వార్త కీర్తిని పతాకలా తెచ్చి చేతికి అందిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.
కొన్ని వార్తలు మన చేతులకు
ఆనంద పుష్పగుచ్ఛాలను అందించి వెళ్లిపోతాయి.
మరికొన్ని.... మన గుండెల్లో
వేదనా కంటకాలను గుచ్చుతూ లోపలే ఉండిపోతాయి.'

ఆమె అంతిమం ఈ కవితా పంక్తులను గుర్తుచేస్తూనే ఉంది. హేమ పరిపూర్ణ కళాకారిణి. తన పేరును, తీరును కలకాలం నిలిచేలా చేసుకున్న మహిళామణి.

ప్రారంభం, కొనసాగింపు మహోన్నతంగా ఉన్నప్పటికీ... ఆమె ముగింపు ఎందుకిలా అనేది మన హృదయాల్ని ఇంకా ఇంకా తొలుస్తూనే ఉంటుంది.

నాలుగు పదుల వయసు నిండీ నిండకుండానే, 42వ ఏట డిసెంబర్ 11న హృదయ విదారక స్థితిలోవెళ్లిపోవడం విధి వైపరీత్యం!!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



# మత రిజర్వే

**తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వం బీసీల గొంతు కోసి రిజర్వేషన్లు తగ్గించడమే కాకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డితో పోటీపడి బీసీ రిజర్వేషన్లలో 12 శాతం ముస్లింలకు ఇవ్వడానికి మరో అడుగు ముందుకు వేసింది. మళ్లీ ఇప్పుడు తమిళనాడుకు రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించేందుకు ఒక బృందాన్ని పంపినట్లు వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేశారు. స్థానిక సంస్థల్లో సింహభాగం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ ఫలం అందించే ప్రయత్నానికి కేసీఆర్ గట్టిగా సహకరించారు. దానివల్ల స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు తెలంగాణ వచ్చాక ఎప్పుడు లేని అన్యాయం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణన చేస్తానంటోంది. కులగణన కంటే ముందే బీసీలకు అశనిపాతంగా మారిన ఈ సమస్యను పరిష్కరించాలి.**

మరోవైపు రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఊపందు కుంటున్నది. ఇతర కులాల రిజర్వేషన్లు ముట్టుకోవడానికి కూడా సాహసించని రాజకీయ పార్టీలు బీసీల గొంతు కోయడానికి మాత్రం సిద్ధంగా ఉంటున్నాయి. ఇప్పుడు బీసీ నాయకులను ముందు పెట్టి అన్ని పార్టీలు నాటకాలను రక్తి కట్టిస్తున్నాయి. ఒవైసీ లాంటి మైనార్టీ నాయకుడు జై భీమ్ జై మీమ్ అన్నాడు గానీ, ఏనాడూ బీసీ కులాల గురించి మాట్లాడలేదు. పదవుల్లో ఉన్న కొందరు నాయకులు ఎప్పుడూ వివిధ కుల ఉద్యమాలను తమ పదవుల కోసం వాడుకోవడం తెలుగు నాట మనం చూస్తూనే ఉన్నాం.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం ఉండడమే కాక ఇవి అసలైన బీసీలకే, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రాకముందు ఎలాంటి పద్ధతి ఉందో అలాంటి పద్ధతిలో అమలైనప్పుడు మాత్రమే బీసీలు ఫలం పొందగలుగుతారు. బీసీ మేధావులుగా చలామణి అవుతున్న ఎవరూ కూడా ఈ విషయాన్ని ప్రస్తావన చేయడం లేదు. రాజ్యాంగం ప్రకారం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదని రోజూ అంబేద్కర్ను ఉదాహరించే వాళ్లు కూడా చెప్పడం లేదు. స్థానిక సంస్థల్లో ఒక మతం వాళ్లకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల వాళ్ల ఓట్లన్నీ గంపగుత్తగా వేసి గెలిపించుకుంటున్నారు. వాళ్లకి అవకాశం లేనిచోట కావాలని బీసీ కులాల నాయకులను ఓడిస్తున్నారు. ఇద్దరు పిల్లల రూల్ కూడా తీసేయడం వల్ల ఇది హిందూ బీసీలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రతి మండలంలో మైనార్టీ నాయకులను కో–ఆప్షన్ మెంబర్లుగా నియమించడం చట్టంలో లేకున్నా వైయస్సార్ ప్రభుత్వం సమయం నుంచి ఒక ఆనవాయితీగా మారిపోయింది. ఈ అంశంపై బీసీలంతా తక్షణం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అన్ని ఎన్నికల్లో ప్రత్యేక ఓటుబ్యాంకును ఏర్పాటు చేసుకునేందుకు బీసీలను చీల్చేసి వారి గొంతును నొక్కేశారు. అగ్రకులాల వాళ్లకు ఎలాగూ రిజర్వేషన్లు లేవు, రావు కాబట్టి 'రిజర్వేషన్లు ఎవరికిస్తే మాకేంటి?' అనుకుంటారు. గనుక వాళ్లు నోరు మెదపరు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు కోత పడదు కాబట్టి వాళ్లు మాట్లాడరు. బీసీ కులాల నోటికాడి ముద్దను గుంజి మైనార్టీలకు పంచాలన్నది ఆనాడు కేసీఆర్ వ్యూహం. మైనార్టీల అభివృద్ధికి నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టకుండా ఇలాంటి తాయిలాలు ఇచ్చి ఓటు బ్యాంకుగా మార్చుకున్నారన్నది సత్యం. ఏ ముస్లిం నాయకుణ్ణైనా అడిగితే– 'భారత్ లౌకికవాదం తమకు ఏమీ లాభం చేకూర్చలేదనే' అంటాడు. మరి ముస్లింల అభివృద్ధి నిరోధక శక్తి ఎవరు? లౌకికవాద ఓటు బ్యాంకు రాజకీయమా? ముస్లింల స్వయంకృతాపరాధమా?

డాక్టర్ అంబేద్కర్ ఒకవేళ ఆనాడు ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే రాజ్యాంగంలోనే పొందుపరిచేవారు. 29, 30వ రాజ్యాంగ అధికరణాల ప్రకారం అల్పసంఖ్యాక వర్గాల హోదా ఉన్నవాళ్లకు విశేషావకాశాలు, హక్కులు, లాభాలు ఎలా వచ్చాయో వాటి వివరణ ఉంది. ఎస్సీలకు రిజర్వేషన్లు ఇవ్వడం వెనుక ఉన్న తర్కం, హేతుబద్ధత భిన్నంగా ఉంది కాబట్టే బాబాసాహెబ్ ఈ విషయంలో పోరాటం చేసారు. శతాబ్దాలుగా ఈ జాతులు అధికారంలో లేవు. వారికి కనీస సదుపాయాలు లేవు. వారిపట్ల కొందరు అమానవీయంగా ప్రవర్తించారు కాబట్టి ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ రక్షణ పరిధిలో రిజర్వేషన్లు కల్పించారు. ఇలాంటివేవీ ముస్లింలు ఎన్నడూ ఎదుర్కోలేదు. ఈ రిజర్వేషన్లు మత రాజకీయాలకు వేదిక అయితే రేపు మళ్లీ తెలంగాణలో రజాకార్ రాజ్యమే! బీసీల సమస్యలపై ఎన్నో పుస్తకాలు రాసిన బి.ఎస్.రాములు వంటి 'సాధు రచయిత'ను ముందు పెట్టి ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ బీసీలకు ఎలాంటి మేలు చేయకపోగా, బీసీల రిజర్వేషన్లను




Uddhav Thackeray questions PM Modi over safety of Hindus in Bangladesh



# షన్లతో బీసీలకు ముప్పు


ధ్వంసం చేసే విధంగా మారడం ఆత్మహత్యా సదృశం. నాడు కేంద్రంలో రాజేంద్రసచార్ కమిటీ వేసి ముస్లిం సంతుష్టీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకున్నట్టే, సుధీర్ కమిటీ పేరుతో కేసిఆర్ అదే పని చేశారు.

తెలంగాణలో 'తమిళనాడు తరహా రిజర్వేషన్లు' తెస్తామంటూ అక్కడి పరిస్థితులను తెలంగాణతో పోల్చకుండా తమిళనాడులో ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చాలా తతంగం జరిగింది. 1969లో ఏఎన్ సత్తనాథన్ చైర్మన్ గా బీసీ కమిషన్ ను అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అది పూర్తిగా బీసీలకు మేలు చేయడానికే. ఇక్కడేమో బీసీ కమిషన్ భుజం మీద తుపాకీ పెట్టి మైనార్టీ రిజర్వేషన్లకు తెర తీశారు. నాటి నత్తనాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ కోటా 25 నుండి 31 శాతానికి పెంచింది. ఎస్సీ కోటా 16 నుండి 18 శాతానికి పెంచగా అది 49 శాతానికి చేరింది. 1980లో మళ్లీ బీసీ రిజర్వేషన్ కోటా 31 నుండి 50 శాతానికి పెంచగా మొత్తం రిజర్వేషన్లు 69 శాతం అయ్యాయి. ఆ తర్వాత 1992లో సుప్రీం కోర్టులోకి వచ్చిన ఇందిరా సహనీ కేసులో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదంటూ అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ఈ తీర్పుకు భయపడ్డ నాటి తమిళ సర్కారు 1993లో ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపగా, 76వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అంశం 9వ షెడ్యూల్లో చేరింది. దానివల్ల ఈరోజు తమిళనాడులో బీసీలకు 30 శాతం రిజర్వేషన్లలో 26.5 శాతం బీసీ (జనరల్) వాళ్లు అనుభవిస్తుండగా, బీసీ (ముస్లిం) లు కేవలం 3.5 శాతం మాత్రమే పొందుతున్నారు. మిగతా ఎంబీసీలు 20 శాతం, ఎస్సీలు, ఎస్టీలు 19 శాతం రిజర్వేషన్లు లబ్ది పొందుతున్నారు. మరి తెలంగాణలో కేవలం ముస్లిం మైనార్టీలకే 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ తమిళనాడును సాకుగా చూపి కేసీఆర్ భంగపడ్డారు.

తమిళనాడు సిద్ధాంతమే ఆధారమైతే ఇప్పటికే తెలంగాణలో మైనార్టీలు సుప్రీంకోర్టులో కేసుండగానే 4 శాతం రిజర్వేషన్లను అనుభవిస్తున్నారు. తమిళనాడులో ముస్లిం బీసీ కోటా 3.5 శాతం మాత్రమే. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు అక్కడి ప్రభుత్వం న్యాయంగా రిజర్వేషన్లు ఇస్తున్నది. తెలంగాణలో బీసీ కులాలను ముంచేస్తూ మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తే, మిగిలిన పార్టీలన్నీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ఓటుబ్యాంకు రాజకీయం కాకపోతే మరేమిటి? 2001 నుండి 2011 వరకు తెలంగాణలో హిందువుల జనాభా కన్నా ముస్లింల జనాభా వృద్ధిరేటు ఎక్కువగా ఉంది. 2001లో 85.84 శాతం నుండి హిందూ జనాభా 2011లో 85.09కు పడిపోయింది. అదే ముస్లిం జనాభా 2001లో 12.43 శాతం ఉండగా, 2011 లో 12.68 శాతానికి చేరింది. ఇలాంటి స్థితిలో మత ప్రాతిపదికపై పెంచుతున్న ఈ రిజర్వేషన్లు వెర్రితలలు వేస్తే భవిష్యత్తులో రెండు వర్గాల మధ్య శాశ్వత ఘర్షణగా స్థిరం అవుతుంది.

కమ్యూనిస్టు నేత, నాటి కేరళ ముఖ్యమంత్రి ఈఎంఎస్ నంబూద్రిపాద్ కేరళలోని మల్లప్పురం, కోజికోడ్, పాలక్కాడ్ జిల్లాలలో ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలను కలిపి ఓ జిల్లాగా ఏర్పాటు చేసారు. దానివల్ల అక్కడ ఇప్పుడు ఓ చిన్నపాటి పాకిస్తాన్ ఏర్పడి, మరో కశ్మీర్ అక్కడి నుంచి హిందువులు వలస వెళ్లిపోయారు. వేలాది హిందూ కుటుంబాలు ధ్వంసానికి గురయ్యాయి. ఇప్పుడు తెలంగాణలో సంతుష్టీకరణలో భాగంగా అమలు చేయబోయే రిజర్వేషన్లు ఏ పరిణామాలను సంతరించుకుంటాయో చెప్పలేం!

ఇప్పటికే మైనార్టీ వ్యవస్థల పేరుతో పాఠశాలలు, కళాశాలలు, వైద్య కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు నడుస్తున్నాయి. ప్రత్యేకంగా వీటి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల గ్రాంటును మంజూరు చేస్తున్నాయి. వీటిని నడిపే మైనార్టీ ధనవంతులు ఎంతమంది బీద ముస్లింలకు మేలు చేస్తున్నారనే విషయం పరిశీలించాల్సిన ప్రభుత్వాలు ఇలా ఓటుబ్యాంకు రాజకీయాలకు దిగజారిపోవడం విడ్డూరం. బీదవాళ్లకు "చేపను దానం చేయడం కన్నా చేపలు పట్టడం నేర్పించాలన్న" చైనా సామెత తెలియని మన నాయకులు స్వతంత్ర భారతంలో ఇలాంటి వాటిని పెంచి పోషిస్తున్నారు. వైఎస్ ఇచ్చిన 5 శాతాన్నే సుప్రీంలో సవాలు చేశారు. మతం పేరున ఇచ్చే ఈ రిజర్వేషన్లకు పేరు ఏం పెట్టుకున్నా పరోక్షంగా లక్ష్యం అదే అవుతుంది. అగ్రవర్ణ పేదలకే ఈ సౌకర్యం కల్పించడాన్ని రాజ్యాంగంలోని 14, 15 అధికరణాలు అంగీకరించవు. వైజ్ఞానికంగా వెనుకబడ్డ వాళ్లకే రిజర్వేషన్లని ఈ అధికరణాలు చెప్పగా, మండల్ కమిషన్ నివేదిక ఇచ్చిన బిందేశ్వరీ ప్రసాద్ స్వయంగా పెట్టిన హద్దు 27 శాతమే. 'దున్నేటపుడు దూడల్లో.. మేసేటప్పుడు ఎద్దుల్లో ... కలిపే ఈ రాజకీయ కుట్రను తెలంగాణ బీసీలు తెలుసుకుంటే మంచిది!



డా॥ పి. భాస్కరయోగి
ప్రముఖ కాలమిస్ట్



# తిక్క కుదిరింది!

ఉదారవాదులో.. ఊసరవెల్లులో ఎవరైతేనేం..! వీళ్లకి రోజులు అంతా బాగాలేవు. అమెరికాలో అయితే వీళ్లకి అసలు రోజులే కావు. మసాచుసెట్స్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్)లో ఈ మధ్య ఒక ఉదంతం జరిగింది. మిగతా ఎవరైనా అయితే మనకి ఆట్టే పట్టింపు అక్కర్లేదు. ఈ ఉదంతంలో కేంద్రబిందువు భారతీయ యువకుడు. ఆ సంస్థలో పరిశోధక విద్యార్థి, భారతీయ మూలాలు కలిగిన ప్రహ్లాద్ అయ్యంగార్‌ని దాదాపు రెండేళ్లు బహిష్కరించింది. ఇందుకు కారణం తెలిస్తే కొంచెం వింతగానే ఉంటుంది. ఆ సంస్థ ఒక మేగజైన్‌ని వెలువరించింది. అందులో ఇతడు ఒక వ్యాసం రాశాడు. అదే కొంప ముంచింది. ఆ వ్యాసం పాలస్తీనాను సమర్థిస్తూ రాశాడు మరి! ఫలితంగా జనవరి 2026 వరకు క్యాంపస్‌లోకి రాకుండా బహిష్కరించారు. ఐదేళ్ల ఇచ్చే నేషనల్ ఫౌండేషన్ గ్రాడ్యుయేట్ రిసెర్చ్ ఫెలోషిప్‌కు కూడా ఇతడిని అనర్హుడిని చేశారు. పనిలో పనిగా ఆ మేగజీన్‌ను కూడా నిషేధించారు.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్‌లో పరిశోధన చేస్తున్న ప్రహ్లాద్‌ను నిరుడే సంస్థ నుంచి బహిష్కరించారు. విషయం కాస్త ఆలస్యంగా తెలిసింది. అన్నట్టు మేగజీన్‌లో వ్యాసం వెలగబెట్టినందుకే కాదు, అంతకుముందు సంస్థ ప్రాంగణంలో జరిగిన పాలస్తీనా అనుకూల ప్రదర్శనలో పాల్గొన్నందుకు కూడా ప్రహ్లాద్‌ని శాంపిల్‌గా బయటకు పంపారు. తరువాత రాసిన వ్యాసంలో అతడు వాడిన భాష, ప్రయోగించిన పదాలు ప్రాంగణంలో హింసను ప్రేరేపిస్తున్నట్టే ఉన్నాయని సంస్థ నిర్వాహకులు ఆరోపించారు. ఇదే విషయాన్ని మేగజీన్ సంపాదక మండలికి కూడా మిట్ డీన్ డేవిడ్ వారెన్ రాండల్ తెలియచేశాడు. ఈ వ్యాసంతో పాటు పాప్యులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా సంస్థ చిహ్నం కూడా ప్రచురించారు. అదొక ఉగ్రవాద సంస్థ అని అమెరికా దేశీయాంగ శాఖ వెల్లడించింది. అయితే తన వ్యాసంతో పాటు ప్రచురించిన చిహ్నాలు, ఫోటోలు తాను ఇచ్చినవి కావని ప్రహ్లాద్ చెబుతున్నాడు. సంస్థ చర్య అందరిని కలత పరిచిందని కూడా అభిప్రాయపడ్డాడు. ఈ సస్పెన్షన్ గురించి చాన్సలర్‌కు మరొకసారి విజ్ఞప్తి చేస్తామని, ఇజ్రాయెల్ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల మీద ఇలా ఆంక్షలు విధించకుండా పిలుపునివ్వాలని వివిధ సంఘాలను కోరామని కూడా చెప్పాడు. ఈ పిలుపు వల్లే కాబోలు డిసెంబర్ 9న కేంబ్రిడ్జ్ సిటీ హాల్‌లో ప్రదర్శన కూడా జరిగింది. యథాప్రకారం కొందరు నెటిజన్లు ప్రహ్లాద్ బహిష్కరణ గురించి గగ్గోలు పెడితే, ఇంకొందరు తగిన శాస్తి చేశారని అధికారులను మెచ్చుకున్నారు. ప్రహ్లాద్ బహిష్కరణ న్యాయమైనదే అంటూ వచ్చిన వ్యాఖ్యలలో కొన్ని గమనించదగినవే. 'భారతీయ మూలాలు ఉన్న ఒక వ్యక్తి, ముస్లింల దాడికి గురైన కులం నుంచి వచ్చిన వ్యక్తి హమాస్ అనే ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా వ్యవహరించడం ఏమిటి?' అని ప్రశ్నించింది. అసలు ఈ ప్రదర్శన చూస్తే ఓకిజం తర్కాన్ని, హేతువును ఎంత దారుణంగా హత్య చేస్తున్నాయో కూడా ఇట్టే అర్థమవుతుందని కూడా కొందరు వ్యాఖ్యానించారు. అసలు నాగరిక సమాజంలో ఉగ్రవాదం ఏమిటి? దానిని సమర్థించడం ఏమిటి అని కొందరు విమర్శించారు. గాజా మీద, సిరియా మీద అంత ప్రేమే ఉంటే అక్కడికే పోవచ్చునని కొందరు రాశారు. మరొక వ్యాఖ్య ఇదంతా ఎందుకు? ముందు అతడిని అరెస్టు చేసి లోపల పడేయండి అంటూ వచ్చింది. శుభం.

# సర్వే ముంగిట

ఇప్పుడు రాజస్తాన్‌లోని అతలా మసీదు వంతు. అతలా మసీదు నిజానికి అతలా దేవి ఆలయమని, దీనినే కూల్చి మసీదుగా మార్చారని ఆరోపిస్తూ జౌన్‌పూర్ జిల్లా సీనియర్ డివిజన్ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఈ మసీదులోను సర్వే చేసే అంశం మీద కోర్టు డిసెంబర్ 16న తుది నిర్ణయం ప్రకటిస్తుంది. స్వరాజ్ వాహిని అనే ప్రజా సంఘం (ఉత్తరప్రదేశ్) ఈ పిటిషన్ దాఖలు చేసింది. 13వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని రాజా విజయచంద్ర నిర్మించారని, ఫిరోజ్ షా తుగ్లక్ మసీదుగా మార్చాడని పిటిషన్‌లో పేర్కొన్నారు. రామ్‌సింగ్ కేసు వాదిస్తున్నారు. ఇప్పుడు సర్వేకు

# టిబెట్‌కు స్వాతంత్ర్యం

సరిహద్దు సమస్యల గురించి భారత్–చైనా ఎన్ని దఫాలు చర్చలు జరిపినా నిష్ప్రయోజనమని, ఎలాంటి సత్ఫలితాలు రావని 'అఖండ టిబెట్'ను రెండు దేశాలు గుర్తిస్తేనే మొత్తం సమస్యలకి పరిష్కారం లభిస్తుందని ధర్మశాల కేంద్రంగా పని చేస్తున్న టిబెట్ ప్రవాస ప్రభుత్వం అభిప్రాయ పడింది. ఈ అంశాన్ని ప్రభుత్వ అధికార ప్రతినిధి దోల్మా గ్యారీ డిసెంబర్ 10వ తేదీన వెల్లడించారు. చైనాతో శాశ్వతంగా శాంతి కొనసాగాలంటే ఒక్కటే

# లాలూ సంస్కారం!



కుసంస్కారంతో మాట్లాడడం ఆర్‌జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కొత్త కాదు. గతంలో బిహార్ రోడ్లను హేమమాలిని బుగ్గలతో పోల్చి అందరి చేతా చీవాట్లు తిన్నాడు. అయినా కాస్త కూడా బుద్ధి రాలేదు. లోక్‌సభ ఎన్నికలలో చతికిల పడిపోయింది అనుకున్న బీజేపీ ఒక్కసారిగా మళ్లీ బిహార్, యూపీలలో పుంజుకోవడంతో మతి చెడిన లాలూ బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ మీద చెత్త వ్యాఖ్య చేశాడు. డిసెంబర్ 15 నుంచి నితీశ్ మహిళా సంవాద్ యాత్ర మొదలుపెట్టారు. ఈ విషయం మీడియా లాలూకి చెప్పింది. అంతే వెంటనే, నితీశ్ అక్కడి వెళ్లి వాళ్లందరినీ చొంగ కార్చుకుంటూ చూస్తాడు అన్నాడు లాలూ. వచ్చే ఏడాది నవంబర్‌లో జరిగే ఎన్నికలలో తమ కూటమికి 225 సీట్లు వస్తాయని నితీశ్ అంటున్నారు కదా అంటే, ముందు ఆయన్ని వెళ్లి మహిళా సంవాద్ యాత్ర సమయంలో మహిళలని చొంగ కార్చుకుంటూ చూడమనండి అన్నాడు లాలూ. ఇది కదా లాలూ అసలు రూపం అని అంతా మండిపడుతున్నారు.

## మరొక మసీదు



నిర్ణయం తీసుకుంటే పోలీసు బందోబస్తు మాత్రం ఉండాలని అడ్వకేట్ కోరారు. సంభాల్ అనుభవం అలాంటిది మరి!

## దుర్గాడిలో ఉన్నది ఆలయమే, మసీదు కాదు



మహారాష్ట్రలోని దుర్గాడి కోట రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతుందని, అది మజ్లిస్ ఎ ముషావరత్ ట్రస్ట్‌ది కాదని కల్యాణ్ సివిల్ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు 48 ఏళ్ల పాటు న్యాయస్థానంలో నానింది. అయితే తాము బొంబాయి హైకోర్టుక వెళతామని వెంటనే ట్రస్ట్ ప్రకటించింది, అది వేరే విషయం. కొండ మీద ఉన్న ఆ కోటలో దుర్గామాత ఆలయంతో పాటు ఒక మసీదు, దర్గా కూడా ఉన్నందువల్ల అది తమ ట్రస్టుకే చెందుతుందని వాదిస్తూ 1976 పిటిషన్ దాఖలు చేశారు. నిజానికి అంతకు పదేళ్ల క్రితం థాణే కోర్టులో న్యాయ పోరాటం మొదలయింది. అప్పుడే కలెక్టర్ ఇక్కడ దుర్గామాత ఆలయం ఉందని ధృవీకరించారు. అంటే మసీదు తరువాత వచ్చి కూర్చుంది. తాజా తీర్పు వెలువడగానే బీజేపీ, శివసేన కార్యకర్తలు వెంటనే ఆరతి కార్యక్రమం చేపట్టారు.

## ప్రకటించడమే పరిష్కారం



మార్గమని అదే ఐక్య టిబెట్‌ను గుర్తించడమేనని ఆమె అన్నారు. గ్యారా రక్షణ మంత్రి బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. 1914లో బ్రిటిష్ ఇండియాతో టిబెట్ ఒప్పందం చేసుకుందని, దాని టిబెట్ సంతకం చేసిందని, దాని ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగంగా అంగీకరించిందని గ్యారా తెలియ చేశారు. సరిహద్దు సమస్య శాశ్వత పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకుని చైనా కూడా అఖండ టిబెట్ స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని ఆమె కోరారు. ఇటీవల టిబెట్ కార్యనిర్వాహక అధ్యక్షురాలు కూడా ఈ విషయం మీడియా ఎదుట ప్రస్తావించారు. భారత్, చైనా దేశాల మధ్య జరిగే అన్ని చర్చలలోను కేంద్ర బిందువు టిబెట్ అంశమేనని పేర్కొనడం గమనార్హం. దలైలామాకు నోబెల్ శాంతి పురస్కారం వచ్చి 35 సంవత్సరాలు అయిన సందర్భంగా ఫిజీ, న్యూజిలాండ్ ఎంపీల బృందం ధర్మశాల వచ్చినప్పుడు ఈ విషయాలు చర్చకు వచ్చాయి. వీరి కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి సురేశ్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమన్న అంశం తిరుగులేనిదని టిబెట్ కేంద్ర అధికార యంత్రాంగం స్పష్టంగా ప్రకటిస్తూ ఉంటుంది. కాగా, వచ్చే సంవత్సరం దలైలామా 90వ జన్మదినం. ఈ సందర్భంగా ప్రపంచ దయా దినోత్సవం నిర్వహించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## కురుక్షేత్రం, భోపాల్‌ల్లో అపూర్వ విశ్వ గీతాపఠన ఉత్సవం

కురుక్షేత్రం అంటే హిందువులకు కౌరవ పాండవ సమరమే కాదు, అర్జునుడికి కృష్ణభగవానుడు బోధించిన భగవద్గీత కూడా గుర్తుకు వస్తుంది. డిసెంబర్ 11న అక్కడే అపూర్వమైన రీతిలో గీతా పఠనం జరిగింది. ది గ్లోబల్ గీతా పఠనం–అష్టాదశి శ్లోక కార్యక్రమంలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన 18,000 మంది బాలబాలికలు పాల్గొన్నారు. హరియాణాలోని ధర్మక్షేత్ర–కురుక్షేత్రలో ఈ కార్యమ్రం జరిగింది. కురుక్షేత్రలో కేశవపార్కు పేరుతో గీతా సందేశాలతో ఒక దర్శనీయ స్థలం ఏర్పాటవుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ వెల్లడించారు. 5,162 సంవత్సరాల క్రితం ఇదే రోజున కృష్ణుడు గీతను బోధించాడని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**కర్మయోగం అధ్యాయాన్ని పఠించిన ఐదువేల మంది**

గీతా జయంతి సందర్భంగా మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 5000 మంది ఆచార్యులు గీతలోని కర్మయోగం (మూడో అధ్యాయం) పఠించారు. మోతీలాల్ నెహ్రూ స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇది గిన్నిస్ బుక్‌లో ఎక్కింది.





# ఉమ్మడి పౌరస్మృతి గురించి చెప్పిన

ఆయన పేరు శేఖర్‌కుమార్ యాదవ్. అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్నారు. ఇటీవల ఆయన మీద దేశంలోని వీర సెక్యులరిస్టులంతా మాటల దాడి మొదలుపెట్టారు. ‘ఉమ్మడి పౌరస్మృతి నిర్మాణంలో రాజ్యాంగ అనివార్యత అన్న అంశం మీద వీహెచ్‌పీ ఈ సమావేశం ఏర్పాటు చేసింది. అసలు ఉమ్మడి పౌరస్మృతి మీద దేశ ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఇలాంటి సదస్సులు వీహెచ్‌పీ కొద్దికాలంగా ఏర్పాటు చేస్తున్నది. డిసెంబర్ 8న ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆ క్రమంలోనిదే. ఇదే సెక్యులర్ ముఠాకి నచ్చడం లేదు. కపిల్ సిబల్ అనే ఎస్‌పీ ఎంపీ, సుప్రీంకోర్టు న్యాయవాది అయితే జస్టిస్ యాదవ్ మీద ఏకంగా అభిశంసన తీసుకువస్తానని బెదిరించాడు. డిసెంబర్ 13న అందుకోసం 55మంది విపక్ష ఎంపీల సంతకాలతో నోటీసు ఇచ్చారు కూడా ఇక ప్రజాస్వామ్యాన్ని అడ్డం పెట్టుకుని మతోన్మాదాన్ని పెంచి పోషించే రాజకీయ నేతల సంగతి సరేసరి. ఇంతకీ జస్టిస్ యాదవ్ ఏం చేశారు? ఆయన ఈ దేశాన్ని మెజారిటీ పాలిస్తుంది అన్నారట. ప్రయాగ్‌రాజ్‌లో విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆ మాట అన్నారన్నది వీళ్లందరూ కోరస్‌గా చేస్తున్న ఆరోపణ. జస్టిస్ యాదవ్ వ్యాఖ్యల మీద సుప్రీంకోర్టు కూడా అలహాబాద్ హైకోర్టును వివరణ కోరింది. అయితే మీ ఆరోపణలన్నీ అబద్ధమే, ఆయన చట్టవ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేదని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అలోక్ కుమార్ తిప్పికొట్టారు.

వార్తాపత్రికలలో వచ్చిన వివరాలను బట్టి తాము ఈ అంశాన్ని తీసుకున్నామని సుప్రీంకోర్టు ప్రకటించింది. డిసెంబర్ 8న జరిగిన ఆ సమావేశంలో ఉమ్మడి పౌరస్మృతి వల్ల మత సామరస్యం వెల్లివిరుస్తుంది. స్త్రీపురుష సమానత్వానికి అవకాశం ఉంటుంది. అలాగే సెక్యులరిజానికి రక్షణ ఉంటుంది అన్నారు. అయితే ఒకరోజు తరువాత అదే సమావేశంలో జస్టిస్ యాదవ్ ఇచ్చిన ప్రసంగం అంటూ వేరొక వీడియో జనంలోకి వచ్చింది. అది వైషమ్యాలు రెచ్చగొట్టేదేనని సెక్యులరిస్టుల ఉదార వాదుల ఆరోపణ.

కొన్ని పత్రికలలో ప్రయాగ్‌రాజ్‌లో ఆయన ఏమన్నారో అచ్చయింది. ‘ఇది (ఈ దేశం) హిందుస్తాన్ అని చెప్పడానికి నాకు ఎలాంటి సంకోచం లేదు. హిందుస్తాన్‌లో నివసించే అధిక సంఖ్యాకుల ఆకాంక్షల మేరకే ఇక్కడ వ్యవహార సరళి ఉంటుంది. ఇదే చట్టం. చట్టం మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకే నడుస్తుంది. కుటుంబం లేదా ఒక సమాజం కోణం నుంచి చూడండి. మెజారిటీ ప్రజల సంక్షేమం, ఆనందమే ఆమోదయోగ్యంగా ఉంటుంది.’ ఈ మాటలు కూడా ఆయన ఉపన్యాసంలో ఉన్నాయి. దీనితో పాటు మనం, మనం భగద్గీత, వారు (ముస్లింలు) వారి ఖొరాన్ వంటి మాటలు కూడా ఆయన నోటి నుంచి వచ్చాయి అంటున్నారు సెక్యులర్లు.


అయితే ఇక్కడ మైనారిటీలను దేశం నుంచి వెళ్లగొట్టాలని, హిందూ గ్రంథాలకు వ్యతిరేకంగా ఎవరైనా మైనారిటీ మాట్లాడితే పీక కొయ్యమని ఆయన అనలేదు. అయినా ఇప్పుడు ముస్లిం పార్టీల నేతలంతా గగ్గోలెత్తిస్తున్నారు. జస్టిస్ యాదవ్‌ను అభిశంసించాల్సిందిగా కోరుతూ శ్రీనగర్ ఎంపీ ఆగా సయ్యద్ రుహుల్లా మెహ్దీ పార్లమెంటులో ఒక తీర్మానం ప్రవేశ పెడతాడట. ఈ తీర్మానానికి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలన్నీ కొమ్ము కాస్తాయని డిసెంబర్ 10న శ్రీనగర్ ఎంపీ చెప్పారు. ఇక మన హైదరాబాద్ ఎంపీ, మరీ పెద్ద

# బెంగాల్‌లో పూరి తరహా ఆలయమట!

వచ్చే ఏడాది ఏప్రిల్ 30న అక్షయ తృతీయ సందర్భంగా, రాష్ట్రంలోని దిఘా అనే చోట నిర్మించిన పూరీ జగన్నాథ తరహా ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిసెంబర్ 12న ప్రకటించారు. ఆ రోజు ఆమె దిఘాలో ఆలయం నిర్మాణం ఎంతవరకు వచ్చిందో వెళ్లి స్వయంగా చూసి వచ్చారు. ఈ నిర్మాణం పనిలో ఇస్కాన్ కోల్‌కతా నగర శాఖ అధ్యక్షుడు రాధారమణ్ కూడా సభ్యునిగా ఉన్నారు. చిత్రం ఏమిటంటే రూ 250 కోట్లు ఈ ఆలయ నిర్మాణం కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చింది. ఒడిశా సరిహద్దులలోనే సాగర తీరంలోని 20 ఎకరాల స్థలంలో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. సంప్రదాయ బద్ధంగా స్వామివారి లోగిలిని ఊడ్చే బంగారు చీపురు కోసం తాను స్వయంగా రూ. 5 లక్షలు ఇస్తున్నట్టు కూడా మమతా బెనర్జీ ప్రకటించారు. నిజానికి పూరీలో రథయాత్ర సమయంలో మూడు రథాలను బంగారు చీపుళ్లతో శుభ్రపరుస్తారు. అయితే దిఘా జగన్నాథ ఆలయం పూరీ ఆలయానికి ఎంత మాత్రం నమూనా కాలేదని బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి విమర్శించారు. పూరీ ఆలయం చార్ ధామ్‌లలో ఒకటిగా చెప్పుకుంటామని, దిఘా ఆలయం అందుకు ప్రత్యామ్నాయం మాత్రం కాలేదని అన్నారు. అలాగే మతాలకు సంబంధించిన నిర్మాణాల కోసం ప్రజాధనం వినియోగించరాదని కూడా అధికారి అన్నారు.



# పాకిస్తాన్



1947లో దేశ విభజన జరిగిన తరువాత చాలామంది హిందువులు పాకిస్తాన్‌లో ఉండిపోయారు. తరువాత ఇక్కడకు వచ్చేశారు. ఆ దేశ జనాభా 24 కోట్లు. అత్యధిక జనాభా కలిగిన దేశాలలో ఇది ఐదో స్థానంలో ఉంది. వీరిలో 90 శాతం ముస్లింలు.

# జడ్జి మీద సెక్యులర్ల మాటల దాడి



సెక్యులర్ అయితే తన నోటి వాటం మరొకసారి ప్రదర్శించాడు. ఇలా మాట్లాడే న్యాయమూర్తులు ఉన్న దేశంలో మైనారిటీలకు న్యాయం దక్కుతుందని ఎలా అనుకోగలం? అంటూ నోరు పారేసుకున్నాడు.

హిందూధర్మం గురించి, రామజన్మ భూమి గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా నీచమైన భాషలో పలువురు ముస్లిం మతోన్మాదులు, ముల్లాలు ప్రకటనలు చేసినప్పుడు లేని రోషం వీళ్లందరికీ ఇప్పుడే ఎందుకు వచ్చింది? కొన్ని ముస్లిం మతోన్మాద సంస్థలైతే ఈ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పలేదా? అప్పుడేమై పోయాయి, ఈ కంపు నోళ్లు? అసలు ఈ దేశంలో హిందువులు మెజారిటీలు అన్న మాట మరచి పోవాలా? లేకపోతే ఆ మాట బయటకి అనడమే నేరమా? జస్టిస్ యాదవ్‌కు హిందూధర్మం పట్ల గౌరవం ఉంది. దాని గురించి మాట్లాడారు. ఆయనకు భావప్రకటనా స్వేచ్ఛ వర్తించదా? నిజానికి ఆయన గతంలోను ఇలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అవి కూడా ముస్లిం మతోన్మాదులను మించిన ఈ హిందూ సెక్యులర్ , ఉదారవాదులకు కలిగించినవే. కాబట్టి ఆయన మీద ప్రతీకారం కోసం ఎదురు చూస్తున్నట్టే ఉంది.

2021లో జస్టిస్ యాదవ్ ఇచ్చిన ఒక తీర్పు చూద్దాం. గోవులని చంపిన నేరానికి అరెస్టయిన ఒకడికి బెయిల్ నిరాకరిస్తూ ఇచ్చిన తీర్పు అది. అసలు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి అన్నారా తీర్పులో. గోవుల ప్రత్యేకత ఏమిటో శాస్త్రవేత్తలు కూడా చెప్పారని, ప్రాణవాయువును తీసుకుని, తిరిగి బొగ్గుపులుసు వాయువును కాకుండా ప్రాణవాయువునే బయటకి వదిలే ఏకైక జంతువు ఆవు అని జస్టిస్ యాదవ్ పేర్కొన్నారు. పంచగవ్యతో ఎన్నో రోగాలు నయమవుతాయని కూడా ఆయన అన్నారు. దేశ సంపద గోసంతతి రక్షణ మీద ఆధారపడి ఉందని కూడా అభిప్రాయపడ్డారు. రామాయణ భారతాలను, గీతను పాఠశాలల్లో బోధించాలని కూడా ఒక తీర్పులో ఆయన పేర్కొన్నారు.

కొసమెరుపు: ఈ దేశంలో ఉదారవాదులు, సెక్యులరిస్టులు, చాలా మంది న్యాయనిపుణులు దివాంధులే. ఆకాశ్ జాతవ్ అనే ఒక వ్యక్తికి జస్టిస్ యాదవ్ బెయిల్ మంజూరు చేశారు. ఇంతకీ జాతవ్ అరెస్టయినది– హిందూ దేవతలను ఫేస్‌బుక్‌లో అవమానించే విధంగా పోస్టులు పెట్టిన కారణంగా. కానీ దానిని జస్టిస్ యాదవ్ భావ ప్రకటనా స్వేచ్ఛగా పేర్కొన్నారు. కాబట్టి ఇక్కడ ఉన్నది పచ్చి ముస్లిం బుజ్జగింపు ధోరణి మాత్రమే. న్యాయం కాదు. ధర్మం అసలే కాదు. కేవలం బుజ్జగింపు. ఆ పేరుతో మెజారిటీలను కించపరచడం.

# సైన్యంలో హిందువులు ఉన్నారట



అందులో సున్నీలదే మెజారిటీ. హిందువులు, క్రైస్తవులు, సిక్కులు మైనారిటీలు. హిందూ జనాభా 1.18 శాతం. చిత్రం ఏమిటంటే ఇటీవల కాలంలో పాకిస్తాన్ సైన్యంలో హిందువుల సంఖ్య బాగా పెరిగిందని చెబుతున్నారు. ఆ దేశ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడిగా ముస్లిం మాత్రమే ఉండాలి. ముస్లింలతోనే ఏర్పాటైన సైన్యం మొదట్లో ఉండేది. అయితే 2000 సంవత్సరం నుంచి హిందువులను కూడా చేర్చుకోవడం ఆరంభించారు. ప్రస్తుతం పాకిస్తాన్ సైన్యంలో ఉన్న హిందువులు 200 మంది. రెండొందలే అనుకోవద్దు. ఆ దేశ మొత్తం సైనిక బలగాన్ని బట్టి ఈ సంఖ్య ఎక్కువే. 2006లో హిందువు దానిష్ కెప్టెన్ అయ్యారు. అదొక మలుపుగా చెబుతారు. 2022లో మేజర్ డాక్టర్ కైలాష్ కుమార్, మేజర్ డా. అనిల్‌కుమార్‌లను లెఫ్టినెంట్ కల్నల్ హోదా పొందారు.





## 'బాబ్రీ మసీదులాంటిది బెంగాల్‌లో కట్టిస్తున్నా!'

టీఎంసీ నేత, ముఖ్యమంత్రి, వీర సెక్యులరిస్టు మమతా బెనర్జీ పూరీ తరహా ఆలయాన్ని రాష్ట్రంలో నిర్మిస్తుంటే అక్కడి మైనారిటీ నాయకులు మిన్నకుంటారా? వారు టీఎంసీ వారే అయినా మౌన ప్రేక్షక పాత్రకు పరిమితం కారు. కాబోరు. చూడండి! టీఎంసీ ఎమ్మెల్యే ప్రజలకి చిత్రమైన హామీ ఇచ్చాడు. అతడి పేరు హుమాయూన్ కబీర్. 2025 కల్లా ముర్షిదాబాద్‌లో అచ్చం బాబ్రీమసీదును పోలిన మసీదును తాను నిర్మిస్తానని డిసెంబర్ 12న ప్రకటించాడు. దీనితో అటు బీజేపీయే కాకుండా కాంగ్రెస్ కూడా ఎమ్మెల్యే ప్రకటన మీద మండి పడ్డాయి. అయితే టీఎంసీ మాత్రం ఆ మసీదు, ఆ కట్టడం అంతా ఆయన వ్యక్తిగత నిర్ణయమని, పార్టీకి సంబంధం లేదని ప్రకటించింది. అసలు ఇలాంటివే సంచలన ప్రకటనలు ఇస్తూ నిత్యం పత్రికల శీర్షికలలో కనిపించడం ఈ కబీరుకి అలవాటేనట. చూడండి అలాంటి ఒక మసీదు నిర్మాణాన్ని మీరే చూస్తారు. అందుకు మీరే సాక్షి అని మీడియాకు చెప్పాడాయన. ఆ మసీదు రాష్ట్రంలో ఉన్న 34 శాతం ముస్లింల ఆకాంక్షలకు తగినట్టు ఉంటుందని భరత్‌పూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కబీర్ చెప్పారు. బెలదంగా అనేచోట ఆ మసీదును మీరంతా చూస్తారని కూడా చెప్పాడు. ఆ కబీర్ ప్రకటన పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నదని మాత్రం అనుకోవద్దు అని మరొక టీఎంసీ సీనియర్ నేత వ్యాఖ్యానించారు. అయితే తన మీద ఎన్ని విమర్శలు వచ్చినా, తాను చేస్తున్నది మాత్రం వారసత్వపు సంపద గురించి చెప్పడమేనని కబీర్ సమర్థించుకుంటున్నాడు.

కథ

# తరం తరం నిరంతరం

జీఎస్ లక్ష్మి

"హాపీ వెడ్డింగ్ యానివర్సరీ" రంగుల రంగుల పూలతో మనోహరంగా తయారుచేసిన బొకేని లాస్య, లోకేష్‌ల చేతికి అందిస్తూ విష్ చేసేరు వేణుగోపాల్, పద్మినీ.

ఆ పూలని చూసి మురిసిపోయింది లాస్య. "థాంక్యూ డాడ్" అంటూ తండ్రిని కౌగలించుకుని, పక్కనే ఉన్న తల్లిని చూసి చిరునవ్వు నవ్వింది.

సంతోషంతో వెలిగిపోతున్న కూతురు మొహం చూస్తూ, తన చేతిలో ఉన్న చిన్న బాక్స్ కూతురికి ఇమ్మంటూ భర్త చేతికి అందించింది పద్మిని. వేణుగోపాల్ ఆ బాక్సులోంచి రెండు వజ్రపుటుంగరాలు బైటకి తీసి, కూతురు, అల్లుడి చేతుల్లో పెడుతూ "మార్చుకోండి" అన్నాడు నవ్వుతూ.

అదే పెళ్లి రోజన్నంత ఆనందంతో లాస్య, లోకేష్ ఆ ఉంగరాలు ఒకరి వేలికి మరొకరు అలంకరించుకున్నారు.


ఇటు పక్కన ఉన్న సరోజ, రాజారావులు కూడా నవ్వుతూ తమరి చేతుల్లోని గిఫ్ట్ బాక్స్‌లను లాస్య, లోకేష్‌ల చేతుల్లో ఉంచారు.

"ఎందుకు నాన్నా ఇవన్నీ" అంటున్న లోకేష్ మాటలకు, "ఏదో మా సంతోషం మాది. ఇంతకీ మీకు నచ్చేయో లేదో చూసుకోండి." అన్నాడు రాజారావు.

లాస్య తల్లితండ్రులు పద్మినీ, వేణుగోపాల్, లోకేష్ తల్లితండ్రులు రాజారావు, సరోజలు కూడా పిల్లల పెళ్లిరోజుకి ఎంత గొప్ప బహుమతి ఇద్దామా? అని ఉత్సాహ పడిపోతుంటారు. ఇద్దరి తల్లితండ్రులూ కూడా చదువూ, సంస్కారం కలవారు. ఉద్యోగ విరమణానంతరం హాయిగా జీవితాలు గడిపేసుకుంటున్నారు.

లాస్య, లోకేష్‌ల ఎనిమిదవ వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్న ఫైవ్ స్టార్ హోటల్‌లోని ఆ హాల్ చక్కని డెకరేషన్‌తో వెలిగిపోతోంది. అందరిలోనూ ఆనందం, ఉత్సాహం కనిపిస్తోంది. వీడియోలూ, ఫొటోలూ కూడా మళ్లీ వారిద్దరికీ పెళ్లి జరుగుతోందా అన్నట్టుగా తీసేస్తున్నారు. అది వాళ్లకేమీ కొత్త కాదు. అసలు పెళ్లయిన రోజే కాకుండా, ఆ తర్వాత ప్రతియేడూ, ప్రతి పెళ్లిరోజునీ లాస్య, లోకేష్‌లిద్దరూ పెద్ద హోటల్లో రుచికరమైన విందుతో, చక్కటి సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేసి వైభవంగా జరుపుకుంటుంటారు. ఆ రోజుకోసం లాస్య, లోకేష్‌లే కాకుండా వారి బంధు మిత్రులందరూ కూడా ఎదురుచూస్తుంటారు.

వచ్చిన వారందరూ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, బహుమతులు అందించి, వారితో కలిసి



ఫొటోలు తీసుకుంటున్నారు. స్టేజికి మరోపక్క వీనులవిందుగా లలిత సంగీత కార్యక్రమం జరుగుతోంది. పేరున్న గాయని, తన బృందంతో వచ్చి, ఆహూతులందరినీ రాగాలలోకంలో విహరింప జేస్తోంది.

భండారు
సదాశివరావు స్మారక
దీపావళి కథల పోటీలో
ద్వితీయ బహుమతి
పొందిన రచన



లాస్య, లోకేష్‌ల తల్లితండ్రులు స్టేజి మీద నించి కిందకి దిగి ఒక టేబుల్ దగ్గర కూర్చుని, అతిథులను పలకరిస్తూ, యోగక్షేమాలు కనుక్కుం టున్నారు.

అలా పక్కపక్కన కూర్చున్నప్పుడు కాస్త ఆలోచిస్తూనే సరోజ నెమ్మదిగా పద్మినిని చూసి, "వదినగారూ, ఒక మాట అడుగుతాను, ఏమీ అనుకోరుగా!" అంది. ఆశ్చర్యపోయింది పద్మిని.

"అయ్యో, ఎంత మాటండీ! మిమ్మల్ని ఏమైనా అనుకునేంతటి దానినా!" అంది వెంటనే.

"అహా అదికాదు. రోజులు మారిపోయాయి. ఎవరి కాపురాలు వాళ్లవే కానీ వాళ్ల తల్లితండ్రులుగా మనకీ కొన్ని ఆశలంటూ ఉంటాయి కదా?' ఆగింది సరోజ.

"ఎందుకుండవండీ!" అంది పద్మిని వెంటనే.

"అదే నేనడిగితే బాగుండదని అడగడం లేదు, కానీ లాస్య మీ అమ్మాయే కదా మీతో ఏమైనా చెప్పిందా అంది' నానుస్తూ సరోజ.

తెల్లబోయింది పద్మిని. సరోజ చాలా మంచిమనిషి. పెళ్లై వెళ్లినప్పట్నించీ ఇప్పటిదాకా తన కూతురిని కడుపులో పెట్టుకుని చూసుకుంది. ఆవిడంతట ఆవిడే 'మీరు చిన్నవాళ్లు, ఏవో సరదాలుంటాయి. మీ ఆఫీసులకి దగ్గరగా వేరే ఇల్లు తీసుకోండి' అని పెళ్లయినకొత్తలోనే పిల్లలతో చెప్పినావిడ.

ఎప్పుడైనా లాస్య చిన్నతనంతో కాస్త మాట తూలినా, ఏనాడూ తన దాకా రానీయని సంస్కారం ఆవిడది. అటువంటావిడ ఇలా నెమ్మదిగా అడుగుతుంటే పద్మిని ఖంగారుపడింది.

"దేని గురించండీ!" ఆత్రంగా అడిగింది.

"అదే, పెళ్లై అప్పుడే ఎనిమిదేళ్లు దాటుతున్నాయి కదా? ఇప్పటికైనా పిల్లల గురించి ఏమైనా అనుకుంటున్నారా అని".

పద్మిని మొహం చిన్నబోయింది. అది చూసి సరోజ అంది.

"నేను అత్తగారిని కదండీ. నెమ్మదిగా అడిగినా తప్పు మాట అయిపోతుంది. అక్కడికీ మా అబ్బాయిని అడిగేనండీ, ఓ నవ్వు నవ్వేసి వెళ్లిపోయేడు. లాస్య మీకేమైనా చెప్పిందేమోనని"

పద్మిని వెంటనే అందుకుంది. "ఈ విషయంలో మీ అబ్బాయే నయమండీ. ఇప్పటికి నాలుగేళ్ల అడుగుతున్నాను. మొదట్లో నవ్వేసేది, తర్వాత చిరాకు పడేది. ఇప్పుడు ఆ మాట అడిగితే కోపం వచ్చేస్తోంది దానికి. ఏం చెయ్యాలో తెలీటం లేదు."

మనసులో మాట చెప్పుకునే అవకాశం వచ్చేసరికి కడుపులో ఉన్న బాధంతా కక్కేసింది పద్మిని.

"అయ్యో, అలాగైతే ఎలాగండీ. అసలు వాళ్లేమనుకుంటున్నారో తెలిస్తే ఏ డాక్టరు దగ్గరకైనా తీసికెళ్లొచ్చు"

తన మాటను అర్థం చేసుకున్నందుకు సంతోషిస్తూ పద్మినితో అంది సరోజ.

"మీరు ఆ మాటన్నారు చాలు నాకు సపోర్టుకి. నేను కాస్త గట్టిగా అడుగుతాను లాస్యని."

"అయ్యో! గట్టిగా ఏమీ అనకండీ. జ్ఞానమొచ్చిన పిల్లలు... బాధ పడతారు. అసలు వాళ్ల మనసుల్లో ఏముందో మనకి తెలిస్తే చాలు."

వీళ్లిలా మాట్లాడుకుంటుంటే లాస్య స్నేహితురాలు విరజ వచ్చి "ఆంటీ బాగున్నారా!" అంటూ పద్మినిని పలకరించింది.

"ఆబాగున్నానమ్మా. నువ్వెలా ఉన్నావ్! మీ పాపెలా ఉంది!" ఆప్యాయంగా అడిగింది పద్మిని.

"బాగున్నామాంటీ, ఇదిగో మా అమ్మాయి ఊహ." అంటూ తనతో తీసుకు వచ్చిన అయిదేళ్ల పాపని చూపిస్తూ, "అమ్మమ్మకి నమస్తే చెప్పు." అంది పాపతో. ఆ పాప ఎంతో ముద్దుగా రెండుచేతులూ కలుపుతూ, "నమస్తే అమ్మమ్మా' అంది.

ఆ పిలుపుకే మురిసిపోయింది పద్మిని. పాపని దగ్గరికి తీసుకుంటూ, "స్కూల్‌కి వెడుతోందా!" అనడిగింది.

"వెడుతోందాంటీ. ఫస్ట్ క్లాస్ లో జేరింది మొన్ననే'

ఇంక ఊరుకోలేక "విరజా, మీ ఫ్రెండ్ ఇంకా ఎన్నాళ్లిలా ఉంటుందో నీకేమైనా చెప్పిందా!" అనడిగింది.

"అంటే... అంటీ?" అర్థం కాలేదు విరజకి.

"అహా అసలైన 'అమ్మమ్మా' అనే పిలుపుకోసం నేనింకా ఎన్నాళ్లు ఎదురుచూడాలో నీకేమైనా తెల్సా అని అడుగుతున్నాను." తెల్లబోయింది విరజ.

"ఆంటీ, మీకు తెలీదా!" ఏవిటన్నట్లు ఆశ్చర్యంగా చూసింది పద్మిని.

"లాస్య డింక్ క్లబ్‌లో మెంబర్ కదా!" విరజ మాటలు అర్థం కాలేదు పద్మినికి.

"అంటే!" అనడిగింది. కాస్త ఆలోచిస్తూనే చెప్పడం మొదలుపెట్టింది విరజ.

"డింక్ క్లబ్ అంటే 'డ్యూయల్ ఇన్కమ్ నో కిడ్స్' అని ఆంటీ. కష్టపడి సంపాదించేది ఎంజాయ్ చెయ్యడానికే కదా. ఆ ఎంజాయ్‌మెంట్ లేకుండా అడ్డుగా ఈ పిల్లలెందుకూ! అందులోనూ ఈ రోజుల్లో పిల్లల్ని కని, పెంచి, చదువులు చెప్పించడమంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని అని అభిప్రాయానికి వచ్చిన కొంతమంది ఈ క్లబ్ మొదలుపెట్టేరు. లాస్య, లోకేష్‌లు కూడా ఆ క్లబ్ లో జేరినట్టు తెలిసింది నాకు. మీకు తెలీదా ఆంటీ!"

విరజ మాటలు వింటున్న పద్మిని, సరోజ కూడా స్థాణువులే అయ్యేరు. కాసేపటిదాకా వాళ్లకు అదేమిటో తెలీలేదు. కాస్త ముందుగా తేరుకున్న పద్మిని అడిగింది విరజని.

“అదికాదమ్మా, ఇద్దరూ సంపాదిస్తున్నారు కదా. మేము కూడా వాళ్ల మీద ఆధారపడిలేము కదా! ఎవరైనా ఈ రోజుల్లో ఒక్క పిల్లనో, పిల్లాణ్ణో కనడమే కదా! ఆ ఒక్క పిల్లాణ్ణి పెంచడానికి కూడా వీళ్ల దగ్గర డబ్బు సరిపోదంటావా!”

అంటూ అడిగిన పద్మినికి విరజ సమాధానం చెప్పింది.

“అహా, అదికాదాంటీ! డబ్బు ఏదో విధంగా సర్దుకున్నా కూడా, అంత కష్టపడి పెంచి, పెద్ద చేస్తే మటుకు ఆఖరికి ఈ రోజుల్లో పిల్లలు పేరెంట్స్‌ని ఓల్డేజ్ హోమ్స్‌లోనే కదా చేర్చేస్తున్నారు. ఈ మాత్రం దానికి కనడం, పెంచడం హైరానా ఎందుకంటా రండీ వాళ్లు, “అంటే ఇంక లాస్యా వాళ్లు పిల్లల్ని కనకూడదనే నిర్ణయానికి వచ్చేసేరా!” సరోజ ఆత్రుతగా ప్రశ్నించింది.

విరజ కాస్త మొహమాటంగా అంది.

“నేనడిగితే అలాగే చెప్పిందండీ లాస్య మరీ!”. మరింక పద్మినీ, సరోజల నోట మాట రాలేదు.

ఇంటికొచ్చాక ఆ రాత్రంతా పద్మినికి విరజ మాటలే మళ్లీ మళ్లీ గుర్తొస్తున్నాయి. ఏవనుకుంటున్నారీ పిల్లలు!

ఇంకా నయం, లాస్య అత్తగారు ఎంతో మంచావిడ కనక తమని రోడ్డు మీదకి ఈడవలేదు. ఇదివరకటి రోజుల్లో అత్తగార్లు అయితే కోడలు పిల్లల్ని కనకపోతే కొడుక్కి మరో పెళ్లి చేసేవారు. ఆ తర్వాత రోజులయితే మటుకు అత్తగార్లు ఏం తక్కువ తిన్నారనీ! కోడలు మగపిల్లాణ్ణి కనలేదని ఎంతమంది అత్తగార్లు కోడళ్లని చిత్రహింసలు పెట్టేవారో తనకి తెలీదా!

ఆ రోజులు పోయేయి. ఇప్పుడు అలాంటి అత్తగార్లు బాగా తగ్గిపోయేరు. కోడలి మాటకి విలువిచ్చేవాళ్లే కనిపిస్తున్నారు. అందులోనూ లాస్య అత్తగారి లాంటివాళ్లు మరీ అరుదు. అయినా అసలు ఈ లాస్య కేమయింది? పుట్టింట్లోనూ, అత్తింట్లోనూ కూడా తన మాట చెల్లుతోందని ఇంత పెద్ద నిర్ణయం తీసుకుందా! అసలు లోకేష్ మటుకు దీనికి ఎందుకు ఒప్పుకున్నట్టు! అవును, ఎందుకు ఒప్పుకోడూ! లోకేష్, లాస్యలు ఇద్దరూ కూడా వాళ్ల ఇష్టానికి కావల్సినట్టు పెరిగేరు. లైఫంతా అలా ఆడుతూ పాడుతూ గడిపెయ్యాలనుకుంటున్నారు. ఎవరో కొంతమందిని చూసి పిల్లలని కంటే సమస్య అనుకుంటున్నారు. వాళ్లు తప్పుగా ఆలోచిస్తున్నారని చెప్పడం ఎలా! ఎలా చెపితే వాళ్లకి అర్థమౌతుంది! రాత్రంతా ఎడతెగని ఆలోచనలతో సతమతమైంది పద్మిని.

* * *



## రచయిత్రి పరిచయం

ఇప్పటివరకూ రెండు వందల కథలకు పైగా వివిధ ప్రింటు, అంతర్జాల పత్రికలలో ప్రచురిత మయ్యాయి. కొన్ని కథలు ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషలలోకి అనూదితమై బహుమతులు అందుకున్నాయి. ఆకాశవాణిలో గత ముప్ఫైయేళ్ల నుండీ నేను రాసిన కథలు, కవితలు, నాటికలు, పాటలు, ప్రసంగాలు ప్రసారమయ్యాయి. 2018 నుంచీ ఇప్పటివరకూ సంచిక అంతర్జాల పత్రికలో “కాజాల్లాంటి బాజాలు.” అనే కాలమ్‌లో 140 ఎపిసోడ్స్ రాసాను.

**అందుకున్న పురస్కారాలు**

“అతను-ఆమె - కాలం” కథల సంపుటికి 2017 సంవత్సరానికిగాను గోవిందరాజు సీతాదేవి సాహిత్య పురస్కారం, భీమన్న సాహితీ నిధి ‘‘కళానిలయం’’ ద్వారా హైమవతి భీమన్న అందించిన వారి తల్లితండ్రులు శ్రీమతి కొత్తూరి వెంకటలక్ష్మి, కొత్తూరి సుబ్బయ్య దీక్షితులు పురస్కారం, తెలుగు యూనివర్సిటీ అందించిన మాతృవందనం” పురస్కారం, వంశీ ఇంటర్నేషనల్ “యద్దనపూడి సులోచనారాణి” జాతీయ పురస్కారం, అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక “వుమన్ ఆఫ్ ఎక్సెలెన్స్” అవార్డ్ అందుకున్నారు. వివిధ పత్రికలలో ప్రచురించిన మూడు నవలలు, అయిదు కథా సంపుటాలు వచ్చాయి.

బహుమతి ప్రకటించిన జాగృతికి ధన్యవాదాలు.

ఆ మర్నాడు సాయంత్రం తల్లిని పక్కన కూర్చోబెట్టుకుని, ముందురోజు

హోటల్లో జరిగిన వార్షికోత్సవ వీడియో చూస్తోంది లాస్య. దానిని చూస్తున్న లాస్య మొహంలో ఆనందం కొట్టవచ్చినట్టు కనపడుతోంది.

“మామ్, లాస్టియర్ కన్నా కూడా ఈ ఇయర్ ఇంకా బాగా జరిగింది కదా ఫంక్షన్!”

తన మనసులో ఉన్న మాటని అడగడానికి అదే తగిన సమయం అనుకుంది పద్మిని. కూతురి చేతి మీద చెయ్యి వేస్తూ, “అవునూ, మీరేదో క్లబ్‌లో చేరేరంటుందేవిటీ విరజ!” అంది నెమ్మదిగా.

ఒక్కసారి ఉలిక్కిపడింది లాస్య. వెంటనే సర్దుకుని, “ఔనమ్మా ‘డింక్ క్లబ్’ అంటారు దాన్ని. అంటే “డబుల్ ఇన్కమ్ నో కిడ్స్ అన్నమాట.” అంది స్థిరంగా.

“అంటే ఇంక అస్సలు పిల్లలే వద్దనుకుంటున్నారా! ఒక్క పిల్లని పెంచడానికైనా మీ ఇద్దరి సంపాదనా చాలదనుకుంటే, పెద్దవాళ్లం మేం కూడా సాయం చేస్తాం కదా! డబ్బు ఖర్చైపోతుందని పిల్లల్ని కనడం మానేస్తారా ఎవరైనా!”

సామరస్యంగా చెప్పాలనుకుంది పద్మిని.

“డబ్బు సమస్య ఒక్కటే కాదమ్మా, పిల్లలంటూ వచ్చేక ఇంక మాకు ఎంజాయ్‌మెంట్ అంటూ ఏవుంటుందీ!”

‘‘పోనీ, కనేసి మాకిచ్చెయ్యండి మీ ఎంజాయ్‌మెంట్‌కి అడ్డులేకుండా. మీ అత్తగారూ, మేమూ పెంచుతాం.” ఎంతో ఆత్రంగా అడిగింది పద్మిని.

“అబ్బ. చెపితే అర్థం కాదా! అలా అంత పొట్టేసుకుని వికారంగా నేను తిరగలేనమ్మా. అది ఏకంగా ఒక ఏడాది ప్రాజెక్ట్ తెల్సా! తీరా కన్నాక ఎంతసేపూ వాళ్ల కోసం డాక్టర్ల చుట్టూ తిరగడం, వాళ్ల అడ్మిషన్ల కోసం స్కూళ్లు , కాలేజీల చుట్టూ తిరగడం, లక్షలు చేతిలో పట్టుకున్నా సరిపోవు. ఈ రోజుల్లో బైట ప్రపంచం ఎలాగుందో తెల్సా! ఆ పిల్లలు ఏ డ్రగ్స్ కయినా అలవాటు పడ్డారంటే అంతకన్నా బాధ ఇంకోటుండదు. కోరి కష్టాలు కొని తెచ్చుకోవడ వెందుకని మేవిద్దరం ఈ నిర్ణయాని కొచ్చేం.”

తల్లికి అర్థమవాలని వివరంగా చెపుతున్న లాస్య మాటలు అస్సలు నచ్చలేదు పద్మినికి.

“ఎంతసేపూ నీకు నెగిటివ్ సైడే కనపడు తోందేంటీ! ప్రతీదీ పాజిటివ్‌గా చూడాలని కదా మీరందరూ నేర్చుకున్నదీ. మీ పిల్లలు పెరుగుతున్న ప్పుడు వాళ్లని చూసుకుంటుంటే మీకు ఎంత ఆనందంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించేరా! ఏం! మేం మిమ్మల్ని పెంచలేదా! అప్పట్లో డ్రగ్స్ లాంటివి లేకపోవచ్చు, కానీ చెడు అలవాట్లనేవి అప్పుడూ ఉన్నాయి. మీరేమైనా వాటికి అలవాటు పడ్డారా? లేదే! పోనీ, కని మాకిచ్చెయ్యండి. మేం చాలా జాగ్రత్తగా పెంచుతాం”

“ఇన్నేళ్లూ మమ్మల్ని పెంచి మీరు మీకంటూ ఏమీ చూసుకోలేకపోయేరు. నేను అత్తయ్య గారికీ, మామయ్య గారికీ కూడా అదే చెప్తుంటాను. మీ బాధ్యతలు తీరేయి కనక హాయిగా సరదాగా ఇప్పుడైనా నాలుగు ఊళ్లు తిరిగి రండి. లైఫ్‌ని ఎంజాయ్ చెయ్యండి. మళ్లీ పిల్లల్ని పెంచడమంటే ఇంక మీరు సుఖపడే దెప్పుడూ!”

తల్లితండ్రుల గురించే ఆలోచిస్తున్నామని చెపితే ఇంక పద్మిని ఈ ప్రసక్తి ఎత్తదని అలా చెప్పింది లాస్య.

కూతురి మాటలకి కోపం లాంటిది వచ్చింది పద్మినికి. ఆవేశం ఆపుకోలేకపోయింది.

“అంటే ఇంక మన కుటుంబాల పేరుని సమాధి చేసేద్దామనుకుంటున్నారా మీరిద్దరూ కలిసి! రేపొద్దున్న మేం ఫలానా వాళ్ల పిల్లలమని మన పేర్లు ఎవరు

చెపుతారు. మనం ఫలానా వంశానికి చెందిన వాళ్లమని మన గురించి ఎవరికైనా ఎలా తెలుస్తుంది! విత్తనాన్ని ఎండగట్టేద్దా మనుకుంటున్న మిమ్మల్ని ఏమనాలో నాకు తెలీట్లేదు."

ఒక్కసారిగా తల్లి అంత గట్టిగా అరిచినట్టు మాట్లాడడం చూసి తెల్లబోయింది లాస్య.

అప్పుడే ఎదురుగా ఉన్న వీడియోలో అప్పటిదాకా లలితసంగీతం పాడుతున్న శ్రీమతి భ్రమరాంబ అయిదేళ్ల పాపని నడిపించుకుంటూ మైక్ ముందుకి తీసుకు వస్తోంది. అది చూడమన్నట్టు లాస్యకి చేతితో చూపించింది పద్మిని.

మైకు అందుకుని భ్రమరాంబ చెప్పడం మొదలు పెట్టింది. "ఈ లలితగీతాలు గానం చేయడం మా అమ్మగారు శ్రీమతి రుక్మిణి గారు ప్రారంభించారు. వారి అడుగుజాడలలో నేను కూడా ఇందులో పేరు తెచ్చుకున్నాను. నా తర్వాత నా కూతురు పార్వతి నన్ను మించిన పేరు తెచ్చుకుందని మీకందరికీ తెలుసు. ఇప్పుడు ఆ పార్వతి కూతురు ఈ చిన్నపాప చిరంజీవి ఉదయ. ఈ రోజే మొట్టమొదటిసారిగా ఈ ప్రోగ్రామ్ లో చిన్న శ్లోకం పాడుతుంది. ఇలాగే తరతరాలూ మా కుటుంబం ఈ లలితగీతాల పరంపరని కొనసాగించాలని మీవంటి పెద్దలందరి ఆశీర్వచనాలూ కోరుకుంటున్నాం." అంటూ ఎంతో ప్రేమగా మైకుని ఆ చిన్నపిల్లకి అందేలా కిందకి దింపి, ఆ పాప వైపు నవ్వుతూ చూసింది. అయిదేళ్ల ఆ చిన్నారి "శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం..' అంటూ ముద్దు ముద్దుగా, తియ్యగా పాడుతుంటే శ్రోతలందరూ పరవశులై చప్పట్లు కొట్టేరు.

ఒక్కసారి లాస్య మొహాన్ని స్క్రీన్ మీద నించి తన వైపు తిప్పుకుంది పద్మిని.

"చూసేవా! ప్రతివాళ్లూ తామున్నా లేకపోయినా తమ పేరు కలకాలం ఉండాలని కోరుకుంటారు. మరణం తప్పని మనుషులకి అది ఎలా సాధ్యం కేవలం ఇలాగే. మన వంశాన్నీ, కుటుంబ ప్రతిష్టనీ నిలబెట్టేది మన వారసులే. ఆ వారసులే వద్దను కోవడం దౌర్భాగ్యం. ఎంతమందో దేశాలుపట్టి పోయినవాళ్లు కూడా మా మూలాలు ఎక్కడా అనుకుంటూ ఎంతో కష్టపడి వాళ్ల వంశాన్ని గురించి తెల్సుకుంటూంటే అసలు మీరు ఈ కుటుంబం విత్తనాన్నే నాశనం చేసెయ్యాలనుకోవడం ఏం బాగుందీ!

ఎంతో గొప్పదైన మన సంస్కృతిని పది కాలాలబాటు నిలబెట్టాలంటే మన తర్వాత మరో తరం ఉండాలి కదా! మీరు ఇలా మీతోనే ఆపేస్తే ఘనమైన మన పూర్వుల చరిత్రను ముందుకి ఎవరు తీసికెడతారు!

సమాజహితం కోరని వాళ్లు అసలు కుటుంబ నియంత్రణే లేకుండా పిల్లల్ని కని, వాళ్ల వాళ్ల

"చూసేవా ఆ తల్లి ఆనందాన్ని! నూనె పిల్లాడు నూరు వరహాలిచ్చినా రాడని మన వాళ్లు ఉట్టినే చెప్పలేదు. తన రక్తాన్ని పంచుకుని పుట్టిన పాపని హృదయానికి హత్తుకున్నప్పుడు వచ్చే ఆ ఆనందం ఎన్ని లక్షలు కోట్లు పెడితే వస్తుంది? అమృత ప్రాయమైన 'అమ్మా' అన్న పిలుపు వింటే కలిగే ఆ సంతోషం ఎన్నిసార్లు ఎవరెస్టులు ఎక్కితే కలుగుతుంది!



ఒరవడిని మర్చిపోకుండా పిల్లలకు నేర్పుతుంటే, ఇంత గొప్ప సంస్కృతి ఉన్న కుటుంబంలో పుట్టిన మీరు అసలు కుటుంబాన్నే సమాధి చేసెయ్యాలను కుంటున్నారంటే మిమ్మల్ని ఏమనాలి! తెలివైన వాళ్లనా? తెలివితక్కువ వాళ్లనా!"

అర్థం కానట్టు చూసింది తల్లి వైపు లాస్య.

మళ్లీ వీడియో వైపు చూపించింది పద్మిని. చిన్నారి ఉదయ శ్లోకం పాడడం పూర్తవగానే వాళ్ల పార్వతి ఒక్క ఉదుటున పాపని ఎత్తుకుని, ప్రేమగా హృదయానికి హత్తుకుని ముద్దు పెట్టేసుకుంది.

"చూసేవా ఆ తల్లి ఆనందాన్ని! నూనె పిల్లాడు నూరు వరహాలిచ్చినా రాడని మన వాళ్లు ఉట్టినే చెప్పలేదు. తన రక్తాన్ని పంచుకుని పుట్టిన పాపని హృదయానికి హత్తుకున్నప్పుడు వచ్చే ఆ ఆనందం ఎన్ని లక్షలు కోట్లు పెడితే వస్తుంది? అమృత ప్రాయమైన 'అమ్మా' అన్న పిలుపు వింటే కలిగే ఆ సంతోషం ఎన్నిసార్లు ఎవరెస్టులు ఎక్కితే కలుగుతుంది! మెడచుట్టూ చేతులు వేసి ఆ పాప పెట్టిన ముద్దు ఎన్నిసార్లు ప్రపంచం చుట్టి వచ్చిన అనుభూతికి సమానమవుతుంది! నిన్ను నువ్వు ప్రేమించుకోవడం కాదు, నీ వాళ్లను కూడా ప్రేమించగలగాలి. అప్పుడే నిన్ను మనిషంటారు. ఆలోచించుకో."

చెప్పదల్చుకున్నది స్పష్టంగా చెప్పేసి అక్కడినుంచి విసురుగా లేచి వెళ్ళిపోయింది పద్మిని.

అప్రతిభురాలై తల్లిని అలా చూస్తూండిపోయింది లాస్య.


* * *

ఆ తర్వాతి సంవత్సరం లాస్య, లోకేష్‌ల వివాహ వార్షికోత్సవ ఆహ్వానం "చిరంజీవి సిరి నామకరణ మహోత్సవం"గా మారిపోయింది. ఇరువైపుల కుటుంబాల ఆనందం అంబరాన్నంటింది.

బహుమతులు అందుకుంటున్న దంపతులకు అడ్డులేకుండా సరోజ లాస్య చేతుల నుండి నిద్రపోతున్న సిరిని అందుకుంటుంటే చిన్నారి సిరి కాస్త కదలగానే, కంగారుగా చూసింది లాస్య.

"అమ్మా, నెమ్మది. లేచిపోతుంది." మరింత కంగారుగా అంటున్న లోకేష్‌ని చూసి ఫక్కున నవ్వారు అందరూ.

వచ్చేవారం కథ..
చీర చిరిగిపోయింది
– బలభద్రపాత్రుని శంకర్





# రుద్రమ స్మరణలో రాణీ మంగమ్మ


మధుర మహారాణి మంగమ్మ విజయనగర సామ్రాజ్యంలోని చంద్రగిరికోట దళపతి తుపాకుల లింగమ నాయుడు కూతురు. కాకతీయుల కాలంలో రుద్రమ దేవిలా దక్షిణా పథాన పేరు పొందిన వీరవనిత. జీవితంలో ఎదురైన ఎన్నో ఒడుదొడుకులను, ఎంతో విషాదాన్ని మొక్కవోని దీక్షతో అధిగమించిన స్థిత ప్రజ్ఞ.. బాల్యం నుంచే వీరత్వం ప్రదర్శిస్తూ, మధురరాజు చొక్కనాథ నాయకుడిని చేపట్టి నాయకరాజ వంశం కోడలైంది. పురుషుడి విజయం వెనుక స్త్రీ సహకారం ఉంటుందనేందుకు ఆమె మరో ప్రబల ఉదాహరణ. అయినవారి కారణంగానే పదవీచ్యుడై మానసికంగా కుంగిపోయిన భర్తకు బుద్ధిబలంతో అండగా నిలిచి తిరిగి రాజ్యం దక్కేలా చేసింది. భర్త అర్థాంతర మరణాన్ని తట్టుకొని ఏకైక కుమారుడు రంగకృష్ణ ముద్దు వీరప్ప నాయకుడికి పట్టం కట్టింది. ఆయనతో పాటు కోడలు (ముద్దులక్ష్మి) అకాల మరణంతో మనవడు విజయరంగ చొక్కనాథుడికి అన్నీ తానే అయి పెంచి, ప్రభువును చేసింది. ఆతనికి రాజప్రతినిధిగా, ప్రజాహితమే పరమావధిగా సేవలు అందించింది. ప్రజలకు ఎన్నో వసతులు, మౌలిక సదుపాయలు కల్పించింది. మధుర, తిరునల్వేలి, కన్యాకుమారి వరకు కొండలు తొలిపించి ఆమె వేయించిన బాటలే నేడు జాతీయ రహదారులుగా ఉపయోగపడడం ఒక ఉదాహరణ. విజయనగర సామ్రాజ్యవైభవ క్షీణదశలో మధుర సహా తంజావూరు, పుదుక్కోట, సెంజీ, మైసూరు పాలకులు స్వతంత్రు లయ్యారు. నాయకరాజులు పరాయి పాలకుల దాడులను ఎదుర్కొంటూ మధుర, తిరుచ్చి రాజధానులుగా సుమారు రెండు వందల ఏళ్లు పాలించారు. వారిలో విశ్వనాథ నాయకుడు, తిరుమల నాయకుడు, చొక్కనాథ నాయకుడు పరంపరలోనే మహారాణి మంగమ్మ హిందూ ధర్మపరిరక్షణకు విశేష సేవలు అందించింది. ఆమె ప్రజారంజకపాలన దక్షిణపథంలో ఒక మహత్తర అధ్యాయంగా చరిత్రకారులు పేర్కొంటారు. 'మైసూరు పాలకుడు చిక్క దేవరాయలులా కూడబెట్టి పిసినారిలా జీవించే కన్నా, దానధర్మాలు చేసిన మంగమ్మలా బతకాలి' అనే దక్షిణాపథంలోని నానుడిని బట్టి ఆమె దానధర్మాలు, ధర్మకార్యాల పట్ల గల ప్రజాభిమానాన్ని వెల్లడవుతుంది. మంగమ్మ గురించి రచయిత్రి రూపాబాయి మోతీలాల్ (దివంగత) అందించిన సమాచారం మేరకు డాక్టర్ సగిలి సుధారాణి మరిన్ని ఆధారాలు సేకరించి పాఠక రంజకంగా ఈ చారిత్రక నవలను తీర్చిదిద్దారు.




**మధుర మహారాణి మంగమ్మ**
(చంద్రగిరి నుంచి మధుర దాక)
**రచన:** డా. సగిలి సుధారాణి
**ప్రతులకు:** అన్ని ముఖ్య ప్రచురణ కేంద్రాలు.
**పే.** 304, **వెల:** రూ. 250/-

**- ఆరవల్లి జగన్నాథ స్వామి**


## మనసులో మాట స్ఫూర్తిదాయక వెలుగు బాట




ప్రసారభారతి నెట్ వర్క్ (ఆకాశవాణి, దూరదర్శన్) ద్వారా ప్రసారమై, దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమం ప్రధాని నరేంద్రమోదీ 'మన్ కీ బాత్' (మనసులో మాట) ప్రసంగాలు. అంతకు ముందు ఏ ప్రధాని చేపట్టని వినూత్న కార్యక్రమం. నరేంద్రమోదీ మొదటిసారి (2014) ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్టోబర్ 3, 2014న విజయదశమికి తొలి ప్రసంగం ప్రసారమైంది. చిన్న ప్రయోగంగా మొదలైన ఈ కార్యక్రమం నాటి నుంచి ప్రతినెల చివరి ఆదివారం ప్రసారమవుతూ 2023 ఏప్రిల్‌లో వంద భాగాలు పూర్తి చేసుకుంది (ఇంకా కొనసాగుతూనే ఉంది). వాటిలోని విశేషాంశాలతో కూడిన సంపుటే 'మనసులోని మాట స్ఫూర్తిదాయక వెలుగుబాట' పుస్తకం. స్థానికం నుంచి అంతర్జాతీయం వరకు వివిధ రంగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ సాగిన ఈ ప్రసంగాలు సమైక్య భావనను, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉన్నాయి. వీరుల స్మరణ, రైతుల నిరంతర కృషి, కళాకారుల సృజనాత్మకత, యువత వినూత్న ఆవిష్కరణలు, మహిళాభ్యుదయం.... ఇలా ఎన్నో అంశాలపై ప్రజలతో తమ ఆలోచనలు పంచుకున్నారు, పంచుకుంటున్నారు. 'మనం ప్రస్తావించిన అంశాల చుట్టూ ఆలోచనాత్మక చర్చలు, పరిశోధనలను ఉత్తేజపరచడంలో మన్ కీ బాత్ సానుకూల ప్రభావాన్ని గమనించినందుకు ప్రత్యేకంగా సంతోషిస్తున్నాను. మన్ కీ బాత్ వంద భాగాల్లోని అంశాల ఈ విశ్లేషణ నవభారత నిర్మాణానికి దోహదపడేలా మరెందరినో ప్రేరేపిస్తుందని విశ్వసిస్తున్నాను' అని ప్రధాని పుస్తకం ముందుబాటలో అభిలషించడం గమనార్హం.

**అను:ఆర్.ఎస్.ప్రకాశ్ రావు, పే.: 391, వెల:రూ. 560/-**


## ముగ్గురు సుందరుల కథ




శ్రీమద్రామాయణం మానవులను తరింప చేయడానికి అవతరించిన వేద స్వరూపం కాగా, అందులోని సుందరకాండ సుందరమైనది. ఆదికవి వాల్మీకి విరచిత రామాయణం తరువాత వచ్చిన వాటిలోనూ 'సుందరకాండ' శీర్షికను యథాతథంగా స్వీకరించడాన్ని బట్టే దీని విశిష్టత, ప్రాధాన్యం విదితమవుతుంది. ఈ మహాకావ్యంలో 'సుందరో రామః, సుందరీ సీతా, సుందరః కపిః'- అంటూ ముగ్గురు సుందర స్వరూపాలు దర్శనమిస్తాయి. శ్రీరామచంద్రుడు తారకమంత్రాధి దేవత కాగా, సీతామాత మహా విద్యామూర్తి. హనుమ ఏకాదశానువాకాల రుద్రమహామంత్ర రాశి. ఆ ముగ్గురి శీలసంపత్తి విశ్లేషణాత్మకంగా, వ్యక్తిత్వ వికాస కోణంలో యువతకు కరదీపికలా వెలువడినదే 'ముగ్గురు సుందరుల కథ' (సుందరకాండ రహస్యాలు) గ్రంథం. 'వృక్ష స్వరూపమైన సమస్త రామాయణం బీజరూపంలోని సుందరకాండలో నిక్షిప్తమై ఉన్నందున దీని పఠనం రామాయణ పారాయణంతో సమానం. రామాయణం వింటే తెలియకుండానే మన ప్రవర్తనలో మార్పు వస్తుంది' అంటారు గ్రంథకర్త, ప్రవచకులు సామవేదం షణ్ముఖ శర్మ.

**పే:321 వెల: రూ. 250/-**


## వెయ్యేళ్ల ధర్మయుద్ధం



సాధారణ శకం 712 నుంచి వెయ్యేళ్ల పాటు సాగిన హైందవ ధర్మయుద్ధంలో అనేక కీలక ఘట్టాలు చోటుచేసుకున్నాయి. వాటి సమాహారమే 'వెయ్యేళ్ల ధర్మయుద్ధం' గ్రంథం. ఈ సుదీర్ఘ కాలం సాగినది హిందువుల ధర్మయుద్ధమే కానీ, చరిత్రరాసిన వారు పేర్కొన్నట్లు మహమ్మదీయుల అధికారం కాదని గట్టిగా రచయిత చెప్పారు. ఆ లోకోత్తర మహా సంగ్రామమే దీని ఇతివృత్తం. మహా సామ్రాజ్యాలను పెకలించి, దేశదేశాలను ఆక్రమించిన మహమ్మదీయ మహోత్పాన్ని సయితం నిలువరించి, నిలిచిన వీర'హిందూజాతి' చరిత్ర, స్వదేశీయుల నిర్వాకంతోనే మసకబారింది. వాస్తవ చరిత్రను మరుగుపరచి, అబద్ధాల అల్లికలను అసలైన చరిత్రగా చలామణిలోకి తెచ్చారంటారు. వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతూ, విమర్శనాత్మకంగా, వ్యంగ్యపూరితంగా సాగిన రచన ఇది.

**రచన: ఎం.వి.ఆర్.శాస్త్రి, పే: 224 వెల: రూ.200/-**


## సన్యాసి విప్లవం




సన్యాసాశ్రమానికి భారతీయ జీవనంలో ఎంతో విలువ ఉంది. సన్యాసి అంటే ఎవరు? జన జీవన స్రవంతికి సుదూరంగా ఎక్కడో ముక్కు మూసుకుని తపస్సు పేరుతో ఉండేవారా? దేవతార్చనే జీవిత లక్ష్యంగా ఉండేవారా? అలా అయితే శంకరులవారు భారత భూమి ఐక్యతకు నాలుగు మఠాలు స్థాపించే మహత్తర కార్యక్రమం ఎందుకు చేపట్టారు? బానిసత్వంలో మగ్గిపోతున్న భారతీయులలో చైతన్యం నింపిన వివేకానందుని మాట ఏమిటి? మొత్తంగా ఆధ్యాత్మిక చింతనకీ, సామాజిక పరిస్థితులకీ, అందులోని ఆటుపోట్లకీ ఒక బంధం ఉంది. సన్యాసుల చోదకత్వం ఉంది. మన గ్రంథాలు ఆధ్యాత్మిక చింతన అంటే పరంతో పాటు ఇహం గురించి ఆలోచించాలని చెబుతాయన్నది నిజం. అది తెలుసుకున్నవాళ్లు మహానుభావులయ్యారు. భగవద్గీత చెప్పేది అదే కదా! ఈ అంశాలను చర్చించిన పుస్తకం సన్యాసి విప్లవం. ఈ విషయానికి మూలం బెంగాల్ భూమిలో జరిగిన సన్యాసి విప్లవం. చరిత్రలో రావలసినంత ప్రాధాన్యం పొందలేకపోయిన ఈ అంశాన్ని తీసుకుని రాజశేఖర్ నన్నపనేని ఈ పుస్తకం రాశారు.

**రచన: నన్నపనేని రాజశేఖర్, పే 122, వెల రూ 150/-**

## రాణాప్రతాప్




చరిత్రతో పరిచయం ఉన్నవారు బాగా వినే పేరు రాణాప్రతాప్. దేశీయరాజులలో చాలా మంది అక్బర్ పాదుషాకు లొంగుతున్న తరుణంలో అందుకు భిన్నంగా వ్యవహరించి, జీవితాంతం మొగలులకు లొంగకుండా స్వాతంత్ర్యేచ్ఛను అణువణువున నింపుకున్న ధీరుడు రాణా. హిందూ సంస్కృతి, సనాతన ధర్మం, స్వాభిమానాలే తమ జాతికి ఊరిగా ఎలుగెత్తి చాటాడు. ఒక జాతి అస్తిత్వం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణకు అనుసరించే స్థైర్యధైర్యాలను వీరవ్రతం అనుకుంటే, ఆ విషయంలో ముందు వరుసలో ఉంటాడు రాణా ప్రతాపసింహుడు. అనంతర కాలంలో తెల్లవారికి,నిరంకుశ ఏలికలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఎందరో వీరులకు స్ఫూర్తిగా నిలిచాడు. చరిత్ర పాఠాలలో అరకొరగా కనిపించే రాణా ప్రతాప్‌ని వీరగాథను. అనేక అంశాలతో రచయిత నవలీకరించారు

**రచన: డా॥ పులిచెర్ల సాంబశివరావు పే: 176, వెల: రూ.120/-**

## స్ఫూర్తిపథం




జీవితం సందర్భాల సంకలనం. ఆ అద్భుత సందర్భాలను అలంకరించే 108 శ్లోకాల సంకలనమే స్ఫూర్తిపథం. బీఎస్ శర్మ వెలువరించిన ఈ పుస్తకంలో ప్రతి శ్లోకం రమణీయంగా, దిగ్భ్రమ గొలిపే విధంగా ఉంది. ప్రణాళిక/విజయసాధన; జీవిత పాఠాలు, వ్యక్తులలో వైవిధ్యం, కృతజ్ఞత/వితరణ, ఆర్థిక విషయాలు, స్నేహం, విద్యావివేకం, పరిపాలన, మాట్లాడే పద్ధతి, వైద్య సంబంధాంశాలు, సాహసం–ధీరత్వం అనే అంశాలకు సంబంధించినవే ఈ శ్లోకాలన్నీ. వీటిని చదివితే జీవిత గమనాన్ని విజ్ఞతతో తీర్చిదిద్దుకోవచ్చునంటే సందేహం అక్కరలేదు. మరొకటి– మన పురాతన సంస్కృత వాఙ్మయంలోనే మహోన్నతుల పేర్లు, వారి జ్ఞానసంపదను దర్శించుకోవచ్చు కూడా. పక్కనే ఆంగ్లానువాదం కూడా ఇచ్చారు.


**సం. బీఎస్ శర్మ, పే. 234, వెల రూ. 220/-**

## చదువుల చెట్టు




సకల విద్యలకు భారత్ పుట్టినిల్లని శతాబ్దాల క్రితమే ఎందరెందరో విదేశీయులు అభిప్రాయపడ్డారు. కానీ ప్రాచీన భారతవర్షం సాధించినది శూన్యమని వర్తమాన తరం సిద్ధాంతీకరిస్తున్న వేళ, దానిని తోసిపుచ్చుతూ వెలువడిన పుస్తకం 'చదువుల చెట్టు'. ఆనాదిగా మన చరిత్ర వక్రీకరణ పాలైనట్లే విద్యారంగంపై కూడా శీతకన్నే ఉందని ఇది చెబుతోంది. చరిత్ర అధ్యయనం లోపించడం వల్ల భవిష్యత్తును తీర్చిదిద్దుకో లేకపోతున్నామని, 'అందమైన వృక్షం'(బ్యూటీఫుల్ ట్రీ)గా అభివర్ణితమైన మన ప్రాచీన విద్యావృక్షాన్ని ఆంగ్లేయులు కూకటివేళ్లతో పెకలించి బానిస మనస్తత్వాన్ని పెంచే విధానం అమలులోకి తెచ్చారన్నది నిపుణుల మాట. 'నేటి విద్యావిధానం ఆశించిన ఫలితాలు ఇవ్వక పోవడానికి సిబ్బంది కొరత, అరకొర మౌలిక సదుపాయాలు పేర్కొంటారు కానీ, విద్యాప్రణాళిక విధాన నిర్ణేతలు దేశీయ విద్యా చరిత్రను విస్మరించడమే అందుకు ప్రధాన కారణమని ఈ పుస్తకం కుండబద్దలు కొట్టింది. చరిత్రను విస్మరించిన వారిని అది కాటు వేస్తుందని, భవిష్యత్తు పరిహాసిస్తుందని కూడా రచయిత ముగింపు వాక్యాల్లో పేర్కొన్నారు. **రచన: ఖండవల్లి సత్యదేవప్రసాద్, పుటలు: 198 వెల: రూ.250/-**

## ఎం.ఎస్.గోళ్వాల్కర్ హిజ్ విజన్ అండ్ మిషన్




కాలం చక్రంలాంటిది, అలా నడుస్తూనే ఉంటుంది, ఆ కాలగమనంలో పరిస్థితుల్లో కూడా మార్పులు వస్తుంటాయి. కానీ, కాలానికీ, పరిస్థితులకూ అతీతమైన శాశ్వత విలువలు, సత్యాలు కొన్ని ఉంటాయి. వీటిని గుర్తించి, గౌరవించి, మార్గదర్శనం చేసిన మాన్యులు గురూజీగా ప్రసిద్ధులైన ఎం.ఎస్. గోళ్వాల్కర్. మూడు దశాబ్దాలకు పైగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు సర్ సంఘచాలక్‌గా వ్యవహరించిన ఆయన లోతైన అంతర్దృష్టులను, పరిపూర్ణమైన ముందు చూపుతో కూడిన మార్గదర్శనాన్ని స్వయంసేవకులకు అందించారు. ఈ ప్రపంచానికి ఎల్లవేళలా ఆమోదయోగ్యమైన జీవన దార్శనికతకు ఆధార సూత్రాలైన సత్యం, ధర్మం ఆయన ఆలోచనలను, ప్రసంగాలను సంకలనం చేసి కూర్చిన పుస్తకమే 'ఎం.ఎస్. గోళ్వాల్కర్–హిజ్ విజన్ అండ్ మిషన్'. మొత్తం ఏడు విభాగాలుగా ఈ పుస్తకాన్ని వర్గీకరించారు. మొదటి వర్గంలో ఈశ్వరతుల్యులు/ పవిత్రమైన ఆత్మ కలిగిన వారు ఎవరు? అన్న ప్రశ్నతో ప్రారంభించి రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, అరబిందో, సంఘ వ్యవస్థాపకులు డా॥ హెడ్గేవార్ గురించి ఉంటాయి. రెండవ భాగంలో ఈ భూమి, దాని సంతానం అన్న శీర్షిక కింద ఈ మాతృభూమి కుమారుడు హిందూ, జాతీయత, గుర్తింపు, జాతీయత అవసరం, సమాజం పట్ల మన బాధ్యత, పూజ వ్యాపారం కాదు, విజయానికి నిజమైన మార్గం, సేవ, సమాజ శాశ్వత చైతన్యం, శీల నిర్మాణ ప్రాముఖ్యత, అమరవీరులను గౌరవించి, విజేతలను అనుకరించడం వంటి పలు శీర్షికలను పొందుపరిచారు. మూడవ భాగంలో, ప్రపంచ సంక్షేమం– హిందూ దృక్కోణం అన్న శీర్షికతో ప్రపంచ ఐక్యత, హిందువులను సంఘటిత పరచడం, హిందూ సంస్కృతి ప్రముఖ లక్షణాలు, హిందుత్వ, సెక్యులరిజం గురించి మాట్లాడిన అంశాలున్నాయి. నాలుగవ భాగంలో ధర్మ, సంస్కృతి అన్న శీర్షిక కింద ధర్మం, పురోగతి, వసుధైవ కుటుంబకం, శాస్త్రం, ఆధ్యాత్మికత, అణుయుగం – ధర్మం సహా పునర్జన్మ వంటి అంశాలను కూడా చర్చించారు. ఐదవ భాగంలో ఆర్గనైజేషన్ అన్న శీర్షిక కింద సంఘంలో లక్ష్యాలు, మార్గాలు మొదలు కొని, కార్యకర్తలకుండవలసిన క్రమశిక్షణ, స్నేహం, ఆదర్శాలు, సహనం, ఆత్మ విశ్వాసం సహా అనేక వ్యవస్థాగత అంశాలను చర్చించారు. రిఫ్లెక్షన్స్ అన్న శీర్షికతో ఆరవ భాగంలో విదేశాలలోని సోదరులకు మార్గదర్శనం, గురూజీ తన గురించి మాట్లాడిన అంశాలు, గురూజీ జీవితంలో మైలురాళ్లు సహా పలు అంశాలను చర్చించారు. హిందూ జీవన విధానం ఏమిటి? వివిధ అంశాలపై ఆర్ఎస్ఎస్ అభిప్రాయాలు ఏమిటి? ఆదర్శ సంఘ కార్యకర్త ఎలా ఉండాలి సహా గురూజీ మాట్లాడిన అనేకానేక అంశాలను గుదిగుచ్చి ముద్రించిన ఈ పుస్తకం, సంఘం, దాని ఆలోచనా విధానం గురించీ కూడా చక్కని అవగాహనను కల్పిస్తుంది.

**సంకలనం: రంగాహరి, పే. 431 వెల: రూ. 400/-**


## మేరు ప్రస్తార్ - ది వండర్ వరల్డ్ ఆఫ్ ఇండియన్ మేథమెటిక్స్




ప్రాచీన భారత గణిత శాస్త్రానికి పాశ్చాత్యులు కూడా నేడు దండప్రమాణాలు చేస్తున్నారు. ఆధునిక కాలంలో కంప్యూటర్లకు, ప్రాచీన, మధ్య యుగకాలాలలో జరిగిన ఎన్నో అద్భుత నిర్మాణాలకూ కారణం ఈ గణిత శాస్త్ర గ్రంథాలే అంటే అతిశయోక్తి కాదేమో! ఈ పుస్తకంలో ప్రాచీన భారతదేశం దశాంశ విలువ సంఖ్య పద్ధతిని మాత్రమే కాదు, ద్వి సంఖ్య పద్ధతిని ఇచ్చిన విషయాన్ని, పైథాగరన్ సిద్ధాంతానికి ముందే బౌధాయనుడి సుల్బసూత్రాలు ఉన్న విషయాన్ని, ఆల్జీబ్రా, కాలుక్యులస్ భారత్‌లోనే పుట్టిన విషయాన్ని పుస్తకాన్ని పరిచయం చేసిన సుభాష్ కాక్ వెల్లడించారు. మరి ఆయన మాటల్లో ఎంత నిజముందో తెలుసుకోవాలంటే ఆరు భాగాలుగా, 30 అధ్యాయాల్లో వివరించిన విషయాలను తెలుసుకోవలసిందే. భారతీయ గణితశాస్త్రం ఎందుకు చదవాలో వివరిస్తూ, రచయిత చంద్రహాస్ ఎం హలాయ్ ఆల్జీబ్రాను వివరించి, అనేక ప్రాచీన గ్రంథాలలోని ఉదాహరణలను ఇచ్చారు. రెండవ భాగంలో ప్రోగ్రెషన్స్, మూడవ భాగంలో కాంబినేటొరిక్స్, నాలుగులో పింగళుడి ఛందశ్శాస్త్రం, ఐదవ భాగంలో కాలం, వేగం, దూరం సహా సమ్మిశ్రమ అంశాలను, ఆరవ భాగంలో ఆధునిక భారతీయ గణితశాస్త్రం గురించి వివరిస్తూ, రామానుజన్, కాప్రేకర్ ప్రతిపాదించిన అంశాలను అందించి, చివరి అధ్యాయంలో మేరు ప్రస్థార్ నుంచి గాల్టన్స్ బోర్డు వరకూ అంటూ పంపిణీని వివరించారు.

**రచయిత: చంద్రహాస్ ఎం హలాయ్, పే. 232 వెల: రూ.399/-**

## సోర్సెస్ ఆఫ్ కల్చరల్ హెరిటేజ్




**"చతుర్వేద పురాణాని సర్వోపనిషద్ స్తథః
రామయణ భారతం చ గీతా షట్‌దర్శనానిచ
జైనగామి స్త్రిపీతికా గురు గ్రంథః సతాం గిరః
ఈశ జ్ఞాననిధి శ్రేష్ఠ శ్రద్ధేయో హృది సర్వదా"** అన్న శ్లోక సంగ్రహమే సురేష్ సోని రచించిన ఈ పుస్తక సారాంశం. ఆ విషయమే ముందుమాటలో ఎం.జి. వైద్య రాశారు. కాబట్టి విషయం ఎంత వాస్తవమో చదివినవారికి ఇట్టే అర్థమైపోతుంది. ఈ గ్రంథాల సారమే మన ప్రాచీన సంస్కృతికి ఎలా మూలమైందో ఈ చిన్న పుస్తకంలో చూపే ప్రయత్నం రచయిత చేశారు. 12 అధ్యాయాలున్న ఈ పుస్తకంలో హిందుత్వ వ్యతిరేక కుట్రలను ప్రస్తావించి, హిందుత్వ అంటే ఏమిటో పరిచయం చేశారు. అనంతరం మన ప్రాచీన గ్రంథాలను పరిచయం చేసి, ఒక్కొక్క అధ్యాయంలో వాటి గొప్పదనం, అవి అందించే విలువలు, జీవన విధానం గురించి క్లుప్తంగానైనా, అర్థమయ్యేలా వివరించారు. ఇందులో ఆయన చార్వాక, అజీవికల గురించి, బౌద్ధ, జైన మతాలు, న్యాయ, వైశేషిక తాత్వికతలు, క్రియా, యోగ తాత్వికతలు, పూర్వ మీమాంస, వేదాంతాన్ని, భిన్నంగా కనిపించే తాత్విక సిద్ధాంతాలు అన్నింటి నడుమ సామరస్యాన్ని, చివరగా, తాత్వికత, శాఖ, పవిత్ర సంప్రదాయాల గురించి వివరిస్తూ పుస్తకాన్ని ముగించారు. శాశ్వతమైన మన సాంస్కృతిక వారసత్వానికి మూలాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలంటే ఈ పుస్తకం చదవాలి. భవిష్యత్ తరాల చేత చదివించాలి.

**రచయిత : సురేశ్ సోని, పే. 152 వెల: రూ. 250/-**

**పై పుస్తకాలకు: సాహిత్యనికేతన్,** బర్కత్‌పురా:
040–27563236, 9290127329, 8179163198
**సాహిత్యనికేతన్,** కోఠి: 9440589722
**సాహిత్యనికేతన్,** విజయవాడ: 8333812687

బాంగ్లాదేశ్ హిందువులపై కొనసాగుతున్న నరమేధంపై అంతర్జాతీయ మానవహక్కుల దినం సందర్భంగా "మానవ హక్కుల సంస్థ" తెలంగాణ శాఖ డిసెంబర్ 10న ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజం తక్షణం మరింత చైతన్యం కావలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వంలో వివిధ హోదాలలో సేవలందించిన పూర్వ అధికారులు పాల్గొని బాంగ్లాదేశ్‌లోని పరిణామాలకు సంబంధించిన చారిత్రక కారణాలు, తమ పరిశీలన-అనుభవాలు, నేటి పరిస్థితి, ప్రస్తుతం-భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలు, పరిష్కారం దిశగా సూచనలు చేస్తూ అర్థవంతమైన చర్చ జరిపారు. భారత ప్రభుత్వంతో పాటు పౌర సమాజం చేపట్టవలసిన కార్యాచరణపై పలు అంశాలతో తీర్మానాన్ని ప్రతిపాదించారు.




# బాంగ్లాదేశ్ హిందువులను దేశంలోకి అనుమతించాలి!

బాంగ్లాదేశ్‌లోని హిందువులపై జరుగుతున్న మారణకాండ, మైనార్టీల మానవహక్కుల ఉల్లంఘనకు శాశ్వతంగా ముగింపు పలికేలా భారత ప్రభుత్వం వెంటనే అన్ని రకాల చర్యలూ తీసుకోవడం, బాంగ్లా హిందువులను దేశంలోకి అనుమతించడం, ఇతర అంశాలతో రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం ఆమోదించింది.

ముఖ్యవక్తలుగా పాల్గొన్న భారత హోంశాఖ పూర్వ కార్యదర్శి పద్మనాభయ్య చర్చను ప్రారంభించారు. అఫ్ఘానిస్తాన్, మయన్మార్, శ్రీలంక, పాకిస్తాన్, బాంగ్లాదేశ్ దేశాలు ఒకనాడు భారత్‌లో భాగంగా ఉండేవని గుర్తు చేస్తూ పూర్వ ప్రధాని గుజ్రాల్ నేతృత్వంలోని ప్రభుత్వం "పొరుగు దేశాలకు ప్రాధాన్యత" అంటూ అనుసరించిన విధానం ఏ మేరకు విజయవంతమైందో నేటి పరిణామాలను చూసి మనమే గ్రహించాలన్నారు. సెక్యులర్ రాజ్యాంగం ఉన్నప్పటికీ ముస్లింలు అధికంగా ఉన్న బాంగ్లాదేశ్‌లో హిందువులకు తీవ్ర నష్టం జరిగిందని, మన దేశంలో కూడా ముస్లిం జనాభా వేగంగా పెరుగుతున్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. భారతదేశంలో UCC ని వెంటనే అమలు చేయాలని పద్మనాభయ్య స్పష్టం చేశారు. అసలు మానవ హక్కులకు సంబంధించి ప్రపంచంలో సర్వే నిర్వహించి కామెంట్స్ చేసే అధికారం అమెరికాకు ఎక్కడిదని ప్రశ్నించారు.

ఆంధ్రభూమి పత్రిక పూర్వ సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు ఎంవిఆర్ శాస్త్రి మాట్లాడుతూ బాంగ్లాదేశ్‌లో హింసాకాండకు ప్రధాన బాధ్యత ఆ దేశ ప్రధాని మహ్మద్ యూనిస్‌దేనన్నారు. లక్షలాది మంది హిందువులపై మారణకాండ జరుగుతుంటే మౌనంగా ఉన్న కమ్యూనిస్టుల వైఖరిని ఎండగట్టారు. భారత్‌లో మైనార్టీల రక్షణ గురించి సెనెట్‌లో పెద్ద చర్చ చేపట్టిన అమెరికా నేడు బాంగ్లాదేశ్‌లో లక్షలాది హిందువులు ఊచకోతకు గురవుతుంటే మౌనంగా ఉందని, అక్కడ చనిపోయినవారు హిందువులు కానట్లయితే భారీ చర్చ చేసేవారని అగ్రరాజ్యం వైఖరిని దుయ్యబట్టారు.

బాంగ్లాదేశ్ మారణకాండపై ఇంగ్లాండ్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో చర్చ జరగాలని ఆ దేశ ఎంపీలు కోరుతుండగా… మరోవైపు అమెరికా సెనెటర్ తులసీ గబార్డ్ బాంగ్లాదేశ్ పరిణామాలను తీవ్రంగా ఖండించారని, అయితే భారత పార్లమెంటులో మాత్రం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చర్యలు జోకర్‌ని తలపిస్తున్నాయని మండిపడ్డారు. బాంగ్లాదేశ్ హిందువులను కాపాడే క్రమంలో పాకిస్తాన్‌కు సైతం బుద్ధి చెప్పాలంటే 1971 నాటి పరిణామాల తరహాలోనే అక్కడ భారత్ జోక్యం చేసుకోవాలని, వారికి అర్థమయ్యే భాష అదేనని, అప్పుడు మాత్రమే ఈ సమస్య పరిష్కారమవుతుందని తేల్చి చెప్పారు. సామాజిక కార్యకర్త, న్యాయవాది మోనికా ఆరోరా స్పందిస్తూ బాంగ్లాదేశ్ పరిణామాలపై 4 నెలల పాటు తాము నిర్వహించిన నిజ నిర్ధారణ కార్యాచరణ నివేదికలోని అంశాలను రౌండ్ టేబుల్ ముందుంచారు. అక్కడ పేదలు, బలహీన వర్గాల హిందువులపై మాత్రమే దాడులు జరుగుతున్నాయనుకోవడం సరికాదంటూ ఆ సమాజంలో మంచి సేవలతో పేరు ప్రఖ్యాతులు పొందిన లాయర్లు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, వ్యాపారులైన హిందువులు, బాంగ్లాదేశ్ పోలీస్, ఆర్మీలో ఉన్న హిందువులను సైతం ఊచకోతకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రాణాలతో ఉండాలంటే మతం మారాలి లేదా లక్షలాది బాంగ్లాదేశ్ కరెన్సీతో జిజియా (లంచం) కట్టాలని డిమాండ్ చేస్తూ బీఎన్‌పీ పార్టీ కార్యకర్తలు, జమాతే ఇస్లామీ తీవ్రవాదులు రేయింబవళ్లు హిందువులే లక్ష్యంగా వెంటాడుతున్నారని చెప్పారు. నిజనిర్ధారణ ప్రక్రియలో బాగంగా మోనికా బృందం బాంగ్లాదేశ్‌లో మాట్లాడిన లాయర్లు, డాక్టర్లు, కళాకారుల అనుభవాలు, వేదనను, వారితో జరిగిన ఆవేదనా భరిత సంభాషణలను సభలో వెల్లడించారు. ప్రస్తుతం అరెస్ట్ అయిన ఇస్కాన్ సన్యాసి చిన్మయ్ కేవలం మైనార్టీల రక్షణకు డిమాండ్ చేసినందుకే అరెస్ట్ చేశారని, అందులో భాగంగా మైనార్టీలకు ఒక మంత్రిత్వశాఖ, మైనార్టీల కేసుల విచారణకు ట్రిబ్యునల్, దుర్గాపూజకు అనుకూల వాతావరణం, మైనార్టీలకు గౌరవప్రదమైన జీవనం కోరారని మోనికా వివరించారు.

ప్రజ్ఞాభారతి ఛైర్మన్ హనుమాన్ చౌదరి స్పందిస్తూ ఇస్లామిక్ సమాజంలో ముస్లిమేతరులకు మానవహక్కులు లేవన్నారు. 62 సభ్యదేశాలున్న OIC ఇదే విషయాన్ని ఎప్పుడో బహిరంగంగా స్పష్టం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. బాంగ్లాదేశ్ మారణకాండపై ఐక్యరాజ్యసమితితో పాటు అంతర్జాతీయ కోర్టు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇక హైదరాబాదులో అక్రమ కట్టడాల కూల్చివేతకు ఉద్దేశించిన హైడ్రా ముస్లింలవైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఎత్తి చూపారు.

సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ స్పందిస్తూ బాంగ్లాదేశ్ హిందువుల విషయంలో భారతదేశం వ్యక్తం చేసిన ఆందోళనపై అది తమ ఆంతరంగిక విషయమంటూ బాంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జషిముద్దీన్ చేసిన వ్యాఖ్యల వెనుక అంతరార్థాన్ని గుర్తించాలని హెచ్చరించారు. ఇది చాలక భారత్‌లోని బెంగాల్, బిహార్, ఒడిషా రాష్ట్రాలను కూడా తీసుకుంటామని బంగ్లాదేశ్‌లోని బీఎన్‌పీకి చెందిన వ్యక్తులు చేసిన హెచ్చరికల వెనుక ఎవరున్నారో గ్రహించాలన్నారు.

సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్ మాట్లాడుతూ బాంగ్లాదేశ్‌లో హిందువుల ఊచకోత, వారి ఆవేదన, హక్కుల ఉల్లంఘన గురించి యావత్ ప్రపంచంలోని హిందువులందరికీ తెలియాలన్నారు. ఇందుకోసం ఢిల్లీలో మీడియా ద్వారా లేదా విశ్వహిందూ పరిషత్ ద్వారా ధర్మాచార్యుల సభ జరగాలని, బాంగ్లాదేశ్ హిందువుల భవిష్యత్తు ప్రపంచంలోని హిందువుల భవిష్యత్తు అని తెలియజేస్తూ హిందువులందరి నుంచీ ఏకవాక్య సందేశం భారత రాష్ట్రపతికి చేరేలా పంపాలని, యువతరం స్పందించకుంటే వారి కుటుంబాలు దానికి మూల్యం చెల్లించుకోవాలనే సందేశం వెళ్లాలని కోరారు. ★

# ఆదర్శమూర్తి జస్టిస్



ఉమ్మడి రాష్ట్రానికి ఎన్.టి. రామరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఒక ఉన్నత వ్యక్తిని న్యాయమూర్తిగా ఎంపిక చేసింది. వీరికి ఆర్ ఎస్ఎస్‌లో బాధ్యతలు ఉన్నందున జడ్జిగా నియామకం చేయాలంటే సంఘంతో సంబంధం లేదని ఉత్తర మివ్వాలని, నాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున న్యాయశాఖ మంత్రిగా ఉన్న శివశంకర్ కోరినపుడు, సంఘము నిషేధిత సంస్థ కాదని, దాని కార్యకలాపాలు దేశానికి హానికరం కాదు కదా... అని సున్నితంగా జడ్జి పదవిని తిరస్కరించి తమ నిబద్ధతను చాటారు. ఆయనే జస్టిస్ పర్వతరావు. తర్వాత వాజపేయి నాయకత్వంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం ఏర్పడినపుడు పర్వతరావు జడ్జిగా నియమితులయ్యారు, అది వేరే విషయం. అప్పుడు కూడా వీరు ముందుగా దీనిని అంగీకరించలేదు. తదుపరి ప్రధాన న్యాయమూర్తి కోరిన మీదట చివరకు ఒప్పుకొని హైకోర్టు జడ్జీగా సేవలందించారు. జడ్జిగా పదవీవిరమణ చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ కన్స్యూమర్ ఫోరమ్ చైర్మన్‌గా 5 సంవత్సరాల కాలానికి నియమించింది. ఆ సమయంలో జిల్లా స్థాయిలో సరైన సౌకర్యములు లేని విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి వీరు కొన్ని సూచనలు చేసినారు. ప్రభుత్వం వాటిని ఆమోదించ నందున రెండు సంవత్సరాల తర్వాత ఈ పదవి నుండి వైదొలగారు.

ఇలాంటి ఉన్నత విలువలతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి, ఎందరికో స్ఫూర్తినిచ్చిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దక్షిణ మధ్య క్షేత్ర (తెలంగాణ, ఆంధ్ర, కర్నాటక) పూర్వ సంఘచాలకులు జస్టిస్ సుంకవల్లి పర్వతరావు అనారోగ్య కారణాలతో 11 డిసెంబర్ 2024 ఉదయం 11.30గం.కు భాగ్య నగరంలోని తమ నివాసంలో స్వర్గస్థులయ్యారు.

పర్వతరావు 1935లో ఆంధ్రప్రదేశ్‌లోని ఉంగుటూరులో జన్మించారు. విజయవాడలో ఇంటర్మీడియట్ వరకు చదివిన తరువాత మదరాసు లయోలా కళాశాల నుంచి వ్యవసాయంలో బీఎస్సీ డిగ్రీ అందుకున్నారు. అనంతరం 1954లో ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీలో ఫిజిక్స్, ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌ను సెంట్ కేటర్నీస్ సొసైటీలో పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చారు. అనంతరం 1958–60 మధ్య మద్రాసులో న్యాయ విద్యను అభ్యసించి, హైదరాబాదులోని దువ్వూరి నరసరాజువద్ద సహాయకులుగా వృత్తి నైపుణ్యం సాధించి 1961నుంచీ అడ్వకేట్‌గా వృత్తి చేసేందుకు అనుమతి పొందారు. వీరు న్యాయవాదవృత్తితో పాటుగా కంపెనీల వ్యవహారాలలో సైతం మంచి ప్రతిభను కనబరిచారు. వైద్యం, ఇంజనీరింగ్ ఇతర విషయాలపై కూడా అనేక పుస్తకాలు చదువుతూ ఇతర అంశాలలోనూ మంచి అధ్యయనంతో అవగాహనను కలిగి ఉండేవారు.

న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన తరువాత పర్వతరావు సామాజిక సేవా కార్యక్రమాలలో పూర్తిగా నిమగ్నమయ్యారు. తొలుత క్షేత్ర సంఘచాలక్‌గాను తదుపరి అఖిల భారతీయ న్యాయవాద పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలను నెరవేర్చారు. న్యాయ వాదిగా, న్యాయనిర్ణేతలుగా ఉన్నత విలువలను పాటించేవారు. ఇందుకు ఉదాహరణ చెప్పాలంటే, ఒకసారి వ్యక్తిగత పర్యటనలో స్వగ్రామం నాచుగుంట వచ్చినపుడు జిల్లా కోర్టువారు ఏలూరు రైల్వేస్టేషన్‌లో వీరికి అల్పాహారం ఏర్పాటు చేయగా, అందుకైన ఖర్చు చెల్లించారు. వ్యక్తిగత పర్యటన కోసం ఏర్పాటు చేసిన కారుకు ఎంత కిరాయి చెల్లించవలసినది తెలుసుకొని చెల్లించారు. ఒకవేళ జిల్లా కోర్టువారి కారులో ప్రయాణం చేయవలసి వస్తే, కారు పర్యటన పుస్తకంలో పర్యటన గురించి నమోదుచేసి ఆ ప్రకారం “చెక్”ను హైదరాబాదు వెళ్లిన తరువాత పంపేవారు. ఇదీవారి నిజాయతీ. పర్వతరావుగారి సతీమణి లక్ష్మికాంతం. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు (పద్మ,

## ఆయన సంఘనిష్ఠ ఆదర్శనీయం!




గౌరవనీయ పర్వతరావు మృతి గురించిన విషాద సమాచారం వజ్రపాతంలా తగిలింది. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణలో దశాబ్దాలు తరబడి సంఘ కార్యకలాపాల సంరక్షకుడిగా ఆయన ఛత్రఛాయలో ఉన్న అనుభవం మనకి ఉంది. ఆయన సంఘనిష్ఠ, పారదర్శకత, క్రమశిక్షణ, ఆత్మీయతతో కూడిన జీవనశైలిని, ప్రవర్తనను ప్రత్యక్షంగా చూశాను. ఆయన లేని లోటు పూడ్చలేనిది. ఆయన స్మృతిలో వ్యక్తిగతంగా, సంఘ తరపున వినయ పూర్వకంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. – డా. మోహన్ భాగవత్ (సర్‌సంఘచాలక్)

## వివేకవంతమైన కార్యకర్త



అంకితభావం కలిగి, అందరికీ మార్గదర్శనంచేసిన అత్యంత వివేకవంతమైన కార్యకర్త పర్వతరావుజీ. అటువంటి వ్యక్తి జీవితయాత్ర ముగిసిపోయింది. కానీ, అత్యంత ప్రేరణాత్మకమైన వ్యక్తిత్వంగా ఆయన ఎప్పుడూ అందరి జ్ఞాపకాలలో మిగిలే ఉంటారు. అటువంటి ఉన్నత ఆత్మకు అంజలిఘటిస్తున్నాను. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ, ఆయన ఆత్మకు సద్గతిని ప్రసాదించవలసిందిగా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఓం శాంతిః. –దత్తాత్రేయ హొసబలె (సర్‌కార్యవాహ)

## స్ఫూర్తిమంతమైన జీవితం



జస్టిస్ పర్వతరావుజీ భౌతిక ప్రపంచాన్ని వీడి వెళ్లారన్న వార్త ఎంతో వేదనకు గురిచేసింది. ఆయన సంపర్కంలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయకోవిదుడుగా, న్యాయమూర్తిగా ఆయన జీవితం ఎంతో స్ఫూర్తిని ఇచ్చేది. ఆయన ఇచ్చిన అనేక తీర్పులు మైలురాయి వంటివి. సంఘపని, సామాజిక అంశాలపై క్షేత్ర సంఘచాలక్‌గా ఆయన చేసిన వ్యాఖ్యలు సునిశితమైనవి, మార్గ దర్శనంచేసేవి. ఆయనకు సవినయ పూర్వకంగా నమస్కారం చేస్తున్నాను.

–వి. నాగరాజ్ (పూర్వ క్షేత్ర సంఘచాలక్)

# సుంకవల్లి పర్వతరావు

అనూరాధ, జ్యోతిర్మయి) ఉన్నారు. పిల్లలు ముగ్గురిని ఉన్నత చదువులు చదివించారు. అంతేగాక తమ శ్రీమతిని కూడా మెట్రిక్యులేషన్, తరువాత డిగ్రీ పోస్టు గ్రాడ్యుయేషన్, లా డిగ్రీలు చేయించారు. వీరి శ్రీమతి తమ పెద్దమ్మాయి పద్మతో కలిసి 'లా' కాలేజీకి వెళ్లే వారు.

పర్వతరావు జీవితంలో ఒక ముఖ్య ఘట్టాన్ని ఈ సందర్భంగా చెప్పుకోవాలి. పిల్లలు ముగ్గురూ పాఠశాల విద్యలో ఉన్నప్పుడు ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చింది. ఆ సందర్భంలో అమ్మిన భూములు పోను, దాదాపు 30 ఎకరాలలోని 27 ఎకరాలను గౌతమి సేవాసమితికి దానమిచ్చారు. పిల్లలు బాగా చిన్న వయసులో ఉన్నపుడు, అందులోనూ అందరూ ఆడపిల్లలే ఉండగా ఇలాంటి దానాలు చేయడానికి మనోధైర్యం, ఆత్మవిశ్వాసం కావాలని అంతా పర్వతరావును ప్రశంసించారు. తర్వాత కంకరబీడు 5 ఎకరాలను గోశాల నిమిత్తం ఇచ్చారు. కుటుంబానికి ఫలసాయం వచ్చే ఆధారం లేకుండానే పూర్వార్జితపు ఆస్తి మొత్తాన్ని ఇచ్చేశారు.

''మన కుటుంబాలలో సంతానం చిన్న వయసులో ఉండగా ఇలా దానం చేసినవారికి వివాహాది ఇతర కార్యక్రమాల నిర్వహణ కష్టమవుతుంది కదా, మీరంటే వారికి నమ్మకం, గౌరవం, మీరు చెప్తే వారు నిర్ణయం మార్చుకుంటారు కనుక చెప్పండి" అని పర్వతరావుగారి చిన్నాన్నా సత్యనారాయణరావును వారి శ్రీమతి కోరింది.

అపుడు సత్యనారాయణ, "అబ్బాయి బాగా చదువుకున్నవాడు, మంచి విజ్ఞత కల్గినవాడికి నేను చెప్పినా నిర్ణయం మారుతుందని అనుకోను, అయినా ప్రయత్నిస్తాను. ఈ విషయంలో నువ్వు చింతించకు. భగవంతుడు మంచివారికి అన్యాయం చేయడు" అన్నాడు.

అపుడు ఆమె, "వారిలో మార్పు తీసుకొని రాగల వ్యక్తి మావయ్యగారే ఇలా అంటే ఇక ఎలా? పైగా మామయ్యగారికి నల్గురు కొడుకులు ఉండటమే కాక ఆస్తి ఏ విధమైన దానాలూ చేయకుండా కాపాడుకుంటూ, నాకు మాత్రం భగవంతుడు ఏమీ అన్యాయం చేయడని చెపుతున్నారు సరే, ఎలా జరిగితే అలా జరుగుతుంది" అనుకొంది. ఈ విషయాన్ని మూడవ అమ్మాయి జ్యోతిర్మయి వివాహం అయిన తర్వాత ఆమె ఆనందంతో చెప్పింది. ముగ్గురు అమ్మాయిల వివాహాలను మంచినీరు త్రాగినంత తేలికగా జరిపామని చెప్పింది. అపుడు గుర్తొచ్చాయి సత్యనారాయణరావుగారి అన్న మాటలు వీరికి.

దేశంలో ఎమర్జెన్సీ తరువాత జరిగిన జన జాగరణలో పర్వతరావు సంఘ్ పరిచయంలోకి వచ్చారు. తరువాత జరిగిన ప్రాథమిక శిక్షావర్గలో వర్గ అధికారిగా ఉన్నారు. నగర సంఘచాలక్‌గా, భాగ్ సంఘచాలక్‌గా, భాగ్యనగర్ విభాగ్ సంఘచాలక్‌గా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ స్వయంసేవకులతో కలసి పనిచేశారు. పర్వతరావు హైకోర్టు న్యాయమూర్తిగా పదవీవిరమణ చేసిన తరువాత 2000 సంవత్సరం నుండి 2012 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో ఉన్న దక్షిణ మధ్య క్షేత్ర సంఘచాలక్‌గా బాధ్యతలు నిర్వహించారు.

సామాజిక సేవలలో సైతం తనదైన ముద్ర వేసిన పర్వతరావు, స్వస్థలం ఉంగుటూరులో సుమారు 45 ఏళ్ల కిందట 48 సెంట్ల భూమిని డాక్టర్ సుంకవల్లి విజ్ఞానభారతి పాఠశాలకోసం అందజేశారు. పాఠశాల నిర్మాణంకోసం రూ.10 లక్షలు స్వంత డబ్బులు ఇవ్వడమేగాక తన దగ్గర పనిచేసిన లాయర్స్, రిటైర్డ్ జడ్జీల నుండి కోటి రూపాయలు, బీవీకే నుంచి 20 లక్షలు సేకరించి పాఠశాల భవనాన్ని నిర్మింపచేశారు. పాఠశాలను నిర్మించి బివికే వైజాగ్ సంస్థకి అప్పగించారు.

తమ వ్యవసాయ క్షేత్రంలోని 27 ఎకరాలను గౌతమిసేవాసంస్థకు అప్పగించారు. మరో 5 ఎకరాలు గోపాలకృష్ణ గోశాలకు వితరణ చేసి గోశాల నెలకొల్పటానికి ప్రధాన కారకులయ్యారు. వారికి మిగిలిన 280 గజాల స్థలంలో ఉంగుటూరు హైవే ప్రక్కన స్థలంలో ఆర్గానిక్ గో ఉత్పత్తుల అమ్మకానికి 16 లక్షలతో భవనాన్ని నిర్మించి ఇచ్చారు. ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించే పర్వతరావు వదనాన్ని ఎప్పటికీ మరచిపోలేమని, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసాలతో కూడిన వారి ఉదాత్త జీవితాన్ని అందరమూ స్మరించుకోవాలి.

## సంస్మరణ సభ

జస్టిస్ సుంకవల్లి పర్వతరావు సంస్మరణ సభ డిసెంబర్ 21, 2024 న సా. 6.30 గం.లకు భాగ్యనగర్ , నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కళాశాల, సర్దార్‌పటేల్ హాల్‌లో జరుగుతుంది.

## గ్రామాభివృద్ధి కోసం స్వప్నించారు

పర్వతరావు హైకోర్టు న్యాయవాదిగా ఉండగా సంఘ సంపర్కంలోకి వచ్చారు. ఒక బాల స్వయం సేవక్ అన్నట్టు సాధన చేశారు. కంపెనీ లాలో దేశంలోనే అత్యంత నైపుణ్యం కలవారు. వారి నాన్నగారు ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ఎఫ్ఆర్‌సిఎస్. డా. సుంకవల్లి కుటుంబం చాలా ప్రభావవంతమైన సంపన్నమైనది. మాత్రం పర్వతరావు శాఖలో లీనమైపోయారు. వారికప్పగించిన సంఘ బాధ్యతను సమర్ధంగా పూర్తిచేశారు.

స్వర్గీయ సోమేపల్లి సోమయ్య అంటే పర్వతరావుగారికి అనిర్వచనీయ గౌరవం. శ్రీమతి లక్ష్మీ కాంతం సేవికాసమితిలో క్రియాశీలకంగా పని చేశారు. వారి బంధువులందరినీ సంఘానికి పరిచయం చేశారు. గోదావరి, కృష్ణా జిల్లాలో ఎంతో మందిని మా అందరికీ పరిచయం చేశారు. గౌతమి సేవాసమితికి వారిచ్చిన భూమిలో పూర్వ సర్ సంఘచాలక్ సుదర్శన్‌జీ ప్రేరణతో 1985 నుండి సేంద్రియ వ్యవసాయం విజయవంతంగా జరుగుతోంది.



గ్రామాలు అభివృద్ధి చెందాలని పర్వతరావు ఆకాంక్షించేవారు. గ్రామంలో ఉంటూ ఎంతో శ్రమించేవారు. సంఘానికి స్వస్తి చెబితేనే హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపిక చేస్తామని చెప్పినప్పుడు, తనకు సంఘ పనే శాశ్వతం అని నిక్కచ్చిగా చెప్పారు. స్వయంసేవక్ జీవితం కోసమే నిలబడ్డారు. అందువల్ల కొంత ఆలస్యంగా వారిని న్యాయమూర్తి పదవి వరించింది. ఆ పదవిలో నిజాయతీతో సమర్థంగా, ఆదర్శంగా జీవించారు. న్యాయమూర్తిగా పదవి విరమణ తర్వాత వెంటనే అప్పటి సర్‌కార్యవాహ శేషాద్రి సూచన మేరకు క్షేత్ర సంఘచాలకులుగా బాధ్యత స్వీకరించి విస్తృతంగా పర్యటించారు.

కన్స్యూమర్ ఫోరమ్ చైర్మన్‌గా నియమించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి పిలుపు వచ్చింది. వినయపూర్వకంగా తిరస్కరించారు. ఉంటే 5 ఏళ్ల పాటు ధనం వచ్చేది. కానీ సంఘకార్యం కోసం తిరస్కరించారు. 'వారు జీవితంలో ఎవరికీ ఎలాంటి చెడు చేయలేదు మంచినే చేశారు. పవిత్రమైన జీవితం గడిపారు' అంటారు జస్టిస్ రాములు. అక్టోబర్‌లో వారి ఇంటిలో భోజనం చేశాను. చాలా ప్రశాంతంగా ఉన్నారు. 90 ఏండ్లు వస్తున్నాయని ఉత్సాహంతో చెప్పారు. కానీ విధి బలియమైనది. వారి ఆనందం పరమేశ్వరుడిలో విలీనమైనది. వారి కర్మమయ జీవితం నిరంతరం ప్రేరణను ఇస్తూనే ఉంటుంది.

– వి.భాగయ్య

(అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు)

## తెలుసుకుందాం

## ఉమాశివలింగేశ్వర స్వామి దేవాలయం శివకోటి



ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా, శివకోడు (శివకోటి) గ్రామంలో ఈ దేవాలయం కొలువుదీరింది. 1851వ సంవత్సరంలో దీనిని నిర్మించినట్లుగా తెలుస్తోంది. పూర్వం కోనసీమ ప్రాంతం చాలా వరకు పెద్దాపురం సంస్థానాధీశుల అధీనంలో ఉండేది. ఈ ఆలయాన్ని అప్పటి పెద్దాపురం మహారాజావారు నిర్మించి, ఆలయ నిర్వహణార్థం దేవాలయానికి మాన్యాలు ఇచ్చారని చారిత్రక ఆధారాలున్నాయి. ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో మహాశివరాత్రి, గణపతి నవరాత్రులు, దేవీనవరాత్రులు వైభవంగా జరుగుతాయి.

## కథ | నిజమైన స్నేహం!



అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక చిలుక, ఒక జింక ఎంతో స్నేహంగా ఉండేవి.

ఏ ఆపద వచ్చినా ఒకరికి ఒకరు అండగా నిలబడేవి. కష్టసుఖాలు పంచుకునేవి.

కానీ అనుకోకుండా ఒక రోజు జింకకు ఓ ఆపద వచ్చింది.

ఒకరోజు వేటగాడు వచ్చి ఆ అడవిలో వల పన్నాడు.

ఆహారం కోసం వెళ్తున్న జింక ఆ వేటగాడి వలలో చిక్కుకుంది.

తప్పించుకోవాలని ప్రయత్నించింది. కానీ కుదరలేదు. దీంతో స్పృహ తప్పినట్లు పడిపోయింది.

## పద్యము

**మిరెము గింజ చూడ మీద నల్లగనుండు**
**కొఱికి చూడ లోనచుఱుకు మనును**
**సజ్జనులగువారి సార మిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** మిరియము గింజ పైకి చూచినచో నల్లగా యున్ననూ, కొరికి చూచినచో కారంగా మంటగా ఉండును. ఆ విధంగానే మంచివాడు పైకి చూచుటకు అలంకారములు లేకపోయిననూ, లోపల హృదయమునందు మేధాసంపత్తి నిండియుండును అని భావం.

## శ్లోకము

**స్వదేశే కష్టమాపన్నే,**
**ఉదాసీనాస్తుయే నరాః**
**నైవ చ ప్రతికుర్వన్తి తే**
**నరాః శత్రునందనాః**

**భావం :** దేశానికి ఆపద కలిగినప్పుడు పట్టించుకోకుండా, దూరంగా నిలబడి చూస్తూ ఊరుకుండేవారు, ప్రతీకారయత్నం చేయనివారు శత్రువులకే ఆనందం కలిగిస్తారు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| పర్వతం | రాష్ట్రం |
| సహ్యాద్రి | గోవా |
| రత్నగిరి | కర్ణాటక |
| నీలగిరి | కేరళ |
| అన్నామలై | తమిళనాడు |
| ధర్‌సింఘా | మహారాష్ట్ర |

సమాధానాలు : సహ్యాద్రి–మహారాష్ట్ర; రత్నగిరి–కర్ణాటక; నీలగిరి–తమిళనాడు; అన్నామలై–కేరళ; ధర్‌సింఘా–గోవా.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### శిరీష్ కుమార్ మెహతా



మహారాష్ట్రకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు. 28 డిసెంబర్, 1926న జన్మించారు. సెప్టెంబర్ 9, 1942న శిరీష్ కుమార్ నాయకత్వంలో నిర్వహించిన ర్యాలీలో మంగళ్ బజార్ ప్రాంతంలో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. చేతిలో జాతీయ జెండాతో 'వందేమాతరం' నినాదంతో శిరీష్ కుమార్ ముందుకు కదిలారు. అతనితో పాటు అనేకమంది నిరసనకారులు పోలీసులకు ఎదురెళ్లారు. దాంతో పోలీసులు కాల్పులు జరపగా శిరీష్ కుమార్ అక్కడికక్కడే మరణించారు. అతనితో పాటు ధన్సుఖ్‌లాల్ వాని, ఘనశ్యామ్ దాస్, శశిధర్ కేత్కర్, లాల్దాస్ అనే ఉద్యమకారులు కూడా మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించడాన్ని ఏమంటారు?
2. దేశంలో మొట్టమొదటి సిమెంట్ కర్మాగారం ఎక్కడ స్థాపించారు?
3. W.T.O. ని విస్తరించండి?

జవాబులు : 1. జమిలి ఎన్నికలు; 2. చెన్నై (1904); 3. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్.



జింకను భుజాన వేసుకుని వేటగాడు ఇంటికి బయలుదేరాడు.

ఇదంతా చెట్టుపై నుంచి చూస్తున్న చిలుక.. తన మిత్రుడిని ఎలాగైనా కాపాడాలనుకుంది.

వేటగాడు వెళ్తున్న దారిలో.. దెబ్బతగిలి ఎగరలేకపోతున్న దానిలా నటించింది.

చిలుకను చూసిన వేటగాడు.. భుజాన ఉన్న జింకను పక్కన పెట్టి చిలుక వద్దకు వెళ్లాడు.

అప్పటికే తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్న జింక.. ఒక్క ఉదుటున పారిపోయింది.

వేటగాడు పట్టుకునేలోపు చిలుక రివ్వున ఎగిరిపోయింది. ★

## మెదడుకు మేత

ఓయి రాజా! ఒడ్డు పొడుగేమి? పట్టుకోబోతే పిడికెడు లేవు?

జవాబు : పొగ

## మంచిమాట

నిజాయతీని మించిన వంశపారంపర్య ఆస్తి మరొకటి లేదు!



# వారఫలాలు
23-29 డిసెంబర్ 2024

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. భూములు, వాహనాలు కొనుగోలు. రియల్టర్లకు లాభదాయకంగా ఉంటుంది. ఆలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం. రాబడి సంతృప్తికరం. వ్యాపారులకు మరింత అనుకూలం. ఉద్యోగులకు హోదాలు. కళాకారులకు సన్మానం. రచయితలు, క్రీడాకారులు నైపుణ్యతను చాటుకుంటారు. 23.24 తేదీల్లో వృథాఖర్చులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపడతారు. యుక్తిగా వివాదాల నుంచి బయటపడతారు. పరిచయాలు మరింత పెరుగుతాయి. ప్రముఖులతో చర్చలు సఫలమవుతాయి. నిరుద్యోగులకు ఒక సమాచారం మరింత ఊరటనిస్తుంది. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు అందుకుంటారు. రాజకీయవర్గాలకు పదవీయోగం. కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 24,25 తేదీల్లో వ్యయప్రయాసలు. శివపంచాక్షరి పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆలోచనలు అమలు చేస్తారు. సోదరులు, సోదరీలతో విభేదాలు తొలగుతాయి. అనుకున్న విధంగా డబ్బు సమకూరుతుంది. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబంలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వాహనయోగం. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు మరింత ఆదరణ లభిస్తుంది. 27,28 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

శ్రమ తప్ప ఆశించిన ఫలితం కనిపించదు. బంధువులతో అకారణంగా విభేదాలు. మీ ప్రతిపాదనలను కుటుంబసభ్యులు వ్యతిరేకిస్తారు. కొన్ని సమస్యలు సహనాన్ని పరీక్షిస్తాయి. వ్యాపారులకు కొంత గందరగోళంగా ఉంటుంది. ఉద్యోగులకు మరింత పనిభారం తప్పదు. కళా కారులకు ఒత్తిడులు పెరుగుతాయి. పరిశోధకులు, రచయితలకు విదేశీ పర్యటనలు వాయిదా. 25,26 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. విష్ణుధ్యానం చేయండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. మీ నిర్ణయాలపై కుటుంబంలో ఆమోదం లభిస్తుంది. వ్యాపారస్తులు గతం కంటే మరింత పుంజుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ఆటంకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. 28,29తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో తగాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. నూతన ఉద్యోగాన్వేషణలో విజయం. పలుకుబడి పెరుగుతుంది. ఆస్తుల విషయంలో చిక్కులు తొలగుతాయి. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 23,24 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆదిత్య హృదయం పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు


ఆదాయం సంతృప్తినిస్తుంది. చేపట్టిన కార్యక్రమాలు సజావు. ప్రముఖుల నుంచి ముఖ్య సమాచారం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగస్తులకు కొత్త హోదాలు. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులకు అరుదైన ఆహ్వానాలు 27,28 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. విచిత్రమైన సంఘటనలు ఎదురవుతాయి. కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఇంట్లో శుభకార్యాలు నిర్వహిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సజావు. వ్యాపారులు సంస్థలను విస్తరిస్తారు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు. పారిశ్రామికవర్గాలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 26,27తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆంజనేయ దండకం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థిక




సింహంభట్ల సుబ్బారావు
6300674054


పరిస్థితి మెరుగుపడి రుణబాధలు తొలగుతాయి. బంధువులతో సత్సంబంధాలు. జీవిత భాగస్వామి తరపున ఆస్తిలాభం. రియల్టర్లకు కలిసివచ్చే కాలం. వ్యాపారులు తగినంత లాభాలు. ఉద్యోగులకు ఉన్నత స్థితితోపాటు, గుర్తింపు లభిస్తుంది. రచయితలు, క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 23,24ల్లో అనుకోని ప్రయాణాలు. కాలభైరవాష్టకం పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కొన్ని వ్యవహారాలో పట్టింది బంగారమే కాగలదు. రాబడి ఆశాజనకం. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. పారిశ్రామిక వర్గాలకు ఆహ్వానాలు అందు తాయి. రచయితలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 25,26 తేదీల్లో అనుకోనిప్రయాణాలు. దుర్గాస్తోత్రాలు పఠించండి.


**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆశించినంత ఆదాయం సమకూరుతుంది. ఆలోచనలు అమలు చేస్తారు. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి కాగలవు. ఆత్మీయులతో వివాదాలు తీరతాయి. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపారులకు లాభ సాటిగా ఉంటుంది. పారిశ్రామిక వర్గాలకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులకు మంచి గుర్తింపు. 26,27 తేదీల్లో ధనవ్యయం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం సమృద్ధిగా ఉంటుంది. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగస్తులు మార్పులు పొందుతారు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, రచయితలకు విశేషంగా కలిసివస్తుంది. 28,29తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. కనకధారా స్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-493



### ఆధారాలు

**అడ్డం**

1) దీనితో తలగోక్కోవడం అని సామెత (3)
3) మురళి (5)
6) తెలివిలేనివాడు, అజ్ఞాని (4)
7) సంతానం కలగని స్త్రీ (3)
8) అకస్మాత్తుగా అనుకోనిది జరిగితే గుండె ఇలా అన్నదంటారు (3)
10) రామదాసు అసలు పేరు అటు నుంచి (3)
12) మామిడి (2)
14) మేళం వాయించువాడు (3)
16) మనసు లోపలిది (4)
17) చేవ్రాలు సవ్యంగా లేదు (3)
19) స్వయం, తనంత తాను (3)
22) ఒకరికి చెప్పే పరిష్కారం సరిగా లేదు (3)
23) కలివిడితనం (5)
24) పడుట, కష్టం (2)
25) నచ్చితే ఊ అంటారు లేకపోతే... అంటారు (2)

**నిలువు**

1) ఆర్థికంగా దోపిడీచేయు, దొంగిలించు (4)
2) వినతులు సరిగాలేవు (4)
3) నింగి నుంచి పడేది (3)
4) అసలు కాదు, ప్రతి (3)
5) చేమకూర వేంకటకవి రచించిన కావ్యం (6)
9) ఔషధం, డంబాచారం (3)
11) కుట్రపూరిత పథకం (3)
13) మంత్రాలకు ఇవి రాలవని సామెత (5)
14) రక్షణ (3)
15) పైకొచ్చిన టక్కరి (2)
18) ఇదిలేనిదే తాంబూలం లేదు (5)
20) కవిసమ్రాట్ "విశ్వనాథ" వారి ఒక నవల (4)
21) తెలంగాణలో జరిగే ప్రముఖ గిరిజన జాతర (3)
23) కలదు, పత్రికాభాషలో మామూలు (2)

**పదరసం - 492 సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ[1] | వ | గా[2] | హ | న[3] | | స[4] | త్య | వ | తి[5] |
| క్ష | | రా | | క్క | | గ | | | రు |
| య[6] | ము | న | | తో[7] | డ్పా | టు | | జా[8] | గు |
| పా | | | ఆ[9] | క | | | రె[10] | | టా |
| త్ర[11] | యం[12] | ట | కం | | | చె[13] | ల్లు | బా[14] | టు |
| | సా | | టం[15] | క[16] | శా | ల | | ద | |
| క[17] | వ | చం | | త్తె | | గా[18] | కా | రా | రం |
| | వ్య | | ఇ[19] | ర | కా[20] | టం | | య | |
| బొం[21] | | మె[22] | ట్లు | | పా | | మ[23] | ఋ | గు |
| కు[24] | మ్మ | క్కు | | కం[25] | డు | వా | | డు | |

# వివాదాల జడిలో చిత్రసీమ ప్రముఖులు

> సినిమా రంగంలో ఆనందమే విషాద సంఘటనలూ చోటు చేసుకుంటాయి. అదే సమయంలో కొన్ని వివాదాలకు చిత్రసీమ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తెలుగు చిత్రపరిశ్రమక చెందిన వారు అత్యధిక శాతం వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు. కొందరిది స్వయంకృతాపరాథం అయితే... ఇంకొందరిది తెలియకచేసిన తప్పు! తమ ఇమేజ్‌ని మసక బారేట్టు చేసుకున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న సంఘటనల విషయానికి వస్తే... అతి తక్కువ సమయంలో అంతర్జాతీయంగా వెయ్యి కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిన భారతీయ చిత్రంగా 'పుష్ప-2' నిలిచింది. ఉత్తరాదిన ఈ చిత్రానికి చక్కని వసూళ్లు లభిస్తుండటంతో అతి త్వరలోనే రెండు వేల కోట్ల గ్రాస్ వసూలు చేసిన చిత్రంగానూ నిలువబోతోంది. ఈ ఆనందాన్ని హరించి వేసే దుర్ఘటన ఇటీవల హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో జరిగింది. ప్రీమియర్ షో చూడటానికి భర్త పిల్లలతో కలిసి వెళ్లిన రేవతి అనే మహిళ అక్కడి తొక్కిసలాటలో కన్నుమూసింది. ఆమె బిడ్డ




చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ వ్యవహారంలో పోలీసులు రిజిస్టర్ చేసిన కేసు కారణంగా అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యి, ఓ రోజు రాత్రి జైలు జీవితం గడిపాడు. పలు సందర్భాలలో, సినిమా వేడుకల్లో ఇలాంటి దుర్ఘటనలు జరిగినా, ఏ స్టార్ హీరో ఇలా అరెస్ట్ అయిన సందర్భం లేదు. జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్న ఇదే యేడాది అల్లు అర్జున్ జైలు జీవితాన్ని గడపాల్సి రావడం విధి వైచిత్రి అని కొందరు భావిస్తుంటే, ఇది సర్కారు వారి క్రీడ అని మరికొందరు అంటున్నారు.

ఇలాంటి సంఘటనే తెలుగు సినిమా రంగానికి చెందిన మంచు కుటుంబం లోనూ జరిగింది. సీనియర్ నటుడు మంచు మోహన్‌బాబు తనయుడు మనోజ్ తన తండ్రితోనూ, అన్న విష్ణుతోనూ ఆస్తి గొడవల విషయంలో రోడ్డెక్కాడు. ఈ తండ్రీ కొడుకులిద్దరూ పరస్పరం కేసులు పెట్టుకున్నారు. ఇది ఆస్తిగొడవ కాదని, ఆత్మగౌరవానికి సంబంధించిన వివాదం అంటున్నాడు మనోజ్. విష్ణుపైన, అతని స్నేహితులు, తన సన్నిహితులపై మనోజ్ దురుసుగా ప్రవర్తించాడని, అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని మోహన్ బాబు చెబుతున్నారు. ఇదే సందర్భంలో ఆ గొడవను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు చేయి చేసుకున్నాడు. ఆ క్రిమినల్ కేసులో తనని అరెస్ట్ చేస్తారేమో అనే భయంతో ముందస్తు బెయిల్ కోసం కోర్టు తలుపు తట్టాడు. వారు నిరాకరించారు. అల్లు అర్జున్ అరెస్ట్‌ను, ప్రభుత్వం తీరును గమనించిన మోహన్‌బాబు బాధిత పాత్రికేయుడిని హాస్పిటల్‌లో పరామర్శించి క్షమాపణలు తెలిపారు. ఇప్పటికీ ఈ వివాదం ఇంకా ఓ కొలిక్కి రాలేదు.


సినిమా రంగంలోని మరో పెద్ద కుటుంబం అక్కినేని నాగేశ్వరరావుది. ఆయన చిన్న కొడుకు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చేశారు. ఈ విషయంలో పెదవి మెదపని సినిమా పెద్దలు ఆ తర్వాత నాగార్జున మాజీ కోడలు, నాగచైతన్య మాజీ భార్య సమంతపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ వ్యవహారంలో నాగార్జున వైఖరిని తప్పుడుతూ చాలా దారుణమైన వ్యాఖ్యలనే కొండా సురేఖ చేశారు. దాంతో ఖిన్నుడైన నాగార్జున పరువు నష్టం కోరుతూ కోర్టు తలుపుతట్టారు.దానిపై అక్కడ వాదోపవాదనలు జరుగుతున్నాయి.


గతంలో మాదిరే ఈ యేడాది కూడా డ్రగ్స్ కలకలం సినిమా రంగాన్ని కొంత మేరకు ఊపేసింది. ఈ కేసులో, ప్రముఖ కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్‌తో పాటు మరో నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బిగ్ బాస్ ఫేమ్, యూ ట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్ సైతం గంజాయి కేసులో అరెస్ట్ అయ్యాడు. అలానే రాడిసన్ హోటల్‌లో జరిగిన పార్టీలో డ్రగ్స్ వాడారని, ఆ పార్టీకి దర్శకుడు క్రిష్ హాజరయ్యారని కేసు నమోదైంది. ఇక నటి హేమ బెంగళూరులో జరిగిన ఓ బర్త్ డే పార్టీకి వెళ్లగా, అక్కడ ఏకంగా వంద మంది డ్రగ్స్ తీసుకున్నారనే వార్తలు హల్చల్ చేశాయి. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్ విధించి, వదిలిపెట్టారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ హేమను కొంతకాలం సస్పెన్షన్ విధించి, తర్వాత రద్దు చేసింది.


యువ కథానాయకుడు రాజ్‌తరుణ్ తనతో పదకొండేళ్ల పాటు సహజీవనం చేసి ఆపైన వేరే కథానాయికతో ప్రేమలో పడి తనను వదిలించుకోవాలని చూస్తున్నాడని నటి లావణ్య పోలీస్ స్టేషన్ గడపతొక్కింది. రాజ్ తరుణ్, అతనితో నటించిన హీరోయిన్ మాల్వీ మల్హోత్రా కూడా లావణ్యపై కేసులు పెట్టారు. అలానే యంగ్ యూట్యూబర్, 'మెగా' మూవీ హీరో హర్షసాయిపై ఆ చిత్ర నిర్మాత అయిన మహిళ కేసు వేసింది. హర్షసాయి తనను పెళ్లాడుతానంటూ రూ.కోట్లు దోచుకున్నాడన్నది ఆమె ఆరోపణ. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తన శిష్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జైలు జీవితాన్ని గడపాల్సి వచ్చింది. జాతీయ అవార్డును సైతం అందుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇక నోటి దురుసు కారణంగానూ, గత అధికార పార్టీ ప్రోత్సాహంతోనూ రాజకీయంగా ప్రత్యర్థులపై తీవ్ర ఆరోపణలు చేసిన రాంగోపాల్ వర్మ, పోసాని కృష్ణ మురళీ వంటి వారు అరెస్టు వరకూ వెళ్లాల్సి వచ్చింది. 'శ్రీమంతుడు' చిత్ర కథాచౌర్యం కేసులో కొరటాల శివకు చుక్కెదురైంది. 'యాత్ర -2' దర్శక నిర్మాత మహి వి. రాఘవకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం మదనపల్లిలో ఇచ్చిన స్థలం వివాదానికి కారణమైంది. నిర్మాత బండ్ల గణేశ్ చెక్ బౌన్స్ కేసులోనూ, మరో ప్రముఖ నిర్మాత నవీన్ ఎర్నేని ఆర్థిక లావాదేవీలలోనూ వార్తలలో నానారు. మొత్తం మీద తెలుగు సినిమా జాతీయ యవనికపై రెపరెపలాడుతుంటే... మరో పక్క వివాదాల కారణంగా చిత్రసీమలో విషాదం నెలకొంటోంది.


**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు













వెల : ₹ 300/- వెల : ₹ 200/- వెల : ₹ 100/- వెల : ₹ 360/- వెల : ₹ 200/-
















వెల : ₹ 499/- వెల : ₹ 300/- వెల : ₹ 120/- వెల : ₹ 300/- వెల : ₹ 250/-







వెల : ₹ 350/- వెల : ₹ 799/- వెల :₹ 399/- వెల : ₹ 549/- వెల : ₹ 400/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 09


# G. PULLA REDDY
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** **Estd 1994** **Co-Education**

**(A College Striving for Excellence in Quality Education)**

### COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

**For Details contact office between *10.00 A.M. & 5.00 P.M***

**PRINCIPAL**